https://www.telugudesam.org



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



మళ్లీ ఈ ప్రభుత్వమే కావాలి అనేలా

## కూటమి పాలన

- అశోక్ బాబు

9

# పక్షంలో.. పరిహారం!



- దేశంలో ఎక్కడాలేని వరద ప్యాకేజీ ఇది..
- బాధితులకు రూ.602 కోట్ల పరిహారం పంపిణీ
- అత్యంత పారదర్శకంగా నష్టాల గణన
- బాధితులకు పూర్తిస్థాయి మనోధైర్యం కల్పించాం
- సాయం అందించడంలో కొత్త ఒరవడికి శ్రీకారం
- శాంతిభద్రతలకు విఘాతం కల్పిస్తే సహించేది లేదు
- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడి
- విజయవాడ కలెక్టరేట్‌లో లాంఛనంగా పరిహారం అందజేత

2 లో



## దాతృత్వం.. చారిత్రాత్మకం!

- సీఎం సహాయ నిధికి రూ.400 కోట్లు
- దాతలందరికీ పాదాభివందనం చేస్తున్నా
- మాటల్లో చెప్పలేని వితరణ స్ఫూర్తి ఇది
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

- వివరాలు 2 లో..

## విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ జరగనివ్వం




- అసలు చర్చే లేని అంశంపై వైసీపీ దుష్ప్రచారం
- తిరుమల లడ్డూపై సిట్ దర్యాప్తులో అన్ని విషయాలు బయటకు వస్తాయి
- గత వైసీపీ పాలనలో వెనుకబడిన ఏపీని ముందుకు తీసుకెళ్తాం
- విశాఖను ఐటీ కేంద్రంగా తీర్చిదిద్దుతాం
- సీఐఐ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సదస్సు అనంతరం మీడియాతో మంత్రి నారా లోకేష్

- వివరాలు 4 లో..

## దేశంలోనే నెం.1 రాష్ట్రంగా ఏపీ

అభివృద్ధికి రూట్ మ్యాప్ సిద్ధం చేశాం: మంత్రి లోకేష్



- చంద్రబాబు నేతృత్వంలో స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ దిశగా అడుగులు
- దేశంలో 5వ అతిపెద్ద ఆర్థిక నగరంగా విశాఖపట్నాన్ని తీర్చిదిద్దుతాం
- 20లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యంలో పారిశ్రామికవేత్తలు భాగస్వాములు కావాలి
- విశాఖపట్నంలో డెడికేటెడ్ ఫ్రైట్ కారిడార్, అంతర్జాతీయ స్థాయి డాటా సెంటర్
- సీఐఐ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సమ్మిట్‌లో పాల్గొన్న రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ మంత్రి లోకేష్

3 లో

## రామలింగేశ్వర ఆలయ ఈవో, సిబ్బంది నిర్వాకం

- గుడి శిథిలాల కింద విలువైన వస్తువులు పంచుకున్నారు
- చర్యలు తీసుకోవాలని టీడీపీ కేంద్ర కార్యాలయంలో వినతి

- వివరాలు 11 లో..

## రైతులను వ్యాపారవేత్తలుగా మారుస్తాం

- ప్రతి నియోజకవర్గంలో జాతీయ లైవ్‌స్టాక్ మిషన్ పథకం
- ఔత్సాహిక గ్రామీణ యువతకు అవగాహన కల్పించి అమలు
- యూనిట్‌కు రూ.20 లక్షల నుంచి రూ.కోటి వరకు
- గరిష్ఠంగా రూ.50 లక్షల రాయితీ
- అన్ని జిల్లాల్లో సమర్థవంతంగా అమలు చేస్తాం
- రాష్ట్ర వ్యవసాయ, పశుసంవర్థక శాఖల మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడి



5

## విశాఖ ఉక్కుకు పూర్వవైభవం



- స్టీల్ ప్లాంట్‌పై అందరికీ ఆమోదయోగ్యమైన పరిష్కారం
- ప్లాంట్ ప్రైవేటీకరణ ప్రశ్నే లేదు
- కేంద్రంతో సీఎం చంద్రబాబు చర్చించిన తర్వాత తుది నిర్ణయం
- కూటమి నేతల సమావేశంలో ఏకాభిప్రాయం
- మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో స్టీల్‌ప్లాంట్ అంశంపై చర్చించిన కూటమి నేతలు

5 లో

## జగన్.. చేసిన పాపాలు చాలు



- వెంకన్న భక్తుల మనోభావాలతో ఆటలు మానుకో
- దేవాలయాల్లో పూజల పేరిట మరో మోసానికి జగన్ యత్నం
- లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వాడటం వాస్తవం
- జగన్‌కు దేవుడి మీద నమ్మకం లేకపోవటం వల్లే ఈ తప్పులు
- స్వామివారి దర్శనానికి ముందు డిక్లరేషన్ మీద జగన్ సంతకం చేయాలి
- మంత్రి పయ్యావుల కేశవ్ ధ్వజం

14

చైతన్యరథం

# పక్షంలో.. పరిహారం!








- దేశంలో ఎక్కడాలేని వరద ప్యాకేజీ ఇది..
- బాధితులకు రూ.602 కోట్ల పరిహారం పంపిణీ
- అత్యంత పారదర్శకంగా నష్టాల గణన
- బాధితులకు పూర్తిస్థాయి మనోధైర్యం కల్పించాం
- సాయం అందించడంలో కొత్త ఒరవడికి శ్రీకారం
- శాంతిభద్రతలకు విఘాతం కల్పిస్తే సహించేది లేదు
- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడి
- విజయవాడ కలెక్టరేట్‌లో లాంఛనంగా పరిహారం అందజేత

విజయవాడ: బుడమేరు వరదలు, భారీ వర్షాలతో తీవ్రంగా నష్టపోయిన వరద బాధితులకు దేశంలో ఎన్నడూ లేనివిధంగా రికార్డు స్థాయిలో కేవలం పక్షం రోజుల్లోనే నష్ట పరిహారం అందించామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. వరదల వల్ల రాష్ట్రంలో మొత్తం రూ.7600 కోట్ల నష్టం వాటిల్లిందన్నారు. బుధవారం విజయద జిల్లా కలెక్టరేట్‌లో వరద బాధితులకు పరిహార పంపిణీ నిర్వహించారు. వరద నష్ట పరిహార పంపిణీకి రూపొందించిన సమాచార లేఖలను లబ్దిదారులకు సీఎం చంద్రబాబు లాంఛనంగా అందించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మీడియాతో మాట్లాడుతూ 'బుడమేరు వరదలతో తీవ్రంగా నష్టపోయిన వరద బాధితుతోపాటు వరదల్లో నష్టపోయిన వారికి రూ.602 కోట్ల మేర పరిహారాన్ని బాధితుల ఖాతాల్లో నేరుగా జమ చేశామన్నారు. వరద బాధితులకు సాయం అందించడంలో దేశంలో ఎక్కడాలేని విధంగా ఆర్థిక సాయం అందజేశామన్నారు. ఇంకా ఎవరైనా అర్హులుంటే ఈనెల 30నాటికి వాటినీ పరిష్కరించి సాయం అందిస్తామన్నారు. చిట్టచివరి బాధితుడికీ సాయమందే వరకు విశ్రమించబోమని వరద సహాయక చర్యలు చేపట్టినప్పుడే హామీ ఇచ్చానని.. ఆమేరకు అత్యంత పారదర్శకంగా రూపొందించిన లబ్దిదారుల జాబితాను సచివాలయాల్లో ప్రదర్శించి, బాధితులకు సాయం అందిస్తున్నామన్నారు.

'వరదల నష్ట పరిహారాన్ని బాధితుల ఖాతాల్లో నేరుగా జమ చేశాం. ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తులు కలుపుకొని మొత్తం రూ. 7,600 కోట్ల మేర నష్టం వాటిల్లింది. నేనెప్పుడూ చూడనటువంటి విపత్తు ఇది. ఒక ప్రాంతంలో 42 సెం.మీ. వర్షపాతం నమోదైంది. బుడమేరు ప్రాంతంలో ఎప్పుడూ లేనంతగా ఫ్లాష్ ఫ్లడ్స్ వచ్చాయి. గత ప్రభుత్వం చేసిన పాపాలే ప్రజలకు శాపాలయ్యాయి. మునుపటి తెదేపా సర్కారు.. బుడమేరు ఆధునికీకరణకు రూ.57 కోట్లిస్తే గత ప్రభుత్వం నిర్లక్ష్యం, రాజకీయ వివక్షతో పనులను రద్దు చేశారు. 11.90 లక్షల క్యూసెక్కుల సామర్థ్యమున్న ప్రకాశం బ్యారేజీకి రికార్డుస్థాయిలో ఒక్కసారిగా 11.43 లక్షల క్యూసెక్కుల వరద వచ్చింది. ఒకవైపు ప్రకృతి వైపరీత్యాలు, మరోవైపు గత పాలకుల నిర్లక్ష్యాలు రెండు కలిసి ప్రజలకు శాపాలుగా మారే పరిస్థితి వచ్చింది' అన్నారు.

## బాధితులకు మనోధైర్యమిచ్చాం

'సింగునగర్‌లోని పరిస్థితిని చూసి కలెక్టరేట్‌లోనే మకాం వేసి యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టాం. అప్పటి పరిస్థితిని చూసి బాధేసింది. సీఎస్ మొదలు సీనియర్ ఐఏఎస్ అధికారులను వార్డుల్లో పెట్టి ప్రత్యక్షంగా సహాయక చర్యలను పర్యవేక్షించాం. వరద సహాయక చర్యల కోసం ఒక్కో జిల్లాకు రూ.3 కోట్లు తక్షణ సాయం కింద నిధులిచ్చి అర్హర్ల కోసం నిరీక్షించకుండా ఖర్చుపెట్టమని ఆదేశాలిచ్చాం. కేంద్రంలో ఉన్న ప్రముఖులతో మాట్లాడి రాత్రికి రాత్రి ఆరు ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలను, 100 పవర్ బోట్లు, హెలికాఫ్టర్లు తెప్పించాం. 120 బోట్లు, 150 డ్రోన్లు ఉపయోగించాం. గండ్లు పూడ్చడంతోపాటు నీటి ప్రవాహానికి ఉన్న అడ్డంకులను తొలగించాం. ప్రమాదకర ప్రాంతాలకు అయితే నేను నాలుగైదుసార్లు వెళ్లాను. ప్రజల నుంచి ఎప్పటికప్పుడు ఫీడ్‌బ్యాక్ తెప్పించుకొని అవసరమైన సహాయ సహకారాలు అందించాం. బాధితులకు మనోధైర్యం కల్పించాం. డ్రోన్లు, ఫైర్ ఇంజిన్లు ఉపయోగించడం వంటి వినూత్న కార్యక్రమాలతో సహాయమందించాం. సహాయక చర్యల్లో వేలాది మంచి పనిచేశారు. కోటి 14 లక్షల నీటి బాటిళ్లు, 37 లక్షల లీటర్ల పాలు, 47 లక్షల బిస్కెట్ ప్యాకెట్లు, 5 లక్షల గుడ్లు పంపిణీ చేశాం. కోటి 15 లక్షల ఆహార ప్యాకెట్లు పంపిణీ చేశాం. 5000 క్వింటాళ్ల కూరగాయలను 2,45,000 మందికి నిత్యావసర సరుకులు పంపిణీ చేశాం. ఫైర్ ఇంజిన్లను ఉపయోగించి దాదాపు 75 వేల ఇళ్లను, 330 కిలోమీటర్ల మేర రహదారులు, వీధుల్లోని బురదను శుభ్రం చేశాం. దాదాపు 20 వేల మెట్రిక్ టన్నుల చెత్తను తరలించాం. భవిష్యత్తులో ఇలాంటి వరదలు ఏవైనా ఎదురైనప్పుడు ఈ అనుభవం ఎంతగానో ఉపయోగపడుతుంది. ఈ విపత్తు నిర్వహణ కొత్త ఆవిష్కరణకు దారితీసింది' అని చంద్రబాబు అభిప్రాయపడ్డారు.

## ఎవరూ ఊహించని స్థాయిలో సేవలందించాం

గతంలో ఎన్నడూ కూడా పట్టణ ప్రాంతాల్లో విపత్తు ప్రభావిత బాధితులకు ఈ స్థాయిలో ఆర్థిక సహాయం అందలేదు. తూతూ మంత్రంగానే ఇచ్చేవారు. కానీ.. ఇప్పుడు నిబంధనావళిని మించి మరీ సాయం అందించాం. వరద ప్రభావిత ప్రాంత ప్రజలను ప్రభుత్వపరంగా ఎన్ని విధాలా ఆదుకోవాలో అన్ని విధాలా ఆదుకుంటోంది. డ్రోన్లను ఉపయోగించి.. వరద నీటినిగానీ, ముంపు పరిస్థితినిని అంచనా వేసి అవసరమైన సహాయసహకారాలు అందించగలిగాం. జిల్లా కలెక్టర్ సమర్థవంతంగా పనిచేయడంతో పాటు జిల్లా అధికార యంత్రాంగాన్ని ముందుకు నడిపించారు. అర్బన్ కంపెనీ సహాయంతో మొత్తం 500 మందితో వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్లంబర్, ఎలక్ట్రీషియన్, కార్పెంటర్ తదితర సేవలు అందించారు. ఇప్పటికే దాదాపు 5,900 విజ్ఞప్తులను పరిష్కరించాం. విడిభాగాలపై 50 శాతం, లేబర్ ఛార్జీలపై 100 శాతం రాయితీతో ఎలక్ట్రానిక్ గూడ్స్‌ను రిపేర్ చేయించాం. ఇలాంటి 5,068 విజ్ఞప్తులను పూర్తిచేశాం. ఇంకా 700 వరకు ఉన్నాయి. ఒకవేళ రిపేర్ చేయకపోతే జాప్యం జరిగితే వాటిని మీరు తీసుకొని.. కొత్తవి ఇవ్వమని కంపెనీల వారికి చెప్పాం. 14 వేల గ్యాస్ స్టవ్‌లను రిపేర్ చేయించాం. బీమా, బ్యాంకింగ్ సేవలు అందిస్తున్నాం. క్లెయిమ్‌ల సెటిల్‌మెంట్ ప్రక్రియను ఈ నెల 30వ తేదీ నాటికి పూర్తిచేయమని చెప్పాం. రుణాల రీషెడ్యూలింగ్‌తో పాటు రూ. 25 వేలు నుంచి రూ. 50 వేల వరకు వినియోగ రుణాలు అందించాలని చెప్పాం. డ్రైవింగ్ లైసెన్సు, ఆర్‌సీలు, ఆధార్ కార్డులు, జనన, మరణ ధ్రువీకరణపత్రాలు.. ఇలా ఏవిపోయినా వెంటనే ఉచితంగా ఇవ్వాలని అధికారులకు ఆదేశాలిచ్చాం. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల పిల్లలకు ఎవరికైతే పాఠ్య పుస్తకాలు పోయాయో వారందరికీ ఉచితంగా పుస్తకాలివ్వమని చెప్పాం' అని చంద్రబాబు పేర్కొన్నారు.

## 13 వేల అర్జీలనూ పరిష్కరిస్తాం

ఆర్థిక సాయానికి సంబంధించి గత రెండు రోజుల్లో 17 వేల అర్జీలు వచ్చాయి. వీటిలో 4 వేలు డూప్లికేషన్స్ పోగా 13 వేల వరకు దరఖాస్తులు ఉన్నాయి. వీటిని కూడా రెండురోజుల పాటు నిశితంగా పరిశీలిస్తాం. అర్హులైన వారికి తప్పనిసరిగా సాయమందిస్తాం. రానివారికి ఎందుకు రాలేదో చెప్తాం. సచివాలయాల్లో జాబితాలు కూడా ప్రదర్శిస్తాం. సహాయ కార్యక్రమాలను ఈనెల 30నాటికి పూర్తిచేసి ఆరోజు సాయంత్రం థ్యాంక్స్ గివింగ్ కార్యక్రమం నిర్వహిస్తాం. వరద బాధితులకు సహాయం అందించే యజ్ఞాన్ని విజయవంతంగా పూర్తిచేశాం. బటన్ నొక్కి ఫూల్స్ చేయడం లేదు. చేసేపని పవిత్రంగా చేయాలి. లబ్ధిదారులకు ఏవిధమైన ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం సాయమందిస్తోంది. జీరో కరెప్షన్, జీరో మ్యానిప్యులేషన్‌తో సహాయమందిస్తున్నాం. నాపై నమ్మకంతో దాతలెందరో ముందుకొచ్చారు. ఇలాంటి పరిస్థితిలో వ్యవస్థలో ఎవరైనా ఒక్క రూపాయి తీసుకున్నారని తెలిస్తే వదిలిపెట్టను. గవర్నమెంట్‌లో ఉన్నవారైనా, ప్రైవేటులో ఉన్నవారైనా సరే జాతిద్రోహానికి పాల్పడే పనులు చేయొద్దు. ఒకవేళ చేస్తే మాత్రం ఎవరినీ వదిలిపెట్టను. కౌలు రైతులకు, వాస్తవ సాగుదారులకు సాయాన్ని అందించాం. ఇళ్లలో అద్దెల్లో నివసిస్తున్న వారు కూడా వరదల్లో నష్టపోయి ఉంటే వారికి కూడా సాయమందించాం. సవాల్ చేసి చెబుతున్నాం.. దేశంలో ఎక్కడా లేని విధంగా నష్టపోయిన రైతులకు సాయమందించాం. విధ్వంసాలు చేయడం.. వాటిని వేరేవారిపై నెట్టడం కొందరికి అలవాటుగా మారింది. ప్రజల ప్రాణాలు కాపాడటం, శాంతిభద్రతలు కాపాడటం వంటివి మా బాధ్యత. వీటికి ఎవరు విఘాతం సృష్టించినా, తప్పులు చేసినా సహించం' అని సీఎం చంద్రబాబు హెచ్చరించారు.

## దాతృత్వం.. చారిత్రాత్మకం!

- సీఎం సహాయ నిధికి రూ.400 కోట్లు
- దాతలందరికీ పాదాభివందనం చేస్తున్నా
- మాటల్లో చెప్పలేని వితరణ స్ఫూర్తి ఇది
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



అమరావతి (చైతన్య రథం): ముఖ్యమంత్రి సహాయ నిధికి దాతల విరాళాలు.. వరదలై పారాయి. గతంలో ఎన్నడూ లేనివిధంగా ముఖ్యమంత్రి సహాయనిధికి రూ.400 కోట్ల విరాళాలు వచ్చాయి. దాతలు చూపిన చొరవ, మానవతా దృక్పథంతో ముందుకొచ్చిన తీరు స్ఫూర్తిదాయకం. వీల్‌చైర్‌లో సైతం వచ్చి విరాళాలిచ్చారు. విపత్తు వచ్చినప్పుడు సాటివారికి సాయం చేయాలనే వారి తపన ఎంతో స్ఫూర్తినిచ్చింది. చిన్నపిల్లలు సైతం తాము దాచుకున్న సొమ్మును ఇచ్చారు. దాతలందరికీ పాదాభివందనం చేస్తున్నా. రూ.7,600 కోట్ల మేర నష్టం వాటిల్లితే.. ఈరోజు ప్రభుత్వ సాయంకింద రూ.602 కోట్లు విడుదల చేశాం. ఇందులో రూ.400 కోట్లు దాతల విరాళాలే. ఇది చరిత్రాత్మకం. ఆర్థిక వెసులుబాటు లేకపోయినా హుదుద్, తిత్లీకంటే మెరుగైన ప్యాకేజీ ఇచ్చాం. 16 జిల్లాలపై భారీ వర్షాలు, వరద ముంపు ప్రభావంపడగా, ఈరోజు బాధితులకు ఆర్థికసాయాన్ని అందించాం. రాష్ట్రంలో 905 గ్రామాలు, 227 మండలాలు, 16 జిల్లాలపై వరదల ప్రభావం పడింది. వరదల్లో నష్టపోయిన నాలుగు లక్షల మందికి పరిహారం అందించాం. రాష్ట్రం మొత్తంమీద 74 మంది మరణించారు. విజయవాడలో ముంపు ప్రభావిత ప్రాంతాల్లో గ్రౌండ్ ఫ్లోర్లో నీళ్లు వచ్చిన వారికి రూ. 25 వేలు, ఒకటి, ఆపై అంతస్తుల్లో ఉన్నవారికి రూ. 10 వేల చొప్పున అందించాం. ఈ పరిహారం అందించడంలో చిన్నాపెద్దా తేడా చూడలేదు.

చైతన్యరథం

# విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ జరగనివ్వం

- అసలు చర్చే లేని అంశంపై వైసీపీ దుష్ప్రచారం
- తిరుమల లడ్డూపై సిట్ దర్యాప్తులో అన్ని విషయాలు బయటకు వస్తాయి
- గత వైసీపీ పాలనలో వెనుకబడిన ఏపీని ముందుకు తీసుకెళ్తాం
- విశాఖను ఐటీ కేంద్రంగా తీర్చిదిద్దుతాం
- సీఐఐ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సదస్సు అనంతరం మీడియాతో మంత్రి నారా లోకేష్




విశాఖపట్నం(చైతన్యరథం): విశాఖ ఉక్కు ప్రైవేటీకరణపై అసలు చర్చే లేదని.. దీనిపై వైసీపీ దుష్ప్రచారం చేస్తోందని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ జరగనివ్వబోమన్నారు. విశాఖ నోవాటెల్‌లో సీఐఐ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సదస్సు అనంతరం ఆయన బుధవారం మీడియాతో మాట్లాడుతూ..ఐదేళ్ల తర్వాత ఏపీలో పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చిన అనేక మంది పారిశ్రామికవేత్తలు, అందుకు కావాల్సిన ఫైనాన్షియర్స్, ప్రజాప్రతినిధులు కలిసికట్టుగా ఈ సమ్మిట్ ఏర్పాటు చేసుకున్నారు. భవిష్యత్‌లో విశాఖకు ఏం చేయాలి, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను ఎలా ముందుకు తీసుకెళ్లాలి, భోగాపురం ఎయిర్‌పోర్ట్ నిర్మాణంతో పాటు భోగాపురానికి రోడ్డు, మెట్రో కనెక్టివిటీపై సదస్సులో చర్చించాం. అభివృద్ధి వికేంద్రీకరణలో భాగంలో ఒక్కో జిల్లాకు ఒక్కో ఫోకస్ ఏరియాను గతంలోనే టీడీపీ ప్రభుత్వం రూపొందించింది. గతంలోనే అనేక పెట్టుబడులు వచ్చాయి. వైసీపీ ఐదేళ్ల పాలనలో స్పీడ్ బ్రేకర్‌లా అవి ఆగిపోయాయి. వాటిని ముందుకు తీసుకెళ్లేందుకు ఏం చేయాలనే అంశాలపై కూడా చర్చించామని మంత్రి లోకేష్ తెలిపారు.

### గత వైసీపీ పాలనలో వెనుకబడిన ఏపీని ముందుకు తీసుకెళ్తాం

గత ప్రభుత్వం రోడ్లు నిర్మించలేదు, కనీస గుంతలు కూడా పూడ్చలేదు. దీనివల్ల ప్రజలు ఇబ్బందులు పడ్డారు. పారిశ్రామికవేత్తలు కూడా వెనక్కి వెళ్లిపోయారు. ఎకనామిక్ యాక్టివిటీ మొత్తం రివైజ్‌చేయాలి. మౌలిక సదుపాయాలపై పెద్దఎత్తునపెట్టుబడులు పెట్టాలి. వెనుకబడిన ఏపీని మళ్లీ ముందుకు తీసుకుళ్లేందుకు సమ్మిట్ ద్వారా చర్చించాం. పారిశ్రామిక వేత్తలు, పెట్టుబడిదారుల సలహాలతో వాటిని ముందుకు తీసుకెళ్తాం. 20లక్షల ఉద్యోగాల కల్పనే మా లక్ష్యం. అందుకోసం పెట్టుబడులను పెద్దఎత్తున ఆహ్వానిస్తున్నాం. ఎవరెక్కువ ఉద్యోగాలు కల్పిస్తే అందుకు తగ్గట్లుగా రాయితీలు కల్పిస్తామని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు.

### విశాఖను ఐటీ డెస్టినేషన్‌గా తీర్చిదిద్దుతాం

గతంలో అనేక డేటా సెంటర్ సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకున్నాం. వాటిని గత ప్రభుత్వం పక్కన పెట్టేసింది. రాబోయే రోజుల్లో పెద్దఎత్తున విశాఖలో పెట్టుబడులు రాబోతున్నాయి. విశాఖను ఇతర రాష్ట్రాలతో పోటీపడే విధంగా చేస్తాం. నిరుద్యోగ యువతకు సొంత రాష్ట్రంలోనే ఉద్యోగాలు కల్పిస్తాం. ఇప్పటికే అనేక ఐటీ, ఎలక్ట్రానిక్స్ కంపెనీతో మేం చర్చించాం. విశాఖలో ఉన్న ఐటీ కంపెనీలతో సమావేశమై వారికున్న సమస్యలపై చర్చించి, అవన్నీ పరిష్కరించాం. ఓ పెద్ద ఐటీ కంపెనీ 1500మందికి ఉద్యోగాలు కల్పించనుంది. వచ్చే ఐదేళ్లలో 20వేల మందికి ఉద్యోగాలు కల్పిస్తాం. ఆ కంపెనీ వెళ్లే మార్గంలో గత ప్రభుత్వం వీధిదీపాలు కూడా వేయలేదు. వారికి కావాల్సిన బస్ సౌకర్యాలు కల్పించలేదు.అవన్నీ క్లియర్ చేశాం. కొంత మంది పారిశ్రామికవేత్తలు కూడా వచ్చారు. ఫీల్డ్ విజిట్స్‌కి కూడా వెళ్తున్నామని మంత్రి లోకేష్ చెప్పారు.

రాబోయే వంద రోజుల్లో ఐటీ పాలసీ

రాబోయే వంద రోజుల్లో ఐటీ, జీసీసీ పాలసీ తీసుకువస్తాం. రాబోయే రోజుల్లో పెద్దఎత్తున ఐటీ పెట్టుబడులు తీసుకువస్తాం. ఎమర్జింగ్ టెక్నాలజీస్ పై దృష్టిసారిస్తున్నాం. డేటా సెంటర్ల ఏర్పాటును ప్రోత్సహిస్తున్నాం. గతంలో ఓ సంస్థతో ఒప్పందం కుదుర్చుకున్నాం. దాదాపు లక్ష కోట్ల పెట్టుబడి పెట్టేందుకు ముందుకు వచ్చారు. భూమి కూడా ఇచ్చి శంకుస్థాపన కూడా చేశాం. వైసీపీ ప్రభుత్వంలో నీరుగారిపోయింది. వారందరితో సమావేశమై త్వరలోనే భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని మంత్రి లోకేష్ తెలిపారు.

### గత ఐదేళ్లలో విధ్వంసం

పరిశ్రమలకు పెండింగ్‌లో ఉన్న రాయితీలను అందజేస్తాం. వారం రోజుల్లో కన్సల్టేటివ్ ఫోరం ఏర్పాటుచేస్తాం. పెట్టుబడిదారులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తాం. గత ఐదేళ్లలో మొత్తం విధ్వంసం చేశారు. ఈడీబీ(ఎకనామిక్ డెవలప్ మెంట్ బోర్డు)ని రద్దు చేశారు. దీనిని పునరుద్ధరించాం. గతంలో ఐటీ మంత్రి ఎప్పుడూ ఐటీ పరిశ్రమలతో సమావేశం నిర్వహించలేదు. మేం ఫోకస్డ్ గా వెళ్తున్నాం. టాటా చైర్మన్ స్వయంగా వచ్చారు. ఇప్పుడు వైజాగ్ గురించి, ఏపీ గురించి మాట్లాడుకుంటున్నారు. గతంలో లులు సంస్థకు చంద్రబాబు రెడ్ కార్పెట్ వేసి తీసుకువచ్చారు. ఆ సంస్థ వచ్చి ఉంటే 20వేల మందికి ఉద్యోగాలు వచ్చేవి. వాళ్లని జగన్‌రెడ్డి వెళ్లగొట్టారు.ఏపీలో తప్ప అన్ని రాష్ట్రాల్లో పెట్టుబడులు పెడతామంటున్నారు. పొరపాటున మళ్లీ సైకో వస్తే పరిస్థితి ఏమిటని పారిశ్రామికవేత్తలు భయపడుతున్నారని మంత్రి లోకేష్ అన్నారు.

### విశాఖ ఉక్కుపై వైసీపీ దుష్ప్రచారం

చట్టాన్ని ఉల్లంఘించిన అధికారులపై న్యాయబద్ధంగా చర్యలు తీసుకుంటాం. మేం ఎవరం పరదాలు కట్టుకుని తిరగడం లేదు. ప్రజలకు అందుబాటులో ఉన్నాం. ఎన్నికలకు ముందు విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా మేం మాట్లాడాం. గత ప్రభుత్వం విశాఖ ఉక్కు పరిశ్రమను పట్టించుకోలేదు. వారికి కావాల్సిన రాయితీలు ఇవ్వలేదు. మైనింగ్ రద్దు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ విషయమై కేంద్ర పెద్దలతో మాట్లాడారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణపై అసలు చర్చే జరగలేదు. వైసీపీ దుష్ప్రచారం చేస్తోంది. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ జరగనివ్వబోమని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు స్పష్టంగా చెప్పారు. కేంద్రం ఇటీవల రూ.500 కోట్ల గ్రాంట్ కూడా ఇచ్చింది. వైసీపీ గత ఐదేళ్ల పాలనలో ఒక్క రూపాయి కూడా రాలేదని మంత్రి లోకేష్ తెలిపారు.

### తిరుమల లడ్డూపై సిట్ దర్యాప్తులో అన్నీ బయటకు వస్తాయి

బాబాయి హత్య కేసులో జగన్‌రెడ్డి ఎందుకు సీబీఐ విచారణ కోరలేదు. సీబీఐ కేసుల్లో కోర్టుకు వెళ్లకుండా ఎగ్గొడుతున్నారు. తిరుమల లడ్డూపై ప్రమాణానికి నేను సిద్ధమని సవాల్ చేస్తే.. వైవీ సుబ్బారెడ్డి పారిపోయారు. నెయ్యిని మార్కెట్ ధర కంటే 40శాతం తక్కువ ధరకు కంపెనీలు సరఫరాచేశాయి. సిట్ దర్యాప్తులో అన్ని విషయాలు బయటకు వస్తాయి. వైసీపీ కప్పిపుచ్చు కోవడానికి ప్రయత్నిస్తోంది. రాజకీయాలు కాదు కావాల్సింది. ఇవాళ ప్రజల మనోభావాలు దెబ్బతిన్నాయని మంత్రి లోకేష్ అన్నారు.

# వరద బాధితులకు బాసటగా..

## మంత్రి లోకేష్‌కు విరాళాలు అందజేసిన దాతలు

విశాఖపట్నం(చైతన్యరథం): వరద బాధితులను ఆదుకునేందుకు పలువురు దాతలు ముందుకొస్తు న్నారు. విశాఖ నోవాటెల్ హోటల్‌లో బుధవారం విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్‌ను కలిసి పలువురు ప్రముఖులు విరాళాలు అందజేశారు.

విశాఖకు చెందిన పీఎస్ మస్తాన్‌రావు (హిందూస్థాన్ ఎంటర్ ప్రైజెస్) రూ.10 లక్షలు.

హైదరాబాద్ కు చెందిన సురేష్ (శ్రీనివాస ఫామ్స్ ప్రైవేట్ లిమిటెడ్) రూ.10 లక్షలు.

విశాఖకు చెందిన ఎన్.రవి కిషోర్ (అమ్ జుర్ ఇన్ఫోటెక్ ప్రైవేట్ లిమిటెడ్) రూ.3 లక్షలు.

విశాఖకు చెందిన ఈ.శ్రీహరి రావు (క్వాంట్ సిస్టమ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్) రూ.2 లక్షలు.

విశాఖకు చెందిన వెంచర్ ఆఫ్ షోర్ ఇన్ఫోమాట్రిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ నిర్వాహకులు రూ.లక్ష

ఆపదలో ఉన్నవారిని ఆదుకునేందుకు తమవంతు సాయం అందజేసిన దాతలకు మంత్రి లోకేష్ కృతజ్ఞతలు తెలిపారు.









పాఠశాల భవనం సన్‌షేడ్ కూలి

# విద్యార్థి మృతి బాధాకరం

### కుటుంబాన్ని ఆదుకుంటాం: మంత్రి నారా లోకేష్

అమరావతి(చైతన్యరథం): పాఠశాల భవనం సన్ షేడ్ కూలి విద్యార్థి మృతి చెందిన ఘటనపై రాష్ట్ర విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ స్పందించారు. శ్రీకాకుళం జిల్లా, ఎచ్చెర్ల నియోజకవర్గం, పాతర్లపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్లో వైసీపీ హయాంలో నిర్మించి, అసంపూర్తిగా వదిలేసిన పాఠశాల భవనం సన్ షేడ్ కూలి కృష్ణంరాజు అనే పదో తరగతి విద్యార్థి చనిపోవడం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. ఈ ఘటనలో మరో విద్యార్థి గాయపడటం బాధాకరమన్నారు. పాఠశాలల్లో ఇటువంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుంటాం, విద్యార్థి కుటుంబాన్ని ఆదుకుంటామని మంత్రి లోకేష్ హామీ ఇచ్చారు.



# విశాఖ ఉక్కుకు పూర్వవైభవం

- స్టీల్ ప్లాంట్‌పై అందరికీ ఆమోదయోగ్యమైన పరిష్కారం
- ప్లాంట్ ప్రైవేటీకరణ ప్రశ్నే లేదు
- కేంద్రంతో సీఎం చంద్రబాబు చర్చించిన తర్వాత తుది నిర్ణయం
- కూటమి నేతల సమావేశంలో ఏకాభిప్రాయం
- మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో స్టీల్‌ప్లాంట్ అంశంపై చర్చించిన కూటమి నేతలు



విశాఖపట్నం (చైతన్యరథం): విశాఖ ఉక్కుకు పూర్వ వైభవం తీసుకువస్తామని విశాఖ ప్రాంత కూటమి నేతలు స్పష్టం చేశారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ ఎదుర్కొంటున్న సమస్యలు,పరిష్కారంపై అందరితో చర్చించి ఏకాభిప్రాయానికి రావాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల ప్రకారం విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో విశాఖ ప్రాంత కూటమి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులు బుధవారం నగరంలోని రాడిసన్ బ్లూ రిసార్ట్‌లో సమావేశమయ్యారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ అంశంపై విస్తృతంగా చర్చించారు. అందరూ తమతమ అభిప్రాయాలను వెల్లడించారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. విశాఖ ప్రాంతంపై తనకు ప్రత్యేక అభిమానం ఉందన్నారు.పాదయాత్ర సమయంలోనూ విశాఖస్టీల్‌కు శాశ్వత పరిష్కార చూపుతామని హామీ ఇచ్చామన్నారు. విశాఖఉక్కుతో తెలుగువారికి ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. హైదరాబాద్‌లో తమ ఇంటి నిర్మాణ సమయంలోనూ విశాఖస్టీల్ వినియోగించిన విషయాన్ని గుర్తుచేశారు. విశాఖ ఉక్కు సమస్యకు శాశ్వతపరిష్కారం చూపించి కార్మికుల కళ్ళలో ఆనందం చూడాలనే దృఢ సంకల్పంతో కేంద్రంలోని పెద్దలతో సంప్రదింపులు చేస్తున్నానని లోకేష్ అన్నారు. విశాఖస్టీల్ ప్లాంట్‌పై అందరి సలహాలు,సూచనలు మంత్రి లోకేష్ స్వీకరించారు.

విశాఖ ఉక్కుకు పూర్వవైభవం తీసుకువస్తామని, అందరికీ ఆమోదయోగ్యమైన పరిష్కారం లభిస్తుందని ఈ సందర్భంగా కూటమి నేతలు వెల్లడించారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ ప్రశ్నే ఉత్పన్నం కాదని స్పష్టం చేశారు.సమావేశం వివరాలను సీఎం చంద్రబాబు నాయుడుతో చర్చిస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడిన తర్వాత స్టీల్‌ప్లాంట్ అంశంపై చంద్రబాబు నిర్ణయం వెల్లడిస్తారన్నారు. అందరూ కూర్చొని మాట్లాడుకుంటే పరిష్కారంకాని సమస్యేఉండదు. అటువంటి సంప్రదాయం విశాఖ ఉక్కుతో మళ్ళీ ప్రారంభించాం. రానున్న రోజుల్లో ఇతర సమస్యల పరిష్కారం కోసం కూడా అందరూ కలిసి చర్చించి నిర్ణయాలు తీసుకోవాలని ఈ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. సమస్యల పరిష్కారం కోసం ఇదే సంప్రదాయం రాష్ట్ర వ్యాప్తంగా అమలుచేయాలని సీఎం చంద్రబాబు సూచించారని, ఆయన ఆదేశాలకు అనుగుణంగా నడుచుకుంటామని లోకేష్ తెలిపారు.

## ఎన్టీఆర్ ట్రస్ట్‌కు అంబులెన్స్ విరాళం

- ప్రారంభించిన మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి




హైదరాబాద్: భగీరథ కెమికల్స్ అండ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ సీఎస్ఆర్ ఆక్టివిటీలో భాగంగా రక్తదాన శిబిరాలు, వైద్య సేవల కోసం ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్‌కు విరాళంగా ఇచ్చిన అంబులెన్సును బుధవారం మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి ప్రారంభించారు. ఈ సందర్భంగా నారా భువనేశ్వరి మాట్లాడుతూ భగీరథ కెమికల్స్ అండ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్ చంద్రశేఖర్‌కి ధన్యవాదాలు తెలిపారు. రక్తదానం గురించి ప్రజలకు అవగాహన కలిగించడం, అవసరమైన వారికి సకాలంలో రక్తం అందేలా చూడటం ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ బ్లడ్ సెంటర్స్ ముఖ్య లక్ష్యం అని తెలిపారు. ఎన్టీఆర్ ట్రస్టు ఇన్ని సేవా కార్యక్రమాలు నిరంతరాయంగా నిర్వహిస్తుందంటే దానికి కారణం దాతలే అన్నారు. భవిష్యత్తులో ప్రతి ఒక్కరూ సామాజిక సేవను బాధ్యతగా భావించి ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్‌కి తమకు తోచిన విరాళాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ సీఈఓ కే. రాజేంద్ర కుమార్ (ఐపీఎస్, రిటైర్డ్), సీఓఓ గోపి, భగీరథ కెమికల్స్ అండ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ అడ్మినిస్ట్రేషన్ మేనేజర్ పి. పూర్ణచంద్ర రావు, జనరల్ మేనేజర్ కే. రాజేంద్ర ప్రసాద్, ఎన్టీఆర్ ట్రస్ట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## రైతులను వ్యాపారవేత్తలుగా మారుస్తాం

- ప్రతి నియోజకవర్గంలో జాతీయ లైవ్‌స్టాక్ మిషన్ పథకం
- ఔత్సాహిక గ్రామీణ యువతకు అవగాహన కల్పించి అమలు
- యూనిట్‌కు రూ.20 లక్షల నుంచి రూ.కోటి వరకు
- గరిష్టంగా రూ.50 లక్షల రాయితీ
- అన్ని జిల్లాల్లో సమర్థవంతంగా అమలు చేస్తాం
- రాష్ట్ర వ్యవసాయ, పశుసంవర్ధక శాఖల మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడి



అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలోని గ్రామీణ ఔత్సాహిక యువతను, రైతులను వ్యాపారవేత్తలుగా మార్చేందుకు పక్కాప్రణాళికతో పనిచేస్తున్నామని రాష్ట్ర వ్యవసాయ, సహకార,పశుసంవర్ధక, మార్కెటింగ్, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్యశాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సారధ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో జాతీయ లైవ్ స్టాక్ మిషన్ పథకం అమలు చేసేందుకు కసరత్తు చేశామని బుధవారం ఒక ప్రకటనలో మంత్రి అచ్చె న్నాయుడు తెలియచేశారు. లబ్ధిదారుల ఎంపిక నుంచి పర్యవేక్షణ, ప్రాజెక్టు రిపోర్టు తయారీ, దరఖాస్తు సమర్పణ, బ్యాంకర్ల ప్రోత్సాహం వంటి అన్ని అంశాల్లో పశు సంవర్ధకశాఖ అధికారులసహకారం ఉండేవిధంగా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. దశల వారీగా నియోజకవర్గాల్లో పథకం గ్రౌండింగ్ అయ్యే విధంగా కార్యాచరణ రూపొందిస్తున్నామని పేర్కొన్నారు.

### 50 శాతం రాయితీ

జాతీయలైవ్ స్టాక్‌మిషన్ పథకం ద్వారా గొర్రెలు, మేకలు, కోళ్లు, పందుల పెంపకానికి పెట్టుబడిలో 50శాతం రాయితీ అందిస్తున్నామనివెల్లడించారు. కనిష్టంగా రూ. 20 లక్షల నుంచి గరిష్టంగా రూ.కోటి వరకు 50శాతం రాయితీ,10శాతం రైతువాటాతో పాటు మిగిలిన 40శాతం బ్యాంకు రుణం మంజూరు చేస్తున్నట్లు వెల్లడించారు.

### బ్యాంకర్ల ప్రోత్సాహం

జాతీయ లైవ్ స్టాక్ మిషన్ పథకం పూర్తిస్థాయిలో అమలు జరిగేందుకు, వేగంగా రుణాలు మంజూరు అయ్యేందుకు బ్యాంకర్లు ప్రోత్సాహం అందించే విధంగా కృషి చేస్తున్నామని, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో కలెక్టర్లు, పశుసంవర్ధక శాఖ అధికారులు ఈ దిశగా చర్యలు తీసుకుంటారని మంత్రి పేర్కొన్నారు.

### పథకం సద్వినియోగం

గత వైసీపీ ప్రభుత్వంలో రైతులకు ప్రయోజనం కలిగేలా ఎటువంటి నిర్ణయాలు, ప్రోత్సాహక చర్యలు చేపట్టలేదని మంత్రి అచ్చెన్నాయుడు తప్పుబట్టారు. ఎన్డీయే ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో అన్ని నియోజకవర్గాల్లో ఈ పథకం అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లాల వారీగా లక్ష్యం ఏర్పాటు చేసుకుని జాతీయ లైవ్ స్టాక్ మిషన్ పథకం అమలు చేస్తామని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.

## మాజీ ఎమ్మెల్యే రెహమాన్ గుడ్ బై

విశాఖపట్నం: వైసీపీకి మరో షాక్ తగిలింది. ఆ పార్టీ మాజీ ఎమ్మెల్యే, వుడా మాజీ చైర్మన్ ఎస్ఏ రెహ్మాన్ రాజీనామా చేశారు. ముస్లింల ప్రయోజనాల పరిరక్షణకు కూటమి ప్రభుత్వం మంచి అడుగులు వేస్తోందన్నారు. రాజీనామా లేఖను వైసీపీ అధ్యక్షుడు జగన్‌కు పంపించారు. ఇప్పటికే చాలా మంది ముఖ్యనేతలు వైసీపీని వీడారు. ముగ్గురు రాజ్యసభ ఎంపీలు సహా మరికొంతమంది ఆ పార్టీకి గుడ్ బై చెప్పారు.

రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ, బీద మస్తాన్ రావు, ఇటీవల రాజీనామా చేయగా.. ఆర్. కృష్ణయ్య మంగళవారం రాజీనామా చేసిన విషయం తెలిసిందే. జగన్ బంధువు, ప్రకాశం జిల్లాకు చెందిన కీలక నేత, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి, ఎన్టీఆర్ జిల్లాకు చెందిన మాజీ ఎమ్మెల్యే సామినేని ఉదయభాను ఇటీవల వైసీపీకి రాజీనామా చేశారు. వీరు జనసేనలో చేరుతున్నారు.





# సింపుల్ గవర్నమెంట్..
# ఎఫెక్టివ్ గవర్నెన్స్

- మేం పాటిస్తున్నాం.. మీరూ పాటించండి
- ప్రజా సేవకులమన్న స్పృహ వీడొద్దు
- కష్టపడిన వాళ్లకు అన్యాయం జరగదు..
- ఇది మొదటిదే.. చివరి జాబితా కాదు
- ఎవరికి ఎప్పుడు ఏమివ్వాలో పార్టీకి తెలుసు
- మీమీ విభాగాలపై అవగాహన పెంచుకోండి
- పార్టీకి, ప్రభుత్వానికి మంచిపేరు తేవాలి
- కార్పొరేషన్ల కొత్త ఛైర్మన్లకు చంద్రబాబు దిశానిర్దేశం

అమరావతి (చైతన్యరథం): సింపుల్ గవర్నమెంట్.. ఎఫెక్టివ్ గవర్నెన్స్ -వ్యక్తులైనా, వ్యవస్థలైనా ఈ విధానాన్ని మనసులో పెట్టుకుంటేనే రాణింపుంటుంది. నేను, పవన్ కల్యాణ్ ఇదే చెప్తున్నాం, అంతా పాటించాలి. ప్రభుత్వంలో పదవి అనేదే బాధ్యత మాత్రమే, మనలో ఎక్కడా అహంకారం కనిపించకూడదు' అని ముఖ్యమంత్రి చంద్రబాబు నామినేటెడ్ పదవులు పొందినవారికి దిశా నిర్దేశం చేశారు. కొత్తగా ఎంపికైన కార్పొరేషన్ ఛైర్మన్లతో బుధవారం సచివాలయంలో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహిస్తూ.. పదవులు పొందిన నేతలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నేతలతో చంద్రబాబు మాట్లాడుతూ.. ఎవరు ఏ పదవిలోవున్నా ప్రజా సేవకులనే గుర్తుపెట్టుకోవాలన్నారు. పదవుల్లోవున్నవారి నడవడిక, తీరు ప్రజలు గమనిస్తూనే ఉంటారని, ప్రజలకంటే మనం ప్రత్యేకమన్న భావనకు దూరంగా ప్రతి కదలికా, మాటా, పని గౌరవంగా, హుందాగా ఉండాలన్నారు. కూటమిలో భాగస్వాములైన మూడు పార్టీల వారికీ పదవులిచ్చామని, మొన్నటి ఎన్నికల్లో పార్టీ టికెట్ ఇవ్వలేకపోయిన వాళ్లకు నామినేటెడ్ మొదటి లిస్టులో కొంతవరకూ అవకాశం ఇచ్చామన్నారు. గత ఎన్నికలలో అభ్యర్థుల ఎంపికలో ప్రత్యేకమైన విధానాన్ని పాటించి మంచి ఫలితాలు సాధించినట్టే.. నేడు నామినేటెడ్ పదవుల విషయంలోనూ సుదీర్ఘ కసరత్తు చేసి పదవులు ప్రకటించామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఫేజ్ 1లో ముందుగా కొందరికి పదవులివ్వగలిగామంటూనే.. ఇంకా నామినేటెడ్ పోస్టుల లిస్టులు ఉన్నాయన్నారు. పదవుల విషయంలో కొందరు నాయకులు తొందర పడటం మంచి పద్ధతి కాదంటూనే.. క్రమశిక్షణకు పార్టీ ప్రాధాన్యమిస్తుందన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ఒకరికి అవకాశం వచ్చిందంటే.. మిగిలినవారు పనిచేయలేదని, అర్హత లేదని అర్థంకాదన్నారు. జైలుకెళ్లిన వాళ్లు, ఆస్తులు కోల్పోయిన వాళ్లు, కేసులు ఎదుర్కొన్నవారు ఉన్నారు. పార్టీకి ఎవరు ఎలా పనిచేశారో నా దగ్గర పూర్తి సమాచారం ముందని చంద్రబాబు వ్యాఖ్యానించారు. పార్టీ కోసం నిరంతరం పనిచేసిన వాళ్లున్నారు. ప్రతి ఒక్కరికీ న్యాయం చేయాలనే విషయంలో స్పష్టంగా ఉన్నామని, కష్టపడిన ఏ ఒక్కరినీ విస్మరించేది ఉండదన్నారు. నామినేటెడ్ పదవుల పందేరంలో సామాజిక న్యాయం పాటించామంటూనే.. జనాభా దామాషా లెక్కన బీసీలకు నామినేటెడ్ పదవుల్లో ఎక్కువ ప్రాధాన్యమిచ్చామని చంద్రబాబు వివరించారు. పదవులు అందుకున్నవారు తమతమ విభాగాలను ముందుగా అవగాహన చేసుకుని.. ఎలాంటి కార్యక్రమాలు చేపట్టవచ్చో లోతుగా అధ్యయనం చేయాలన్నారు. పెట్టుబడుల రాబడట్టడంలో, పరిశ్రమల ఏర్పాటు చేయడంలో ఏపిఐఐసీ పాత్ర కీలకమని, మౌలిక సదుపాయాల కల్పనతో పెద్దపెద్ద కంపెనీలను తీసుకురావచ్చన్నారు. మనం పరిశ్రమల కోసం భూములు సేకరిస్తే.... గత ప్రభుత్వం ఇళ్ల స్థలాలకు కేటాయించి లక్ష్యం నెరవేరకుండా చేసిందని గుర్తు చేశారు. పరిశ్రమలు వస్తే ఉపాధి, ఉద్యోగాలు ఉంటాయని, జగన్ మాత్రం ఇళ్ల స్థలాల పేరుతో వాటిని ఇచ్చాదని వ్యాఖ్యానించారు. ఆర్టీసీని నిలబెట్టాలి.. ఎలక్ట్రిక్ బస్సులు తేవాలి.. కార్గో పెంచాలి... ఇవన్నీ ఆర్టీసీ ఛైర్మన్ ఆలోచించాల్సిన విషయాలని ఉదహరించారు. నేతలకే కాదు.... ట్రాక్ రికార్డుల ఆధారంగా చిన్నస్థాయి నేతలకూ కార్పొరేషన్లలో అవకాశాలు కల్పించిన విషయాన్ని గుర్తుచేస్తూ.. బాగా పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని చంద్రబాబు సూచించారు. కష్టపడి పనిచేస్తే మరిన్ని మంచి అవకాశాలు వస్తాయంటూ...మనకు వచ్చిన విజయాన్ని మరింత పెంచేలా ప్రతి ఒక్కరూ పనిచెయ్యాలని సూచించారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలతో కలిసి, సమన్వయంతో పనిచేయాలని సూచించారు. 'మీ వల్ల కూటమి ప్రభుత్వానికి పొలిటికల్ గెయిన్ ఉండాలి. ఆల్ ది బెస్ట్' అంటూ కార్పొరేషన్ల ఛైర్మన్లకు ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

# ఏపీకి వెల్‌కమ్!

- పెట్టుబడులకు రాష్ట్రం స్వర్గధామం
- మా విధానాలు ఉభయ తారకం..
- పారిశ్రామికవేత్తలతో మంత్రి భేటీ
- రైతుల సంక్షేమంపై సుదీర్ఘ చర్చ
- న్యూయార్క్‌లో కొండపల్లి పర్యటన

అమరావతి (చైతన్య రథం): ఎన్డీయే పాల నలోవున్న అంధ్రప్రదేశ్ రాష్ట్రం.. పారిశ్రామిక పెట్టుబడులకు స్వర్గధామమని ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. పారిశ్రామికవేత్తలు తమ రాష్ట్రంలో పెట్టుబడులుపెట్టి సంస్థలు నెలకొల్పేందుకు సాదరంగా ఆహ్వానిస్తున్నామన్నారు. అమెరికాలోని న్యూయార్కులో పలు దేశాలకు చెందిన వాణిజ్య,ఎన్జీవో సంస్థలకు(యుకె, ఆస్ట్రేలియా, అమెజాన్ ఫారెస్ట్ మొద లైనవి) చెందిన ప్రతినిధులతో మంత్రి సమా వేశమయ్యారు. జనరల్ అట్లాంటిక్ ఫౌండేషన్ ప్రతినిధి కారా బార్నెట్, ములగో ఫౌండేషన్స్ సీఈవో కెవిన్ స్టర్, బియాండ్ నెట్ జీరో ఛైర్మన్ లార్డ్ జాన్‌బ్రౌన్ తదితరులతో సుదీర్ఘ సమా వేశాలు నిర్వహించిన మంత్రి కొండపల్లి.. రాష్ట్ర పారిశ్రామిక విధానాన్ని వివరిస్తూ.. భవిష్యత్‌లో విస్తరించనున్న వ్యాపార అవకాశాలను వివరించారు. ఈ సందర్భంగా వివిధ వాణిజ్య, పెట్టుబడి అవకాశాలపై ప్రతినిధులతో చర్చిం చారు. రైతుల సంక్షేమం, వాతావరణ మార్పుల నియంత్రణ కార్యకలాపాల కోసం అంధ్రప్రదేశ్‌లో చేపట్టాల్సిన కార్యాచరణను ప్రధానంగా చర్చించారు. పెట్టుబడులకు రాష్ట్రం స్వర్గధామ మంటూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అన్నిరకాల సాంకేతిక పరిజ్ఞానాలను ఉపయోగించి మెరుగైన ఫలితాలు సాధించే దిశగా సాగుతుందన్నారు. ఈ దశలో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడం ద్వారా మెరుగైన ఆదాయాన్ని, అభివృద్ధిని సాధించవచ్చని సంస్థల ప్రతినిధులకు మంత్రి కొండపల్లి వివరించారు.సుదీర్ఘంగా సాగిన సమావేశంలో మంత్రి ప్రస్తావించిన అం శాలపట్ల వివిధ సంస్థల ప్రతినిధులు సాను కూలంగా స్పందించారు.



### సర్ క్రిస్టోఫర్ అంథోనీతో కొండపల్లి చర్చ

బ్రిటీష్ బిలియనీర్, హెడ్జ్ ఫండ్ మేనేజర్, సంఘ సేవకులు, యాక్టివిస్ట్, ఇన్వెస్టర్ సర్ క్రిస్టోఫర్ అంథోనీతో న్యూయార్క్‌లో మంత్రి కొండపల్లి ప్రత్యేకంగా సమావేశమయ్యారు.ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులకు ఉన్న అవకాశాలు, అనువైన పరిస్థితులను వివరించారు. రాష్ట్రంలో కర్బన ఉద్గారాల నియంత్రణలో భాగంగా నిరుపేద మహిళలకు సాధికారత కల్పించే లక్ష్యంతో ఏర్పాటయ్యే ప్రాజెక్టుకు సాయం చేయాలని సర్ క్రిస్టోఫర్‌ను ఒప్పించారు. రాష్ట్రంలో పారిశ్రామిక పరిస్థితులను అర్థం చేసుకున్న సర్ క్రిస్టోఫర్ ఆంథోనీ ఆంధ్రప్రదేశ్‌కు సాయం చేయడానికి ఆసక్తి కనబర్చారు. సమావేశంలో రోజురోజుకు పెరుగుతున్న కర్బన ఉద్గారాల పెరుగుదల, తద్వారా వస్తున్న వాతావరణ మార్పులు, ఉద్గారాలను తగ్గించటం కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి చర్చించి సానుకూల దృక్పదాన్ని తేగలిగారు. రాష్ట్రానికి సహాయం అందించేందుకు సర్ క్రిస్టోఫర్ అంథోనీ సానుకూలంగా స్పందించడంతో మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆయనకు ధన్యవాదాలు తెలిపారు.

### మాగుంట పార్వతమ్మ మృతికి
## సీఎం చంద్రబాబు సంతాపం

అమరావతి (చైతన్య రథం): ఒంగోలు మాజీ ఎంపీ, కావలి మాజీ ఎమ్మెల్యే మాగుంట పార్వతమ్మ మృతికి సీఎం చంద్రబాబు సంతాపం ప్రకటించారు. మాజీ ఎంపీ మాగుంట సుబ్బరామిరెడ్డి సతీమణి పార్వతమ్మ అనారోగ్యంతో కొంతకాలంగా చికిత్స తీసుకుంటూ బుధవారం తుదిశ్వాస విడిచారు. పార్వతమ్మ ఎంపీగా, ఎమ్మెల్యేగా విశేష సేవలందించారని, ఆమె మృతి విచారకరమన్నారు. ఒంగోలు, నెల్లూరు జిల్లాల రాజకీయాల్లో మాగుంట కుటుంబానికి ప్రత్యేకమైన గుర్తింపు ఉందని, దశాబ్దాలుగా ప్రజల అభ్యున్నతికి పాటుపడుతూ స్థానిక ప్రజలతో మాగుంట కుటుంబానికి విడదీయలేని అనుబంధం ఉందని సీఎం చంద్రబాబు గుర్తు చేసుకున్నారు.పార్వతమ్మ మృతి ఆప్రాంత ప్రజలకు తీరని లోటని ముఖ్యమంత్రి అన్నారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించిన సీఎం, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. ఒంగోలు ఎంపీ శ్రీనివాసులు రెడ్డి, మనవడు సుబ్బరామ్ బాబును సీఎం చంద్రబాబు ఫోన్‌లో పరామర్శించారు. ప్రభుత్వం తరపున మంత్రి సమక్షంలో అధికార లాంఛనాలతో పార్వతమ్మకు అంత్యక్రియలు నిర్వహిస్తామని కుటుంబ సభ్యులకు తెలిపారు.

# ముఖ్యమంత్రి సహాయనిధికి పలువురి విరాళం

## దాతలను అభినందించిన సీఎం చంద్రబాబు

అమరావతి(చైతన్యరథం): వరద బాధితులకు పలువురు ఆపన్న హస్తం అందిస్తున్నారు. ఈ క్రమంలో పలువురు దాతలు బుధవారం సచివాలయంలో సీఎం చంద్రబాబును కలిసి విరాళాలు అందజేశారు. బాధితులను ఆదుకునేందుకు ముందుకు వచ్చిన వారికి ముఖ్యమంత్రి చంద్రబాబు కృతజ్ఞతలు తెలియజేశారు. విరాళాలు ఇచ్చిన వారు....

1. ఎంవీ సతీష్, ఎల్ అండ్ టీ బోర్డ్ డైరెక్టర్ -రూ.3 కోట్ల 50 లక్షలు.
2. పీఆర్ వెంకటరామరాజు, రామ్ కో సిమెంట్స్ -రూ.2 కోట్లు.
3. చిట్టూరి రవీంద్ర, ఏపీ కో ఆపరేటివ్ బ్యాంక్స్ ఫెడరేషన్ - రూ.కోటి.
4. జైది అఫ్జల్ ఖాదర్, ఎండీ ఖాదర్ ఎక్స్‌పోర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్- రూ. కోటి
5. కే.ఎమ్.వీ ప్రాజెక్ట్స్ లిమిటెడ్ ఛైర్మన్ కే.ఎమ్.వీ ప్రసాదరావు, డైరెక్టర్ కె.పృధ్వీరామ్ - రూ.కోటి.
6. KNR కన్‌స్ట్రక్షన్ రూ. కోటి.
7. పళని అప్పన్ రూ. కోటి.
8. సీబీఆర్ ప్రసాద్ రూ.54 లక్షలు.
9. పి.శ్యామ్ సుందర్, ది ఇండియన్ టొబాకో అసోసియేషన్ రూ.50 లక్షలు.
10. అడ్వకేట్ సిద్ధార్థ లూథ్రా రూ.40 లక్షలు.
11. ఘట్టమనేని ఆదిశేషగిరిరావు, ఫిల్మ్ నగర్ క్లబ్ రూ.25 లక్షలు.
12. బొండాడ గ్రూప్స్ ఛైర్మన్ బొండాడ రాఘవేంద్రరావు రూ.25 లక్షలు.
13. బోడె ప్రసాద్, పెనమలూరు నియోజకవర్గ నేతలు రూ.రూ.22 లక్షలు.
14. పి.శ్యామ్ సుందర్ - రూ.10 లక్షలు
15. విజయ్ కె.కొనరాజు - రూ.9 లక్షలు
16. సత్య ఏజన్సీస్ ప్రైవేట్ లిమిటెడ్-రూ.10 లక్షలు
17. అసోసియేషన్ ఆఫ్ రిటైర్డ్ పోలీస్ ఆఫీసర్స్ - రూ.8 లక్షల 11 వేలు.
18. సీతాపురం రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ - రూ.3 లక్షలు
19. పీవీ సుబ్బారావు - రూ.2 లక్షలు
20. మారేళ్ల రామకృష్ణ - రూ.2 లక్షలు
21. కొడాలి సుధారాణి - రూ.2లక్షలు
22. బి. అంజిబాబు - రూ.2 లక్షలు
23 వెంకటాపురం కాలనీ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ - రూ.1 లక్షా 50 వేలు
24. కేపిటల్ ఎంపైర్ ఫ్లాట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ - రూ.1 లక్షా 16 వేలు
25. ముళ్లపూడి రాజేంద్రప్రసాద్-రూ.1 లక్షా 8వేలు
26. కె.రామ్మోహన్ రావు - రూ. లక్ష
27. కె.కృష్ణమోహన్ - రూ. లక్ష
28. లెనిన్ బాబు - రూ.50 వేలు
29. ఎమ్.సురేష్ కుమార్ - రూ.50 వేలు
30. సాయి స్వామి రెసిడెన్సీ ఫ్లాట్ ఓనర్స్ అసోసియేషన్ - రూ.50 వేలు
31. ఏ.కృష్ణమూర్తి - రూ.50 వేలు
32. శ్రీపురం వేణు శివ ప్రసాద్ - రూ.50 వేలు
33. సీకె.భీమేశ్వరరావు - రూ.56 వేలు
34. కె.శేషగిరిరావు - రూ.50 వేలు
35. ఫ్యూజన్ పెట్ సిటీ - సెంటర్ రూ.50 వేలు
36. ఎస్.ఆనంద్- రూ.50 వేలు
37. జి.చంద్రావతి -రూ.50 వేలు.
38. కె.నాగజ్యోతి- రూ.10 వేలు
39. వి.శరత్ కుమార్ -రూ.20 వేలు
40. కోనేరు విజయకుమారి- రూ.25 వేలు
41. కోనేరు కోటేశ్వరరావు -రూ.25 వేలు
42. కె.వెంకటేశ్వరరావు - రూ.10 వేలు
43. కె.హైమావతి -రూ.10 వేలు
44. శైలజారెడ్డి -రూ.10 వేలు
45. పాంచాలి గ్రామ పాఠశాల 7వ తరగతి పిల్లలు-రూ. 7 వేలు పాకెట్ మనీ(మంత్రి గుమ్మడి సంధ్యారాణితో పాటు వచ్చారు)




ఎంవీ సతీష్, ఎల్ అండ్ టీ బోర్డ్ డైరెక్టర్ రూ.3 కోట్ల 50 లక్షలు



పీఆర్ వెంకటరామరాజు, రామ్ కో సిమెంట్స్ -రూ.2 కోట్లు



చిట్టూరి రవీంద్ర, ఏపీ కో ఆపరేటివ్ బ్యాంక్స్ ఫెడరేషన్ రూ.కోటి



జైది అఫ్జల్ ఖాదర్, ఎండీ ఖాదర్ ఎక్స్‌పోర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ - రూ. కోటి



కే.ఎమ్.వీ ప్రాజెక్ట్స్ లిమిటెడ్ ఛైర్మన్ కే.ఎమ్.వీ ప్రసాదరావు, డైరెక్టర్ కె.పృధ్వీరామ్ - రూ.కోటి.



ది ఇండియన్ టొబాకో అసోసియేషన్ ప్రతినిధులు రూ.50లక్షలు



ఘట్టమనేని ఆదిశేషగిరిరావు, ఫిల్మ్ నగర్ క్లబ్ రూ.25 లక్షలు



బొండాడ గ్రూప్స్ ఛైర్మన్ బొండాడ రాఘవేంద్రరావు రూ.25 లక్షలు



బోడె ప్రసాద్, పెనమలూరు నియోజకవర్గ నేతలు రూ.రూ.22 లక్షలు



సత్య ఏజెన్సీస్ ఏపీ హెడ్ ఏ సెంథిల్ కుమార్ తదితరులు రూ.10 లక్షలు



అసోసియేషన్ ఆఫ్ రిటైర్డ్ పోలీస్ ఆఫీసర్స్ ప్రతినిధులు రూ.8.11 లక్షలు



స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ దిశగా ఏపీ అడుగులేస్తోంది. దేశంలో 5వ అతిపెద్ద ఆర్థిక నగరంగా విశాఖను తీర్చిదిద్దుతున్నాం. వచ్చే ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యంతో పరుగులు తీస్తోన్న ప్రభుత్వానికి సహకరించండి. 2047నాటికి దేశంలో నెంబర్ 1 రాష్ట్రంగా ఏపీని అభివృద్ధి చేసే రూట్‌మ్యాప్ సిద్ధమైంది. అభివృద్ధి వికేంద్రీకరణపైనే ప్రధానంగా దృష్టి. ఒక్కో జిల్లాలో ఒక్కో రంగాన్ని బలోపేతం చేస్తాం. కర్నూలులో రెన్యూవబుల్ ఎనర్జీపై దృష్టిపెట్టి.. వచ్చే ఐదేళ్లలో 72 గిగావాట్ల విద్యుదుత్పత్తి సాధించాలన్నది లక్ష్యం. అనంతలో ఆటోమొబైల్ మ్యానుఫ్యాక్చరింగ్, చిత్తూరు, కడపల్లో ఎలక్ట్రానిక్స్ ఇండస్ట్రీస్.. ప్రకాశం జిల్లాలో బయో ఫ్యూయల్, కృష్ణా, గుంటూరులను క్యాపిటల్ రీజియన్‌గా, గోదావరి జిల్లాల్లో ఆక్వాను అభివృద్ధి చేస్తాం. విశాఖలో అంతర్జాతీయస్థాయి డేటా సెంటర్ అభివృద్ధి చేయబోతున్నాం. ఉత్తరాంధ్రను ఫార్మా హబ్‌గా తీర్చిదిద్దుతాం. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభమయ్యాక విశాఖపట్నంతో పాటు ఉత్తరాంధ్ర జిల్లాలు విప్లవాత్మకమైన అభివృద్ధి సాధిస్తాయి. విశాఖపట్నాన్ని ట్రిలియన్ డాలర్ ఎకానమీగా తయారుచేయడమే లక్ష్యం'.

# దాగుడు జగన్.. దండాకోర్!

**దేశమైనా, రాష్ట్రమైనా.. ఆర్థికంగా, సాంకేతికంగా అభివృద్ధి చెందడానికి పరిశ్రమలే తోడ్పాటు. సామాజిక సంక్షేమం పారిశ్రామికాభివృద్ధితోనే సాధ్యమన్న విచక్షణను గద్దెనెక్కిన జగన్ సర్కారు విస్మరించడమే.. ఏపీకి చేటుకాలమైంది. అలా -రాష్ట్రంలో వైకాపా టెర్రరిజం ఊడలుదిగి.. అవినీతి, నిరుద్యోగం పెరిగింది. జే ట్యాక్స్ దెబ్బకు పరిశ్రమలు రాష్ట్రం నుంచి పారిపోయాయి. ఫలితంగా అభివృద్ధి తిరోగమనబాట పట్టింది. కార్మిక సంక్షేమం మరుగున పడింది. లక్షలాది కార్మికులు ఉపాధి కోసం ఊళ్లొదిలారు. అసమర్థుడు గద్దెనెక్కితే రాష్ట్ర పారిశ్రామిక ప్రగతి ఏ దుస్థితిలో ఉంటుందో చెప్పడానికి.. జగన్ ఐదేళ్ల పాలన ఓ మచ్చుతునక!**

విశాఖలో జరిగిన సీఐఐ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సదస్సులో ఏపీ భవిష్యత్‌ను మార్చేసే నిర్మాణాత్మక ప్రణాళికలు ప్రకటించారు ఐటీ మంత్రి నారా లోకేష్. ఇదొక్కటి చాలు -ఏపీ పురోగతికి ఎన్డీయే సర్కారు ఎలాంటి లక్ష్యాలతో ముందుకు వెళ్తుందో. ఇప్పటికే వంద రోజుల పాలనలో ఎన్డీయే సాధించిన విజయాలు -ప్రభుత్వంపట్ల ప్రజల్లో అపారనమ్మకం పెంచాయి. పారిశ్రామిక పురోగతిని సాధిస్తే.. రాష్ట్రం ప్రగతి పథాన పరుగులు తీస్తుందని చెప్పడానికి -చంద్రబాబు 3.0 పాలన ఓ గీటురాయి. విభజిత రాష్ట్రం ప్రగతి పథకానికి దూసుకుపోతున్న సమయంలో -జగన్ గద్దెనెక్కడం ఏపీకి ఓ కుదుపే అయ్యింది.

దేశమైనా, రాష్ట్రమైనా.. ఆర్థికంగా, సాంకేతికంగా అభివృద్ధి చెందడానికి పరిశ్రమలే తోడ్పాటు. సామాజిక సంక్షేమం పారిశ్రామికాభివృద్ధితోనే సాధ్యమవుతుందన్న విచక్షణను గద్దెనెక్కిన జగన్ సర్కారు విస్మరించడమే.. ఏపీకి చేటుకాలమైంది. అలా -రాష్ట్రంలో వైకాపా టెర్రరిజం ఊడలుదిగి.. అవినీతి, నిరుద్యోగం పెరిగింది. జే ట్యాక్స్ దెబ్బకు పరిశ్రమలు రాష్ట్రం నుంచి పారిపోయాయి. ఫలితంగా అభివృద్ధి తిరోగమనబాట పట్టింది. కార్మిక సంక్షేమం మరుగున పడింది. లక్షలాది కార్మికులు ఉపాధి కోసం ఊళ్లొదిలి వలసబాట పట్టారు. అసమర్థుడు గద్దెనెక్కితే ఉండే పరిస్థితికి.. సమర్థుడు పీఠమెక్కితే ఉండే పరిస్థితికీ ఇదే వ్యత్యాసం!!

జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే రూ.2 లక్షల కోట్ల పెట్టుబడులు పక్క రాష్ట్రాలకు తరలిపోయాయి. ఏపీకి చెప్పుకోదగ్గ పరిశ్రమ ఒక్కటీ రాలేదు. ఐదేళ్ళలో ఒక్క జాబ్ క్యాలెండర్ వదలేదు. ఏపీ నుంచి పరిశ్రమలు తరలిపోవడంపై మోహన్ దాస్ పాయ్ వంటి ప్రముఖ వ్యాపారవేత్తల విమర్శలు, తెలంగాణ మంత్రి హరీష్‌రావు వ్యంగ్యాస్త్రాలు -నాటి వైకాపా పనితీరుకు అద్దంపట్టేవే. పారిశ్రామికీకరణ ప్రచారానికే పరిమితమైంది. మునుపటి టీడీపీ హయాంలో ఒప్పందాలు కుదుర్చుకున్న రూ.17 లక్షలకోట్ల పెట్టుబడులలో సగభాగం పరాయి రాష్ట్రాల పాలైంది.

దావోస్‌లు దండగన్నారు..

దిగ్గజ పారిశ్రామికవేత్తలు, అగ్రశేణి కంపెనీలు, చైర్మన్‌లు, ఎండీలు దావోస్‌లో జరిగే 'ప్రపంచ ఆర్థిక వేదిక'కు పరుగులు పెడతారు. గత ప్రభుత్వహయాంలో నాలుగుసార్లు వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సులు జరిగితే.. ప్రతి ఏడాదీ ఏదోక సాకుతో ఎగ్గొట్టింది వైసీపీ సర్కారు. 2022లో ఒక్కసారే రాష్ట్రంనుంచి నాటి ముఖ్యమంత్రి, పరిశ్రమల మంత్రి, సంబంధిత అధికారులు తరలివెళ్లి.. నాలుగు భారతీయ కంపెనీలతో ఒప్పందాలు చేసుకున్నారు. అప్పటి ముఖ్యమంత్రికి దావోస్‌మీద దృష్టికంటే.. ప్రత్యేక విమానంలో లండన్ చేరాలన్న కాంక్షే ఎక్కువ చూపించారు. హనీమూన్ ట్రిప్ మాదిరిగా సతీసమేతంగా చక్కర్లు కొట్టిరావడమే తప్ప.. జగన్ తీసుకొచ్చిన దావోస్ ఇన్వెస్ట్‌మెంట్లు మచ్చుకి కూడా కనిపించవు. విశాఖలో గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్ ద్వారా ప్రపంచంలోని పారిశ్రామికవేత్తలను ఇక్కడికే రప్పిస్తున్నామని ఒకసారి... దావోస్‌లో మైనస్ డిగ్రీలలో చలి ఉంటుంది కనుక.. జ్వరాలు. జలుబులు, రోగాలొస్తాయని, అందుకే వెళ్లలేకపోయినట్టు ప్రకటించుకున్న ఏకైక ప్రభుత్వం జగన్‌రెడ్డిదే కావొచ్చు.

విశాఖలో భోగస్ ఇన్వెస్ట్ సమ్మిట్...

ఉన్న కంపెనీలు పక్క రాష్ట్రాలకు తరలిపోతున్నాయి.. ప్రభుత్వం యొక్క వైఫల్యాలు ప్రజలకు పూర్తిగా అర్థం కాకూడదనే 2023 మార్చి 3 మరియు 4 తేదీల్లో "గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్" అంటూ 2 రోజుల వరల్డ్ వైడ్ డ్రామాకు గత పాలకులు తెర లేపారు. విజిటర్లుగా వచ్చిన వారిని సూటూబూటుతో కప్పెట్టి.. పెట్టుబడిదారులుగా చూపించారు. కనీసం రూ.కోటి పెట్టుబడి పెట్టలేని కంపెనీలు, యూట్యూబ్ ఛానళ్లను అంతర్జాతీయ ఇన్వెస్టర్లుగా చూపారు. ఫైనల్‌గా.. అంతకుముందు ఒప్పందాలు కుదుర్చుకున్న సోలార్, విండ్‌పవర్ ప్రాజెక్టులకే మరలా ఎంవోయూలు కుదుర్చుకుంది జగన్ సర్కారు. రూ.13.5 లక్షల కోట్ల పెట్టుబడుల.. 127 పరిశ్రమలు.. 16.5 లక్షల ఉద్యోగాలు వచ్చేస్తున్నాయి, నేడు ప్రపంచమే మన రాష్ట్రం వైపు చూస్తుందని మాజీ ముఖ్యమంత్రి, మాజీ పరిశ్రమల మంత్రి ఊదరగొట్టారు ప్రచారాన్ని. ఐదేళ్లు గడుస్తున్నా.. ఎంవోయూలు కుదుర్చుకున్న పారిశ్రామికవేత్తలు ఎక్కడున్నారో ఎవ్వరికీ తెలీదు. విశాఖ సమ్మిట్ కోసం రూ.72.08 కోట్ల ప్రజాధనం మాత్రం వృధా చేశారు. తమ ప్రచార పిచ్చి సంతృప్తిపర్చుకోవడం కోసం.. రూ.75 లక్షలు ఖర్చు చేసి అవినీతి పత్రిక సాక్షి, నీలి మీడియాల్లో ప్రచారాలు చేసుకున్నారు.

బాబుతోనే పరిశ్రమల వికాసం...

విభజనతో నష్టపోయిన నవ్యాంధ్ర అభివృద్ధి.. కేవలం పారిశ్రామిక వికేంద్రీకరణతోనే సాధ్యమని భావించిన తెలుగుదేశం ప్రభుత్వం 2014లో ఆ దిశగా అడుగులేసింది. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ల్యాండ్ బ్యాంక్‌లను ఏర్పాటు చేయడంతోపాటు పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన నిరంతర విద్యుత్, నీరు, రహదారులు, మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించింది. అన్ని జిల్లాలు, పట్టణాల్లో ఏదో ఒక సంస్థను ఏర్పాటు చేయడం వల్ల.. ఆ ప్రాంతానికి తగిన గుర్తింపు దక్కటంతోపాటు ఇతర ప్రదేశాలకు వెళ్ళి ఉద్యోగాలు చేసుకోలేని ఎంతోమంది యువతీ యువకులకు



గత ప్రభుత్వహయాంలో నాలుగుసార్లు వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సులు జరిగితే.. ప్రతి ఏడాదీ ఏదోక సాకుతో ఎగ్గొట్టింది వైసీపీ సర్కారు. 2022లో ఒక్కసారే రాష్ట్రంనుంచి నాటి ముఖ్యమంత్రి, పరిశ్రమల మంత్రి, సంబంధిత అధికారులు తరలివెళ్లి.. నాలుగు భారతీయ కంపెనీలతో ఒప్పందాలు చేసుకున్నారు. అప్పటి ముఖ్యమంత్రికి దావోస్‌మీద దృష్టికంటే.. ప్రత్యేక విమానంలో లండన్ చేరాలన్న కాంక్షే ఎక్కువ చూపించారు. హనీమూన్ ట్రిప్ మాదిరిగా సతీసమేతంగా చక్కర్లు కొట్టిరావడమే తప్ప.. జగన్ తీసుకొచ్చిన దావోస్ ఇన్వెస్ట్‌మెంట్లు మచ్చుకి కూడా కనిపించవు.

ఉపాధి అవకాశాలు లభించాయని భావించింది. సింగిల్ డెస్క్ విధానం 2015, 2015-20 పారిశ్రామికాభివృద్ధి విధానం, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా వ్యవస్థాపనల విధానం, ఆటో మొబైల్స్, ఆటో విడిభాగాల తయారీ విధానం, జీవ సాంకేతిక విధానం, చిల్లర వ్యాపార విధానం అమలు చేస్తూ ముందుచూపుతో పనిచేసి.. నవ్యాంధ్రప్రదేశ్‌ను "సన్ రైజ్" రాష్ట్రంగా తీర్చిదిద్దారు చంద్రబాబు.

2014-19లో 3 పారిశ్రామిక సదస్సులతో రూ.15.46 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించారు. తెలుగుదేశం హయాంలో 39,450 పరిశ్రమలు ఏర్పాటు చేసి.. 5,13,351 ఉద్యోగాలు కల్పించినట్టు.. అసెంబ్లీలో గత ప్రభుత్వ పరిశ్రమల మంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి ప్రకటించడం.. చంద్రబాబు సమర్థతకు నిదర్శనం. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో నవ్యాంధ్రను జాతీయస్థాయిలోనే అగ్రపథాన నిలబెట్టిన ఘనత చంద్రబాబుదే.

విభజిత రాష్ట్రంలోనూ ఐటీకి అత్యంత ప్రాధాన్యమిచ్చి.. హైదరాబాద్‌కు ధీటుగా అంతర్జాతీయ కంపెనీలతో ఒప్పందం కుదుర్చుకుని పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టేలా నాటి తెలుగుదేశం ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించింది. ఐటీ మరియు ఎలక్ట్రానిక్ రంగంలో రూ.1,497 కోట్ల పెట్టుబడులతో దాదాపు 250 కంపెనీలు ఏర్పాటై 49,178 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగాలు వచ్చాయి. కియా, ఇసుజు, హీరో మోటార్స్.. ఫాక్స్ కాన్, సెల్ కాన్ మొబైల్ కంపెనీలు, హెచ్‌సీఎల్, ఫ్రాంక్లిన్ టెంపుల్‌టన్, ఏఎన్‌ఎస్‌ఆర్, జోహో వంటి స్వదేశీ, విదేశీ కంపెనీలతో పాటు ఐటీ టెక్ పార్కులు నిర్మించి పెట్టుబడులను ఆకర్షించింది. రాష్ట్రానికి హైకేర్, ఇన్ఫికాన్ సహా అనేక కంపెనీలను రప్పించి మంగళగిరిని మినీ ఐటీ హబ్‌గా తెలుగుదేశం మార్చేసింది. కృష్ణా జిల్లాలో అశోక్ లేలాండ్ బస్సుల పరిశ్రమ, చిత్తూరు జిల్లాలో శ్రీ సిటీ.. ఇలా ఎన్నో పరిశ్రమలు నవ్యాంధ్రకు తరలివచ్చాయి. తత్ఫలితంగా తమిళనాడు, గుజరాత్ రాష్ట్రాలకు ధీటుగా ఏపీని పెట్టుబడులకు గమ్యస్థానంగా నిలిపారు చంద్రబాబు. జాతీయస్థాయికిమించి పారిశ్రామిక ప్రగతిని (జాతీయస్థాయి 7.1శాతం-ఏపీలో 9.52శాతం) సాధించింది ఏపీ.

2014-19 వరకు ముఖ్యమంత్రి సారథ్యంలో దావోస్, దక్షిణకొరియా వంటి దేశాలలో పర్యటించి రాష్ట్రంలో పరిశ్రమలు నెలకొల్పేందుకు పారిశ్రామిక సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకున్నారు. తద్వారా నవ్యాంధ్రప్రదేశ్‌కు ఆసియా దేశాలలో ఎనలేని గుర్తింపు రావడంతో పాటు 'మైక్రోసాఫ్ట్' అధినేత బిల్‌గేట్స్, 'కాన్సులేట్ జనరల్ ఆఫ్ ది రిపబ్లిక్ కొరియా' కాన్సుల్ జనరల్ క్యుంగ్సూ కిమ్, తెలంగాణ మంత్రి కేటీఆర్ సహా ఎందరో ప్రముఖులు, స్వదేశీ విదేశీ దిగ్గజ పారిశ్రామికవేత్తలు చంద్రబాబు కృషిని కీర్తించారు. తెలుగుదేశం హయాంలో అన్ని రంగాల్లో స్వదేశీ, విదేశీ పెట్టుబడులతో కలిపి మొత్తం రూ.11,17,907 కోట్ల పెట్టుబడులతో 40,969 పరిశ్రమలు ఏర్పాటై 13,88,733 ఉద్యోగాలు లభించాయి.

పారిశ్రామికం -పునరుజ్జీవనం

తిరోగమనంలో ఉన్న మన రాష్ట్రాన్ని తిరిగి నిలబెట్టేందుకు ముఖ్యమంత్రి సారథ్యంలో ఎన్డీఏ ప్రభుత్వం పనిచేస్తుంది. ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడిన 100 రోజులలోపే ప్రముఖ కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చాయి. గూగుల్, మహీంద్ర, యూట్యూబ్‌వంటి సంస్థ ప్రతినిధులతో, విదేశీ ప్రతినిధులు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చి ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్‌తో భేటీ అయ్యారు. ఓర్వకల్లు, కొప్పర్తి, పారిశ్రామిక వాడలకు రూ.25 వేల కోట్ల పెట్టుబడులు, 75 వేల మందికి ఉపాధికి కేంద్రం ఆమోదం లభించింది. ఎంఎస్‌ఈలకు ప్రభుత్వ గ్యారంటీతో రూ.వెయ్యి కోట్ల రుణాలను ప్రభుత్వం కేటాయించింది. రూ.70 వేల కోట్లతో బీపీసీఎల్, రూ.2,800 కోట్లతో గోద్రేజ్ కంపెనీ, రూ.4 వేల కోట్లతో విన్‌ఫాస్ట్ సంస్థ, ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్, ఫుడ్ ప్రాసెసింగ్, రెన్యూవబుల్ ఎనర్జీలలో టాటా సంస్థ, ఎలక్ట్రానిక్ వాహనాలు, సెమీ కండక్టర్ల తయారీ చేసేందుకు ఫాక్స్‌కాన్ సంస్థ పెట్టుబడులు పెట్టనున్నాయి. 15 వేల ఉద్యోగాల కల్పనకు హెచ్‌సీఎల్ సంస్థ ముందుకొచ్చింది. అమరావతిలో రూ.250 కోట్లతో ఎక్స్‌ఎల్‌ఆర్‌ఐ బిజినెస్ స్కూల్ ఏర్పాటు కానుంది. గత ప్రభుత్వం వల్ల విజయవాడ నుంచి తరలిపోయిన అశోక్ లే ల్యాండ్ సంస్థ ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడిన మొదటి నెలలోనే విజయవాడకు వచ్చి కార్యకలాపాలు మొదలెట్టింది. వరుసగా సమీక్షలు, సమ్మిట్‌లు నిర్వహించడంతో పారిశ్రామికవేత్తలు ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు క్యూ కడుతున్నారు.

-మణిశంకర్, అనలిస్ట్

# మళ్లీ ఈ ప్రభుత్వమే కావాలి అనేలా కూటమి పాలన

- సైకో ఐదేళ్ల హయాంలో ఏ వర్గమూ బాగుపడలేదు
- ఎస్సీ, ఎస్టీ, బీసీలతో పాటు దేవుడినీ మోసగించారు
- అందుకే వైసీపీ ప్రభుత్వాన్ని ప్రజలు పాతిపెట్టారు
- రాష్ట్రాభివృద్ధి కోసం చంద్రబాబు తపన ఆదర్శనీయం
- పక్క రాష్ట్రాలతో పాటు కేంద్రం కూడా మెచ్చుకుంటోంది
- వైసీపీ నేతలు దమ్ముంటే ఏ ప్రభుత్వం మంచిదో అడగాలి
- ప్రజలు చెప్పే సమాధానంతో రాష్ట్రం విడిచి పారిపోకతప్పదు
- జగన్‌రెడ్డి, ఆ పార్టీ నేతలపై ఎమ్మెల్సీ పరుచూరి అశోక్‌బాబు ధ్వజం



మంగళగిరి(చైతన్యరథం): జగన్‌రెడ్డి ఐదేళ్ల పాలనకు, నేటి కూటమి పాలనకు నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉందని ఎమ్మెల్సీ అశోక్‌బాబు అన్నారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశంలో గత ప్రభుత్వ అరాచకాలను ఎత్తిచూపుతూ... కూటమి ప్రభుత్వం 100 రోజుల పాలనలో అభివృద్ధి సంక్షేమాన్ని వివరిస్తూ వైసీపీ నేతలకు కౌంటర్ ఇచ్చారు. జగన్‌రెడ్డి నీచ పాలన గురించి మాట్లాడాల్సిన అవసరమే లేదు.. ఎస్సీ, ఎస్టీ, బీసీలతో పాటు దేవుడిని కూడా మోసం చేసిన సైకో పాలనను ప్రజలే పాతిపె ట్టారని వ్యాఖ్యానించారు. ఇది మంచి ప్రభుత్వమని ప్రజలే చెబుతున్నారు..మళ్లీ ఎన్నికల్లో ఈ ప్రభు త్వమే కావాలి అనేలా కూటమి పనిచేస్తుందని తెలిపారు. గత ప్రభుత్వంలో ఏ వర్గం కూడా బాగుపడలేదు. ప్రజాస్వామ్యంలో ఏ అవలక్షణాలు ఉండకూడదని అనుకుంటామో ఆటువం టి అవలక్షణాలు జగన్‌రెడ్డికి ఉన్నాయి. దుర్మార్గాలు, దోపిడీలు, అరాచకాలతో ప్రజాస్వా మ్యాన్ని నాశనం చేసి వెళ్లాడని ధ్వజమెత్తారు.

## కూటమి 100 రోజుల పాలనకు ప్రశంసలు

చంద్రబాబు సూపర్‌సిక్స్ హామీలను చెప్పినట్లు అధికారంలోకి వచ్చిన వెంటనే అమలుచేస్తున్నారని ప్రశంసించారు. పెంచిన పింఛన్‌తో పాటు పాత బకాయిలను కలిపి ఇచ్చారు. అన్న క్యాంటీన్‌లను తిరిగి ప్రారంభించారు. ల్యాండ్ టైటిల్ యాక్ట్‌ను రద్దు చేసి జగన్ భూ దోపిడీ కుట్రను అడ్డుకున్నారు. రైతులకు రాజముద్రతో కొత్త పాసుపుస్తకాలు ఇస్తున్నాం. మెగా డీఎస్సీ ఫైల్‌పై సంతకం పెట్టి నిరుద్యోగులకు భరోసా కల్పించారు. స్కిల్ సెన్సెస్‌ను చేపట్టారు. కేంద్రం కూడా యువతలో నైపుణ్యతను పెంచేందుకు పెద్దఎత్తున నిధులు కేటాయిస్తోంది. దేశంలో మొట్టమొదటిసారి స్కిల్ సెన్సెస్‌తో పాటు స్కిల్ యూనివ ర్సిటీని మనమే ప్రారంభిస్తున్నాం. రైతులకు రైతు భరోసాను పెంచాం. కౌలు రైతులకు కూడా దాన్ని అందిస్తాం. మహిళలకు డ్వాక్రా రుణాలను గత వైసీపీ ప్రభుత్వం ఐదు లక్షల నుంచి మూడు లక్షలకు తగ్గిస్తే తిరిగి రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచాం. మహిళా సాధికారతతోనే అభివృద్ధి సాధ్యమని భావించిన వ్యక్తి చంద్రబాబు. రైతుల కోసం, నిరుద్యోగుల కోసం, పింఛన్‌దారుల కోసం, రాష్ట్ర ప్రజల కోసం పరితపించే పార్టీ పాలనలో ఉంది కనుకనే ఇది మంచి ప్రభుత్వం అని ప్రజలే అంటున్నారు. ఉచిత గ్యాస్ సిలిండర్లను త్వరలో ఇస్తున్నాం. ఈ ప్రభుత్వం మంచి ప్రభుత్వమని రాష్ట్ర ప్రజలతో పాటు కేంద్రం, పక్క రాష్ట్రాలు కూడా మెచ్చుకుంటున్నాయి. రాష్ట్రానికి కేంద్రం సాయం చేసేందుకు ముందుకు వస్తోందని వ్యాఖ్యానించారు.

## గత ప్రభుత్వ బకాయిలు నేడు కట్టాల్సి వస్తోంది

జగన్‌రెడ్డి దాదాపు రూ.10 లక్షల కోట్లు అప్పు చేసి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారు. గత ప్రభుత్వం పెట్టిన బాకీలను నేడు కట్టాల్సి వస్తోంది. నాడు టీడీపీ ఇవ్వాల్సిన బకాయిలు మేము ఎందుకు ఇస్తామని వైసీపీ వాటిని కట్టలేదు. కానీ మాది మంచి ప్రభుత్వం కనుకే కడుతున్నాం. ఉత్తుత్తి బటన్‌లు నొక్కి సాక్షిలో యాడ్‌లు ఇచ్చారే కాని చేసిన మేలు లేదు. రైతులకు గత ప్రభుత్వం డబ్బులు ఇవ్వకుండా ఎగ్గొడితే.. ఈ ప్రభుత్వం దాదాపు రూ.700 కోట్లు కట్టింది. రూ.3 వేల కోట్లు బాకీ పెట్టి దాదాపు 6 లక్షల మంది విద్యార్థులకు ఫీజులు ఇవ్వలేదు. గత ప్రభుత్వం ఫీజులు కట్టకపోవడంతో నేడు ప్రతిరోజూ గ్రీవెన్స్‌కు పిల్లలు వస్తున్నారు. వైద్య విద్యలో గత ప్రభుత్వం చేసిన మోసం దేశంలో ఎవరూ చేయలేదు. రూ. 2500 కోట్లు బాకీ పెట్టారు. సేవలు ఆపేస్తామని ఆసుపత్రులు నోటీసులు ఇస్తే రూ. 500 కోట్లు కట్టి ఎన్నికలకు వెళ్లారు. నేడు ప్రభుత్వం వచ్చాక రూ.700 కోట్లు కట్టి ఆసుపత్రుల యజమాన్యాలను పిలిపించి బాకీలు చెల్లిస్తామని చెప్పి ప్రజలకు వైద్యం చేయమని చెబితే ఆరోగ్య శ్రీపై వైద్యం చేయడానికి ఆసుపత్రులు ముందుకు వచ్చాయి. గతంలో మేము సీఎం ఆర్‌ఎఫ్ చెక్కులు ఇస్తే.. వాటిని తిరస్కరించిన నీచ ప్రభుత్వం వైసీపీ. అందుకే ప్రజలు ఆ దుర్మార్గపు ప్రభుత్వం, దుర్మార్గపు వ్యక్తిని వద్దనుకుని పాతిపెట్టారని ధ్వజమెత్తారు.

## ఉచిత ఇసుక, పారదర్శకంగా లిక్కర్ పాలసీ

ఎన్‌జీటీ గైడ్‌లైన్స్ ఉన్నందున నదుల్లో ఇసుక తవ్వకాలకు కాస్త అడ్డంకిగా ఉంది. అక్టోబరు 15 తరువాత రాష్ట్రంలో ఇసుక కష్టాలు పోతాయి. గత ప్రభుత్వంలో లక్ష కోట్ల లిక్కర్ అమ్మకాలు జరిగాయి. అందులో సగం అవినీతి జరిగింది. లిక్కర్ వ్యాపారం అడ్డుపెట్టుకుని ప్రభుత్వ ఆస్తులను తాకట్టు పెట్టి దాదాపు రూ.25 వేల కోట్లను అప్పుగా తెచ్చారు. లిక్కర్ వ్యాపారం తాకట్టు పెట్టొచ్చన్న పాలసీని చూసి కేంద్రం కూడా ఆశ్చర్యపోయింది. దీనికి కేంద్రం అంగీకరించకపోయినా బుద్ధిలేని బ్యాంకులు అప్పులు ఇచ్చాయి. దామాషా పద్ధతిలో ఏ ప్రభుత్వం ఉన్నా వచ్చే 15 ఏళ్లు ఆ అప్పు కట్టాలి. అంతా డబ్బు రూపంలో తీసుకుని దండుకున్నారు. మేము పారదర్శకంగా లిక్కర్ పాలసీని తీసుకువచ్చి నాణ్యమైన లిక్కర్ తక్కువ ధరకే తీసుకొస్తున్నాం.

## యువతకు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు చర్యలు

పారిశ్రామిక అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు, లోకేష్, మంత్రులు అహర్నిశలు శ్రమి స్తున్నారు. శ్రీసిటీ, కడపలో ప్రాజెక్టులు రావడంతో 90 వేల ఉద్యోగాలు రానున్నాయి. హెచ్‌పీసీఎల్ వారు రూ.70 వేల కోట్లతో కోస్టల్ కారిడార్‌లో రిఫైనరీ కట్టడానికి ముందుకు వచ్చారు. రాష్ట్రం నుంచి వెళ్లిపోయిన కంపెనీలను వెనక్కి తీసుకువచ్చేందుకు ప్రయత్ని స్తున్నాం. ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు ఐదేళ్లలో 20 లక్షల ప్రైవేట్ ఉద్యోగాలు కల్పించేందు కు టీడీపీ, కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. రాష్ట్రంలో నిరుద్యోగం తీవ్రంగా ఉంది.. నాలుగు పోస్టులకు 600 మంది దరఖాస్తు చేస్తున్నారు. పోస్టు గ్రాడ్యుయేట్లు కూడా చిన్నచిన్న ఉద్యోగాలకు దరఖాస్తు చేస్తున్నారు. వచ్చే కంపెనీలకు అవసరమయ్యే వర్కర్లకు ప్రభుత్వమే నైపుణ్యం కల్పించేలా చర్యలు తీసుకుంటుంది.

## చంద్రబాబు కృషి అనిర్వచనీయం

అమ్మఒడి, రైతు భరోసా లబ్ధిదారులకు గత ప్రభుత్వం మోసం చేసింది. కేంద్రం ఇచ్చే వాటా తప్ప రాష్ట్రం నుంచి ఎటువంటి మేలు జరగలేదు. కౌలు రైతులకు సాయం చేయ లేదు. విదేశీ విద్యలో రూ.65 కోట్ల బకాయిలను ప్రస్తుత ప్రభుత్వం చెల్లించి విద్యార్థులను ఆదుకుంది. గత ప్రభుత్వం విస్మరించిన ఎస్సీ, ఎస్టీ, బీసీ కార్పొరేషన్‌లకు బడ్జెట్ ఇచ్చే విధంగా నిర్ణయాలు తీసుకోవాలంటే పాలకులు వందరోజుల్లో ఎంత కృషి చేసి ఉంటారో ప్రజలందరూ ఆలోచించాలి. చాలామంది కొత్త మంత్రులు ఉన్నారు.. అధికారులు సమ న్వయం కావాలి. ఈలోపే విజయవాడలో వరదలతో అపార నష్టం నరిగింది. చంద్రబాబు రేయింబవళ్లు అక్కడే ఉండి శ్రమించారు. సహాయక చర్యల్లో పాల్గొన్న అధికారులందరికీ చేతులెత్తి సమస్కారం పెడుతున్నాం. నేడు బాధితులకు దాదాపు రూ.1000 కోట్ల పరిహారం ఇస్తున్నాం. వరదల వల్ల మొత్తం రూ.8000 కోట్లు నష్టం వాటిల్లింది. ఈ వెయ్యి కోట్లు వరదల వల్ల నష్టపోకుంటే ప్రజల కోసం మరో రకంగా ఉపయోగపడేవి. 74 ఏళ్ల వయసు లో ప్రజల కోసం నభూతో న భవిష్యత్ అనేలా చంద్రబాబు చేసిన కృషి అనిర్వచనీయం. ఏపీలో చదువుకునే పిల్లలు అంతర్జాతీయ స్థాయిలో ఎదిగేలా చంద్రబాబు కృషి చేస్తున్నారు. ఆ విధంగా విద్యావిధానాలు తీసుకొస్తున్నారు.

## వరద బాధితుల కోసం జగన్‌రెడ్డి ఏం చేశారు?

అటు సంక్షేమ పథకాలతో పాటు విద్య, వైద్యానికి పెద్దపీట వేస్తున్నారు. వైద్యం కోసం ఒక్క రూపాయి కూడా ఖర్చుబెట్టకుండా ప్రతి ఇంటికి రూ.25 లక్షలు ఇన్సూరెన్స్ కంపెనీలు చెల్లించేలా స్కీమ్‌ను రూపొందిస్తున్నారు. ఆ ఇన్సూరెన్స్ కూడా ప్రభుత్వమే కడుతుంది. దీంతో ఉత్తమ వైద్యం అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. చంద్రబాబు విజన్‌లో భాగంగా ఈ స్కీమ్‌లు అమలై మళ్లీ 2029 నాటికి ఈ కూటమి ప్రభుత్వమే అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకుంటారు. పులివెందుల ఎమ్మెల్యే జగన్‌రెడ్డి, విజయవాడ మేయర్ లు వరద బాధితుల కోసం ఏం చేశారు? వారానికి ఒకసారి బెంగళూరు వెళ్లి రావడం తప్ప? వైసీపీ నేతల అవినీతి చిట్టా ఒక్కొక్కటి బయటకు వస్తున్నాయి. ఇసుక, భూములు, తిరుపతి లడ్డూ కల్తీ వ్యవహారాలు ఇలా అన్నీ వస్తాయి.

## ఏ ప్రభుత్వం బాగుందో అడిగే దమ్ముందా?

వైసీపీ నేతలకు దమ్ముంటే మేము పెట్టిన సభకు వెళ్లి ఏ ప్రభుత్వం బాగుందో అడగాలి. ప్రజల స్పందన చూసి తరువాత వైసీపీ నేతలు ఏపీలో ఉండలేరు. జగన్ వల్ల లాభపడిన వర్గం ఏదీ లేదు..అందరూ నష్టపోయారు. ఇంత మోసం చేసి సంపాదించిన సొమ్ము ఏం చేసుకుంటాడో ఎవరికీ తెలియడం లేదు. అందుకే ఆయనను చూసి సైకో జగన్ అంటున్నా రు. సైకో వదిలిపోయి రాష్ట్రం మంచివాళ్ల చేతిలో పడింది. సంక్షేమ పథకాలు, అభివృద్ధి, వ్యక్తి వికాసం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం. కూటమి ప్రభుత్వం చేస్తున్న మేలును అం దరూ చర్చించుకోవాల్సిన అవసరం ఉంది. నేటి యువతకు కావాల్సిన భరోసా కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం. ఎన్ని విపత్తులు వచ్చినా వాటిని సవాల్‌గా తీసుకుని కూటమి ప్రభు త్వం ముందుకు వెళుతుంది. కూటమి ప్రభుత్వంలో ప్రతి కుటుంబానికి మేలు జరుగుతుం ది. దీన్ని విస్తృతంగా ప్రచారం చేయాల్సిన బాధ్యత ఎమ్మెల్యేలు, కిందిస్థాయి నాయకుల దేనని..అందుకు వారు బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు.

---

# ఆర్టీజీఎస్ సీఈఓగా బాధ్యతలు స్వీకరించిన దినేష్ కుమార్



అమరావతి(చైతన్యరథం): రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ (ఆర్టీజీఎస్) సీఈఓ.గా ఐఏఎస్ అధికారి కె.దినేష్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు. బుధవారం సచివాలయంలోని ఆర్టీజీఎస్ కమాండ్ కంట్రోల్ కేంద్రంలో ఆయన బాధ్యతలు చేపట్టి ఆర్టీజీఎస్ పనితీరును సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయాలకు అనుగుణంగా సేవలు అందించడంలో ఆర్టీజీఎస్ సిబ్బంది పనిచేయాలని తెలిపారు.

సాంకేతికతను అందిపుచ్చుకుంటూ, పరిష్కార వేదికకు అందిన ఫిర్యాదులను సత్వరం పరి ష్కారమయ్యేలా చూడాలని సూచించారు. ఆర్టీజీఎస్ నుంచి ప్రభుత్వం ఆశిస్తున్న స్థాయిలో అత్యుత్తమ సేవలు అందించాలని సూచించారు. ఏపీ ఫైబర్ నెట్ (ఏపీఎస్ ఎఫ్ ఎల్) ఎండీగా ఉన్న దినేష్ కుమార్‌కు ఆర్టీజీఎస్ సీఈఓగా అదనపు బాధ్యతలు అప్పగిస్తూ మంగళవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే.

---

# జనసేనలోకి బొత్స సోదరుడు?

## నెల్లిమర్ల ఎమ్మెల్యేతో భేటీ

నెల్లిమర్ల: విజయనగరం జిల్లా నెల్లిమర్లలో వైసీపీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. శాసన మండలిలో ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ సోదరుడు లక్ష్మణరావు వైసీపీని వీడి జనసేనలో చేరనున్నారు. 2024 ఎన్నికల వరకు బొత్స సత్యనారాయణ కుటుంబం అధి పత్యంలో ఉన్న నెల్లిమర్ల నియోజక వర్గంలో ఇది వైసీపీకి, బొత్సకు ఊహిం చని షాక్ గానే భావించాలి. బొత్స సత్యనారాయణ ఏ పార్టీలో ఉన్నా ఆ కుటుంబానికి తగిన ప్రాధాన్యత ఉండేది. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో సైతం బొత్స సత్యనారాయణ చీపురుపల్లి నుంచి అసెంబ్లీకి పోటీ చేయగా, ఆయన భార్యకు విశాఖ ఎంపీ టికెట్ ఇప్పించు కున్నారు. ఆయన ఇద్దరు సోదరులతో పాటు మేనల్లుడికి కూడా అసెంబ్లీ టికెట్లు దక్కించుకోగలిగారు.ఐదుగురిలో ఎవరూ గెలుపొందలేదు. దీంతో విజయనగరం జిల్లాలో బొత్స సత్యనారాయణ అధిపత్యా నికి గండి పడింది. బొత్స కుటుంబానికి ఉత్తరాంధ్ర రాజకీయాల్లో ప్రత్యేక స్థానం ఉంది. మొదటి నుంచి కుటుంబం మొత్తం ఒకే మాట మీద ఉంటుంది. కుటుంబ సభ్యు లందరికీ రాజకీయ, వ్యాపార అవకాశా లు ఇప్పించడంలో బొత్స సత్యనారాయణ ముందు వరుసలో ఉండేవారు. అయిన ప్పటికీ లక్ష్మణరావు జనసేనలో చేరాలని నిర్ణయం తీసుకోవ డం రాజకీయవర్గాల్లో తీవ్ర చర్చనీయాం శమవుతోంది. తాజాగా లక్ష్మణరావు బుధవారం నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం మాధవిని కలిశారు. జనసేనలో చేరేందు కు ఆయన ముహూర్తం ఖరారు చేసు కున్నట్లు తెలుస్తోంది. త్వరలోనే పవన్ కళ్యాణ్ సమక్షంలో బొత్స లక్ష్మణరావు జనసేనలో చేరనున్నారు.



చైతన్యరథం

# ఈ అంశాలపైనా ప్రధానికి లేఖ రాసే దమ్ముందా?

రాష్ట్రంలో జగన్‌రెడ్డి ప్రతిపక్ష, అధికార పక్షంలో ఉన్నప్పుడు జరిగిన కొన్ని ఘటనలను ప్రజలు ఎప్పటికీ మరచిపోలేరు. వాటిపై నమోదైన కేసుల్లో విచారణలు కోర్టుల్లో ఏళ్ల తరబడి అడుగు ముందుకుపడని పరిస్థితి. అటువంటి వాటిల్లో జగన్‌రెడ్డిపై కేసుల అంశం ఒకటి. ఆయన ప్రధాన నిందితుడిగా ఉన్న అవినీతి కేసులకు సంబంధించి కోర్టుల్లో విచారణలు, కేసుల్లో దర్యాప్తులు ఎన్నో ఏళ్లుగా నత్తనడకన సాగుతున్నాయి. తిరుమల కల్తీ నెయ్యి విషయంలో తప్పులను కప్పిపుచ్చుకుంటూ ఆ నెపాన్ని అధికార పక్షంపై తోసేందుకు వక్రభాష్యాలు చెబుతూ ప్రధాని మోదీకి లేఖ రాసినట్టు చెబుతున్న ఆయన..తనపై ఉన్న అవినీతి కేసుల్లోనూ అమాయకుడినని, తనను అక్రమంగా కేసుల్లో ఇరికించారని, సీబీఐ విచారణను పారదర్శకంగా చేయించాలని లేఖ రాసే దమ్ముందా? అంటే జవాబు ఉండదు. కల్తీ లడ్డూ పాపం జగన్‌రెడ్డిదే అంటే చాలు...ఆయన ప్రమేయం లేని, ఆయన చేతులతో రాయని లేఖను వైసీపీ పేటీఎం బ్యాచ్ మీడియాకు వదులుతుంది. ఎంత సుద్దపూస కాకపోతే సీబీఐ విచారణ కోరతాడు? అని రాష్ట్ర ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తుంది. అయినా ఆ ప్రచారాలను ప్రజలు నమ్మని పరిస్థితి. శ్రీవారి నెయ్యి కల్తీ విషయాన్ని నిగ్గు తేల్చేందుకు సీబీఐ విచారణ చేయించాలని ప్రధానికి లేఖ రాసిన విషయం నిజమైతే ఈ కింది కేసుల్లోనూ ప్రధానికి లేఖ రాసి తన నిజాయితీని నిరూపించుకునే దమ్ముందా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.



### వివేకా హత్య కేసు

సొంత చిన్నాన్న వివేకానందరెడ్డి 2019 మార్చి 15న అత్యంత దారుణంగా హత్యకు గురయ్యాడు. ఈ హత్యకు సంబంధించిన నిందితులు ఎవరు అన్న ప్రశ్న తలెత్తితే అందరి వేళ్లూ తాడేపల్లి ప్యాలెస్ వైపే చూపిస్తాయి. జగన్‌రెడ్డి, భారతీరెడ్డి, అవినాష్‌రెడ్డి, జగన్ అను చరులు ఎవరైతే నేడు బెయిల్ కోసం కోర్టుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారో, ఎవరైతే నేడు దొంగ సాకులు చెప్పి బెయిల్‌పై బయట ఉన్నారో వారి చుట్టూనే తిరుగుతుంది. జగన్మోహన్‌రెడ్డి ప్రతిపక్షంలో ఉన్న సమయంలో సీబీఐ విచారణ కోరి..అధికారంలోకి వచ్చాక ప్లేటు ఫిరాయించి సీబీఐ విచారణ నిలిపేసి కేసును నేటికీ తేలకుండా చేశాడనే విషయం సుస్పష్టం. తిరుమల కల్తీ నెయ్యి ఘటనలో సంబంధం లేదంటున్న జగన్‌రెడ్డికి వివేకా హత్య కేసులో తనకు లేదా తాడేపల్లి ప్యాలెస్‌కు, తన అనుచరులకు, కుటుంబసభ్యులకు ఎవరికీ సంబంధం లేదని, దీనిపై వెంటనే సీబీఐ విచారణ చేయించి యుద్ధప్రాతిపదికన నిందితులు ఎవరో తేల్చి కఠినంగా శిక్షించాలని ప్రధాని మోదీకి లేఖ రాసే దమ్ముందా?

### కోడికత్తి డ్రామా

జగన్‌రెడ్డి ప్రతిపక్షంలో ఉన్న సమయంలో ప్రజాసంకల్పయాత్ర పేరుతో పాదయాత్ర నిర్వహించిన విషయం గుర్తుండే ఉంటుంది. అప్పట్లో విశాఖ ఎయిర్‌పోర్టులో జనిపల్లి శ్రీనివాసరావు(కోడికత్తి శ్రీను) ఉద్దేశపూర్వకంగా టీడీపీ ప్రలోభాలతో జగన్‌పై కోడికత్తితో దాడి చేశాడని వైసీపీ నాయకులు, కార్యకర్తలు అరిచి గగ్గోలు పెట్టారు. ఇదే కోడికత్తి కేసులో తనకు అన్యాయం జరిగిందని భావిస్తే.. ఉద్దేశపూర్వకంగా చంపాలని ప్రయత్నం చేశాడు అని భావిస్తే కోర్టుకు రావాలని ఎన్ఐఏ కోరితే జగన్ వెళ్లలేదు. కోడికత్తి శ్రీనును ఐదేళ్ల పాటు బెయిల్ రాకుండా రాజమండ్రి జైలులో మగ్గబెట్టి హింసించారు. ఈ కేసు వెనుక రాజకీయ కోణం, స్వార్థం అనే అంశాలు లేవని, తనకు..తన పార్టీ నేతలకు దాడితో ఎలాంటి సంబంధం లేదని..సీబీఐ విచారణ చేయించి కుట్ర చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని ప్రధానికి లేఖ రాసే దమ్ముందా?

### ప్రకాశం బ్యారేజీని కూల్చే కుట్ర

రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 42 సెంటీమీటర్ల వర్షపాతం ఈ ఏడాది నమో దైంది. రాష్ట్రమంతా భారీ వర్షాలకు చిగురుటాకులా వణికిపోయింది. విజయవాడ నగరం ఊహించని విధంగా బుడమేరు ముంపునకు గురై జలదిగ్బంధంలో చిక్కుకుని అల్లాడిపో యింది. బుడమేరు ఆధునీకరణకు సంబంధించి చిన్న పని కూడా తన ఐదేళ్ల పాలనలో చేయని జగన్‌రెడ్డి వైఫల్యం కారణంగానే విజయవాడ గండ్లు పడి వరదలకు మునిగిపో యిన పరిస్థితి. రాష్ట్రమంతా జగన్‌రెడ్డి వైఫల్యాలను ఎండగడుతున్న వేళ విజయవాడ ప్రకాశం బ్యారేజీని బోట్లతో కూలదోసి వరద నష్టాన్ని మరింత పెంచి లక్షలాది మంది ప్రజలను చంపేసి ఆ నెపాన్ని కూటమిపై నెట్టే ఓ పెద్దకుట్రకు తెరలేపడం తెలిసి బెజవాడ ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. దాదాపు 50 టన్నుల బరువున్న భారీ బోట్లు 4 ప్రకాశం బ్యారేజీని అమాంతం ఢీకొట్టాయి. దీంతో బ్యారేజీ కౌంటర్ వెయిట్ దిమ్మెలు విరిగిపోయా యి. జగన్మోహన్‌రెడ్డి, వైసీపీ నాయకులు తలశిల రఘురాం, నందిగం సురేష్, కొంత మం ది వైసీపీ కార్యకర్తలు కుట్రపూరితంగా ఈ దారుణానికి పాల్పడ్డారన్నది వాస్తవం. లక్షలాది మంది ప్రాణాలు గాల్లో కలిసిపోయేలా చేసిన ఈ భారీ కుట్ర వెనుక జగన్ హస్తం ఉందన్న ఆరోపణల నేపథ్యంలో ఈ ఘటనపై సీబీఐ విచారణ చేయించి కుట్రకు పాల్పడిన వారిని తేల్చి కఠినంగా శిక్షించాలని కోరే దమ్ము జగన్‌రెడ్డికి ఉందా?

### గులకరాయి డ్రామా

రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికలు వస్తే చాలు జగన్‌రెడ్డి లేదా తన కుటుంబంలో ఎవరో ఒకరికి ఏదో ఒకటి జరగడం ఆనవాయితీ. ఈ ఎన్నికలకు ముందు విజయవాడ సింగ్‌నగర్ ప్రాంతంలో జగన్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న సమయంలో ఓ చిన్న గులకరాయితో ఎవరో ఆయనపై దాడి చేశారని గులకరాయి డ్రామాకు తెరలేపింది. ఒక కన్నుకు దెబ్బ తగిలితే మరో కన్నుకు కట్టుకున్న ఆస్కార్ లెవల్ నటుడు వైసీపీ మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్..టీడీపీ వాళ్లే కుట్రపూరితంగా జగన్‌రెడ్డిపై గులకరాయితో దాడి చేయించారని వైసీపీ నేతలు అప్పటి ప్రతిపక్ష పార్టీపై సానుభూతి డ్రామాకు తెరలేపడం అందరూ గమనించారు. సానుభూతి కోసం కుట్రపూరితంగా ఆయనపై ఆయనే దాడి చేయించుకున్నాడని టీడీపీ ఆరోపించింది. ఆ తర్వాత వైసీపీ నుంచి, జగన్ నుంచి ఎలాంటి స్పందనా లేదు. నిజంగా గులకరాయి వ్యవహారం వెనుక జగన్ హస్తం, వైసీపీ నేతల హస్తం లేదు అని గట్టిగా నమ్మితే గులకరాయి విషయంపై తక్షణమే సీబీఐ విచారణ చేయించి కుట్రదారులు, నిందితులను కఠినంగా శిక్షించాలని కోరే దమ్ము జగన్‌కు ఉందా?

### సీబీఐ విచారణ కోరితే దోషులు ఎవరో తేలుతుంది

తనపై ఆరోపణలు వచ్చినప్పుడు సీబీఐ విచారణలు కోరడం, తాను దోషినని తేలే సమయానికి విచారణలు వద్దు అని అడ్డం తిరగడం జగన్‌రెడ్డికి అలవాటే. ఇలాంటి వ్యక్తి ప్రధానికి లేఖ రాసినంత మాత్రాన తప్పు చేయలేదని రాష్ట్ర ప్రజలు నమ్ముతారనుకోవడం పొరపాటు. ఒకవేళ తాను నిజాయితీపరుడనే నమ్మకం ఉంటే పైన పేర్కొన్న కేసుల్లో తక్షణ మే సీబీఐ విచారణ కోరుతూ ప్రధాని మోదీకి లేఖ రాస్తే ప్రజలకు వాస్తవాలు బోధపడతా యి. కుట్రదారుడు ఎవరు? హంతకుడు ఎవరు? దోపిడీదారు ఎవరు? హంతకులను కాపాడే దుర్మార్గుడు ఎవరు? అధికారాన్ని దుర్వినియోగం చేసింది ఎవరు? కోర్టులకు వెళ్ల కుండా కేసుల నుంచి తప్పించుకు తిరిగే వ్యక్తి ఎవరు? అన్న విషయాలపై రాష్ట్ర ప్రజలకు ఓ అవగాహన వస్తుంది. దోషులు ఎవరో, నిర్దోషులు ఎవరో తేలిపోతుంది. మరి జగన్ రెడ్డి సచ్ఛీలుడు అయితే ప్రధాని మోదీకి ఆయా కేసుల్లో సీబీఐ విచారణ కోరేందుకు సిద్ధమా?

**- మునీంద్ర కొడాలి,**
**పొలిటికల్ అనలిస్ట్**

---

# సీఐడీ ఐజీగా వినీత్ బ్రిజ్‌లాల్

## 16 మంది ఐపీఎస్‌ల బదిలీ

అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో పెద్ద సంఖ్యలో ఐపీఎస్ అధికారులు బదిలీ ఆయ్యారు. 16 మంది ఐపీఎస్ అధికారులను బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది.



సీఐడీ ఐజీగా వినీత్ బ్రిజ్‌లాల్, ప్రొవిజన్స్ అండ్ లాజిస్టిక్స్ ఐజీగా ఎం.రవిప్రకాష్, ఇంటెలిజెన్స్ ఐజీగా రామకృష్ణ, ఇంటెలిజెన్స్ ఎస్పీగా ఫకీరప్ప, డీజీపీ కార్యాలయం డీఐజీ అడ్మిన్‌గా అమ్మిరెడ్డి, రోడ్ సేఫ్టీ అథారిటీ డీఐజీగా సీహెచ్ విజయారావు, శాంతిభద్రతల ఏఐజీగా సిద్ధార్థ్ కౌశల్, విశాఖ శాంతిభద్రతల డీసీపీగా మేరీ ప్రశాంతి, అనకాపల్లి ఎస్పీగా తుహిన్ సిన్హా, పీటీవో ఎస్పీగా కేఎస్ఎస్ వీ సుబ్బారెడ్డి, ఎన్టీఆర్ కమిషనరేట్లో క్రైమ్ డీసీపీగా తిరుమలేశ్వర్ రెడ్డి, ఏపీఎస్పీ-3 బెటాలియన్ కమాండెంట్‌గా దీపిక, ఒంగోలు పోలీస్ ట్రైనింగ్ కళాశాల ప్రిన్సిపాల్‌గా జి.రాధిక, ఇంటెలిజెన్స్ సెక్యూరిటీ వింగ్ ఎస్పీగా ఆరిఫ్ హాఫీజ్‌ను బదిలీ చేసిన ప్రభుత్వం, పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో రిపోర్టు చేయాలని బాపూజీ అట్టాడ, శ్రీనివాసరావుకు ఆదేశాలు జారీ చేసింది.

---

# మార్క్‌ఫెడ్ చైర్మన్‌కు కలిశెట్టి శుభాకాంక్షలు



నెల్లిమర్ల(చైతన్యరథం): మార్క్ ఫెడ్ చైర్మన్‌గా నియమితులైన నెల్లిమర్ల నియోజకవర్గం టీడీపీ ఇన్‌చార్జి కర్రోతు బంగార్రాజును విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. నామినేటెడ్ పదవులలో సామాన్య కార్యకర్తలకు, యువతకు పెద్దపీట వేసిందని కలిశెట్టి ఈ సందర్భంగా పేర్కొన్నారు. సామాన్య కార్యకర్తలకు, పార్టీకి విశేషమైన సేవలందించిన వారికి పదవులు దక్కడం పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహం నింపిందని తెలిపారు.కూటమి ప్రభుత్వం యువతకు ఇస్తున్న ప్రాధాన్యతపై ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్‌కు ధన్యవాదాలు తెలిపారు. క్షేత్రస్థాయిలో కష్టపడి పనిచేసిన క్లస్టర్, యూనిట్ ఇన్‌చార్జులకు ఈ జాబితాలో అవకాశం కల్పించటం చంద్రబాబుకే సాధ్యమని ప్రశంసించారు. ఈ జాబితాలో చోటు సంపాదించిన ప్రతిఒక్కరికీ శుభాకాంక్షలు తెలిపారు.

---

# చంద్రబాబును కలిసిన రవినాయుడు

## శాప్ చైర్మన్ పదవికి ఎంపికపై కృతజ్ఞతలు



అమరావతి(చైతన్యరథం): రాష్ట్ర క్రీడా ప్రాధికారత సంస్థ(శాప్) చైర్మన్‌గా నియమితులైన అనిమిని రవినాయుడు బుధవారం సచివాలయం మొదటి బ్లాకులో ముఖ్యమంత్రి చంద్రబా బును మర్యాదపూర్వకంగా కలిశారు. తనకు శాప్ చైర్మన్ పదవిని కేటాయించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వంలో విద్యార్థులు, యువత క్రీడలకు దూరమయ్యారని, క్రీడా రంగాన్ని గాడిలో పెట్టేందుకు బాధ్యతగా పనిచేయాలని చంద్రబా బు సూచించారు. క్రీడారంగానికి పూర్వవైభవం తెచ్చేందుకు శాయశక్తులా పనిచేస్తానని రవినాయుడు తెలిపారు. క్రీడల్లో ఏపీని నెంబర్‌వన్ స్థానంలో నిలిపేందుకు శక్తివంచన లేకుండా పనిచేస్తానని వివరించారు.

# రామలింగేశ్వర ఆలయ ఈవో, సిబ్బంది నిర్వాకం

- గుడి శిథిలాల కింద విలువైన వస్తువులు పంచుకున్నారు
- చర్యలు తీసుకోవాలని టీడీపీ కేంద్ర కార్యాలయంలో వినతి
- కొడాలి అనుచరులు స్థలాన్ని కబ్జా చేసి ఇంటిపై దాడి చేశారు
- రూ.14 లక్షలు తీసుకుని ఇన్‌చార్జ్ తహసీల్దారు మోసగించింది
- రీ సర్వే పేరుతో పక్కనోళ్ల పేరుపై తమ భూములెక్కించారు
- ప్రజా వినతుల కార్యక్రమానికి ఫిర్యాదుల వెల్లువ



మంగళగిరి(చైతన్యరథం): టీడీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పల్నాడు జిల్లా బెల్లం కొండ మండలం మన్నె సుల్తాన్‌పాలెంకు చెందిన అక్కల సుబ్బారెడ్డి, గ్రామ ప్రజలు సమస్యను వివరించారు. గ్రామంలో రామలింగేశ్వరస్వామి దేవస్థానం పునర్నిర్మాణం కోసమని పాత గుడిని తొలగించారు. ఆ శిథిలాల కింద విలువైన వస్తువులు బయటపడ్డాయి. కార్య నిర్వహణాధికారి రామకోటిరెడ్డి, డీఈవో సత్య నారాయణరెడ్డి, గుమస్తా జాలయ్య, అక్కల మధు సూదన్‌రెడ్డి ఈ విషయాన్ని దాచిపెట్టి గ్రామస్తులను మభ్యపెడుతూ దొరికిన వస్తువులను గుట్టుచప్పుడు కాకుండా పంచుకున్నారు. అధికారులు స్పందించి దీనిపై విచారించి చర్యలు తీసుకునేలా చూడాలని ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన నేతలు విచారించి చర్యలు తీసుకుం టామని హామీ ఇచ్చారు. అర్జీల స్వీకరణ కార్యక్రమంలో ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ, మాజీ శాసనమండలి చైర్మన్ ఎం.ఎ.షరీఫ్, కొమ్మాలపాటి శ్రీధర్, స్టేట్ మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు మౌలానా ముస్తాక్ అహ్మద్ పాల్గొన్నారు.

– కొడాలి నాని, శశిభూషణ్ అనుచరులైన అదబాల అప్పారావు కుమారులు తన స్థలానికి దొంగ రిజిస్ట్రేషన్ చేయించి అక్రమంగా తన స్థలంలోకి ప్రవేశించి చెట్లను ధ్వంసం చేసి ఇటుకరాళ్లను, 25 ట్రక్కుల మట్టిని దోచుకెళ్లారని కృష్ణా జిల్లా గుడివాడకు చెందిన గుర్రాలు సుబ్బారావు ఫిర్యాదు చేశాడు. అడ్డుకోబోయిన తన భార్య, బిడ్డలను హింసించారని.. తనకు ఆ స్థలం ఒక్కటే ఆస్తి అని.. న్యాయం చేసి ఆదుకోవాలని వినతి పత్రం ఇచ్చారు.

– గతంలో ఇన్‌చార్జ్ తహసీల్దారుగా ఉన్న పిల్లి సునీత రూ.14లక్షలు డబ్బులు తీసుకుని నకిలీ పాసు పుస్తకాలు ఇచ్చి మోసం చేశారని న్యాయం చేయాలని పల్నాడు జిల్లా మన్నె సుల్తాన్‌పాలెం బాధితులు అభ్యర్థించారు. ఫారెస్ట్ ల్యాండ్‌కు డీ పట్టాలు ఇచ్చి 23 కుటుంబాలను అన్యాయం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు.

– గత ప్రభుత్వం చేపట్టిన రీ సర్వేలో తన పేరున ఉన్న భూమిని మరొకరి పేరుపైకి మార్చి వారికి అధికారులు పాసుపుస్తకాలు ఇచ్చారని దాన్ని రద్దు చేసి తన భూమిని తన పేరుపైనే ఉండేలా చర్యలు తీసుకోవాలని గుంటూరు జిల్లా మేడికొండూరు మండలం సిరిపురం గ్రామానికి చెందిన కడియాల సాంబశివరావు వినతి పత్రం ఇచ్చారు.

– తాము డిగ్రీలు పూర్తి చేసి ఎటువంటి ఉద్యోగం లేక ఇబ్బంది పడుతున్నామని తమకు ఉద్యోగ అవకాశం కల్పించి ఆదుకోవాలని గుంటూరుకు చెందిన బూర్లె లలిత, బూర్లె గాయత్రి అభ్యర్థించారు.

– గత ప్రభుత్వంలో వైసీపీ నేతలు సిద్దారెడ్డి, అప్పటి ఎమ్మెల్యే అనుచరులు, ఎమ్మెల్యే తమపై కక్షగట్టి అక్రమ కేసులుపెట్టి ఇబ్బంది పెట్టారని కదిరికి చెందిన గూడూరు సౌభాగ్యవతి ఆవేదన వ్యక్తం చేసింది. నేడు తాము కొనుగోలుచేసి రిజిస్ట్రేషన్‌చేయించుకున్న పొలంలో రేకుల షెడ్డు వేసుకుంటే దానిని ధ్వంసం చేసి ఎమ్మెల్యే అనుచరులు అరక సామగ్రి దోచుకెళ్లి తీవ్ర నష్టం కలిగించారని న్యాయంచేసి ఆదుకోవాలని కోరింది.

– వీరితో పాటు పలువురు ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నామని వైద్యం నిమిత్తం ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని అర్జీలు ఇచ్చి వేడుకున్నారు. అలాగే కిందిస్థాయిలో అధికారులు ప్రజా సమస్యలను పట్టించుకోవడం లేదని.. అటువంటి వారి వల్ల ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందని పలువురు కార్యకర్తలు వివరించారు.







## రాములవారి రథానికి నిప్పు పెట్టింది వైసీపీ కార్యకర్త

### - నిందితుడు ఈశ్వర్ రెడ్డి అరెస్ట్

అనంతపురం: రాములవారి ఆలయ రథానికి నిప్పు పెట్టిన ఘటనలో నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ కేసును 24 గంటల్లో ఛేదించామని అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్ తెలిపారు. ఈశ్వర్ రెడ్డి అనే వ్యక్తి రథానికి నిప్పు పెట్టినట్లు గుర్తించామన్నారు. అనంతపురంలో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో కేసు వివరాలను ఆయన వెల్లడించారు.

ఈనెల 23 రాత్రి ఆలయ రథానికి నిప్పు పెట్టారు. గ్రామస్థుల ఫిర్యాదు మేరకు 24 గంటల్లో కేసును ఛేదించాం. ఎర్రిస్వామిరెడ్డి సోదరులు రూ.20లక్షలు వెచ్చించి 2022లో రథం చేయించారు. దీనికోసం గ్రామస్థుల నుంచి ఎలాంటి విరాళాలు సేకరించలేదు. ఈ విషయంలో అన్నదమ్ముల మధ్య వివాదం నడుస్తోంది. ఈ క్రమంలో జరిగిన గొడవతో రథానికి ఎర్రిస్వామిరెడ్డి కుమారుడు ఈశ్వర్‌రెడ్డి నిప్పుపెట్టాడు.

అర్ధరాత్రి పెట్రోల్ పోసి నిప్పు పెట్టినట్లు విచారణలో అంగీకరించాడు. అతడు వైసీపీ కార్యకర్త. రథానికి నిప్పు అంశంలో మరెవ్వరైనా ఉన్నారా.. అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నామన్నారు. ఈశ్వర్‌రెడ్డిని అరెస్ట్ చేశామని ఎస్పీ తెలిపారు.

అనంతపురం జిల్లా కణేకల్లు మండలం హనకనహాళ్ లోని ఆలయ రథానికి సోమవారం అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు నిప్పంటించడం కలకలం రేపింది. షెడ్డులో మంటలు, పొగ వ్యాపించడంతో స్థానికులు అప్రమత్తమై మంటలు ఆర్పివేశారు. అప్పటికే రథం కొంతమేర కాలిపోయింది. తిరుమల లడ్డూ ప్రసాదం వివాదం నేపథ్యంలో ఈ ఘటనను ముఖ్యమంత్రి చంద్రబాబు సీరియస్‌గా తీసుకున్నారు. సమగ్రంగా దర్యాప్తు చేయాలని పోలీసు ఉన్నతాధికారులను ఆదేశించారు. ఘటనా స్థలాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, ఎస్పీ జగదీష్ పరిశీలించి వివరాలు ఆరా తీశారు. కులం, మతం, గొడవలకు సంబంధించి జరిగిన ఘటన కాదని తేల్చారు.

## 1నుంచి ఇన్స్యూరెన్స్ అదాలత్

- బీమా క్లెయిముల పరిష్కారానికి ఉచిత న్యాయసేవ
- వరద బాధితుల కోసం వారంపాటు నిర్వహణ
- రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ మెంబర్ సెక్రటరీ బబిత



అమరావతి (చైతన్య రథం): విజయవాడ వరద ప్రభావిత ప్రాంతాల్లో దెబ్బతిన్న మోటారు వాహనాల బీమా క్లెయిముల సత్వర పరిష్కారానికి అక్టోబరు 1నుంచి 7వరకు విజయవాడలో ఇన్స్యూరెన్స్ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ మెంబర్ సెక్రటరీ (డిస్ట్రిక్టు అండ్ సెషన్స్ జడ్జి) ఎమ్ బబిత వెల్లడించారు. మోటారు వాహనాలు దెబ్బతిన్న వరద బాధితులు అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఈ మేర కు బుధవారం రాష్ట్ర సచివాలయం సమీపంలోని రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయంలో బీమా కంపెనీలు, ఆటోమొబైల్ స్పేర్ పార్టుల షాపులు, ఆటో డ్రైవర్ల అసోషియేషన్ ప్రతినిధులతో బబిత సమావేశమయ్యారు. మోటారు వాహనాల బీమా క్లెయిముల సత్వర పరి ష్కారంలో ఎదురవుతున్న సమస్యలు, పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలపై చర్చించారు. ఈ సందర్భంగా బబిత మాట్లాడుతూ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి, రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ప్యాట్రన్ ఇన్ చీఫ్ జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్, కార్యనిర్వాహక అధ్యక్షులు, న్యాయమూర్తి జస్టిస్ జి నరేందర్ ఆదేశాలమేరకు ఇన్స్యూరెన్స్ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్టు చెప్పారు.

వరదల సమయంలో రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ తరఫున తామూ ముంపు ప్రాంతాల్లో పర్యటించి పునరావాస కేంద్రాల్లో సహాయక చర్యలను పరిశీలించామన్నారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో జాతీయ న్యాయ సేవాధికార సంస్థ సూచించిన అనేక న్యాయ సేవలు అందించటానికి తమ సంస్థ కృషి చేస్తుందని బబిత వివరించారు. అలాంటి సేవలలో భాగంగానే మోటారు వాహనాల బీమా క్లెయిముల సత్వర పరిష్కారానికి న్యాయస్థాన సముదాయాలలో అదాలత్ నిర్వహిస్తున్నట్టు తెలిపారు.

ఈలోపు మోటారు వాహనాల బీమా క్లెయిముకు సంబంధించి వచ్చిన దరఖాస్తులన్నింటినీ సానుకూలంగా పరిశీలిస్తూ.. బాధితులకు సాధ్యమైనంత మేలు జరిగేలా చర్యలు తీసుకోవాలని బీమా కంపెనీల ప్రతినిధులను కోరారు. అదేవిధంగా వాహన మరమ్మతుల విషయంలో ఆటోమొబైల్ బాడీ షాప్స్ ప్రతినిధుల సైతం సానుకూలంగా స్పందించాలని పిలుపునిచ్చారు. క్లెయిములు, వాహన మరమ్మతుల విషయంలో సమస్యలుంటే.. పరిష్కారానికై జాతీయ టోల్ ఫ్రీ నెంబరు 15100కు ఫోన్ చేసి ఉచిత న్యాయ సేవలు పొందవచ్చన్నారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ అఫీషియల్ వెబ్‌సైట్లో సంబంధిత బాధితులు ఫిర్యాదులను నమోదు చేసుకోవచ్చన్నారు.

భారత రాజ్యాంగం ఆర్టికల్ 39–ఎ ప్రకారం ఉచితంగా న్యాయసేవ అందిస్తామని బబిత వెల్లడించారు. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఉప కార్యదర్శి డాక్టర్ హెచ్ అమర లింగేశ్వరరావు మాట్లాడుతూ బీమా క్లెయిముల పరిష్కారానికి అదాలత్ చక్కని వేదిక అని, వరద బాధితులంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విజయవాడ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ కె.వెంకటేశ్వరరావు, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ సహాయ కార్యదర్శి యన్ జేజేశ్వరరావు, బీమా కంపెనీలు, ఆటోమొబైల్ బాడీ షాప్స్, ఆటో డ్రైవర్ల అసోషియేషన్ ప్రతినిధులు సమావేశంలో పాల్గొన్నారు.

# విపత్తుల్లో చందన్న సాయం

# దేశానికే ఆదర్శం



విజయవాడ నగర ప్రజలు వరద ముంపు నుంచి ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నారు. బుడమేరుకు గండ్లు పడి నగరాన్ని వరద ముంచెత్తి అతలాకుతలం చేసింది. సీఎం చంద్రబాబు రేయింబవళ్లు అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి సహాయక చర్యలు ముమ్మరం చేయడంతో వేగంగా సాధారణ స్థితికి చేరుకోగలిగారు. అంతేకాకుండా దేశ చరిత్రలోనే వరద బాధితులకు భారీగా వరద సాయం ప్రకటించి ఆదర్శంగా నిలిచారు. రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు, వరదలతో మొత్తం రూ.7,600 కోట్ల నష్టం వాటిల్లింది. దాదాపు 4 లక్షల మందికి ప్రభుత్వం ఆర్థిక సాయం ప్రకటించగా విజయవాడ పరిధిలో లక్షన్నర మంది బాధితులకు వరద సాయం అందించనుంది. నష్టపరిహారం కింద దాదాపు రూ.602 కోట్లను ప్రభుత్వం పంపిణీ చేస్తోంది. ఇళ్లు, దుకాణాలు, తోపుడు బళ్లు, వ్యాపారాలు, చిన్న తరహా పరిశ్రమలు, వాహనాలు, పంటలు, పశువులకు ఆర్థిక సాయం అందిస్తున్నారు.డీబీటీ కింద బాధితుల బ్యాంకు ఖాతాలకు నేరుగా జమ చేస్తున్నారు. ఎన్డీఆర్ఎఫ్ మార్గదర్శకాలకు ప్రభుత్వం మించి ఆర్థిక సాయం అందిస్తుండటం విశేషం. ముంపు ప్రాంతాల్లో రూ.180 కోట్ల మేర బ్యాంకు రుణాల రీ షెడ్యూల్‌కు చర్యలు తీసుకున్నారు. ఎవరికి సాయం అందకపోయినా నిబంధనల మేరకు ఆర్థిక సాయం ఇవ్వాలని సీఎం ఆదేశించారు. వరదల్లో గ్రౌండ్ ఫ్లోర్ మునిగిన వారికి రూ.25 వేలు నగదు సాయం, మొదటి, ఆపై అంతస్తుల్లో ఉండే వారికి రూ.10 వేలు అందజేస్తున్నారు. దుకాణాలు ధ్వంసమైన వారికి రూ.25 వేలు, పంటలకు హెక్టార్‌కు రూ.25 వేల చొప్పున పరిహారం ఇస్తున్నారు. 13 వేల మంది అదనంగా దరఖాస్తులు చేసుకోగా వారిలో అర్హులకు సాయం అందిస్తామని ప్రకటించారు.

### విపత్తుల్లో ఎలా స్పందించాలో చేసి చూపించారు

విపత్తులు వచ్చినప్పుడు ప్రభుత్వం ఎలా స్పందించాలో చంద్రబాబు చేసి చూపించారు. ప్రజల్లో మనో ధైర్యాన్ని నింపారు. ఎక్కడా వినియోగించని అధునాతన డ్రోన్లను రంగంలోకి దింపారు. ఫైర్ ఇంజన్లను రప్పించడం, 780 ప్రొక్లెయినర్లను ఉపయోగించడంతో పాటు సహాయక చర్యల్లో కొన్ని వేలమంది పాల్గొనేలా చేశారు. వరద సహాయక చర్యల్లో భాగంగా అగ్గిపెట్టెలు 2,30,000, కొవ్వొత్తులు 3.50లక్షలు, వాటర్ బాటిల్స్ ఒక కోటి 14లక్షలు, పాల ప్యాకెట్లు 37లక్షలు, బిస్కెట్ ప్యాకెట్లు 47 లక్షలు, కోడి గుడ్లు 5 లక్షలు అందించగలిగారు. పదిరోజుల్లోనే కోటి 15 లక్షల ఫుడ్ ప్యాకెట్లు అందజేశారు. 5 వేల క్వింటాళ్ల కూరగాయలు, సివిల్ సప్లయీస్ కూడా 2.45 లక్షల మందికి నిత్యావసరాలు పంపిణీ చేశారు. ఫైర్ సిబ్బంది దాదాపు 75 వేల ఇళ్లను క్లీన్ చేశారు. 3,330 కిలోమీటర్ల రోడ్లను శుభ్రం చేశారు. శానిటేషన్ పనులు చేయించి 20 వేల మెట్రిక్ టన్నుల చెత్తను తొలగించారు. 2.50 లక్షల కరెంట్ కనెక్షన్లు తక్కువ సమయంలో పునరుద్ధరించి వరద బాధితుల మెప్పుపొందారు.

### వరద బాధితులపై జగన్నాటకం

అధికార మదంతో 2019-2024 మధ్య పరదాల చాటున తిరుగుతూ పాలనను గాలి కి వదిలేసిన జగన్ రెడ్డి 2024 అధికారం పోయిన తరువాత తూతూ మంత్రంగా ప్రజల మధ్యకు వస్తూ కొత్త నాటకానికి తెర తీశారు. చంద్రబాబు ముంపు ప్రాంతాల్లో పర్యటించి బాధితులకు నేనున్న అంటూ భరోసా కల్పించి ఆదుకుంటుంటే ప్రభుత్వంపై బురద జల్లడే లక్ష్యంగా విషప్రచారానికి తెరలేపాడు. వరద బాధితులను ఆదుకుందీ లేదు. తాను అధికారంలో ఉండగా అన్నమయ్య డ్యాం గేటు కొట్టుకుపోయిన ఘటనలో ఎంతోమంది నిరాశ్రయులయ్యారు. ఇప్పటికీ వారికి న్యాయం చేయలేదు. ఆయన వైఖరి చూసి వరద బాధితులే ఛీకొడుతున్న పరిస్థితి. బుడమేరు ఆధునికీకరణ పనులు చేపట్టలేదు.వాగులో ఆక్రమణలకు తెరలేపి ప్లాట్లు వేసి అమ్ముకున్నారు. దాంతో బుడమేరు కుచించుకుపోయి గండ్లు పడి విజయవాడ నగరానికి వరద పోటెత్తింది. ఈ వైఫల్యాలను కప్పిపుచ్చుకునే ప్రయత్నంలో భాగంగా కూటమి ప్రభుత్వంపై కుట్రకు తెరలేపాడు. బోట్లతో ప్రకాశం బ్యారేజీని కూల్చే ప్రయత్నం చేసి అడ్డంగా దొరికిపోయారు. ఇప్పటికీ శవ రాజకీయం చేస్తున్నారు.

### నాడు బాధితులను ఆదుకోవడంలో జగన్ వైఫల్యం

జగన్‌రెడ్డి పాలనలో గోదావరి జిల్లాల్లో వరద బాధితులు రెండు వారాలకు పైగా అవస్థలు పడ్డారు. అయినా జగన్ రెడ్డి పట్టించుకోవడంలేదు. అరకొరగా సాయం అందించి చేతులు దులుపుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన సాయం కుటుంబానికి రూ.2 వేలు మాత్రమే. జరిగిన నష్టంతో పోల్చుకుంటే ప్రభుత్వం ఇచ్చే రెండు వేలు ఏ రకంగానూ అక్కరకు రాలేదు. కొన్ని చోట్ల ఇంట్లో ఒక్కరే ఉన్నారని రూ.1000 మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకున్నారు. ఆ డబ్బూ అందరికీ అందలేదు. 2014లో హుద్‌హుద్ సమయంలో చంద్రన్న ప్రభుత్వం బాధిత కుటుంబాలకు సహేతుకమైన పరిహారం ఇచ్చారు. అదేవిధంగా తిత్లీ తుఫాన్ సమయంలో 19.10.2018న జీవో 14 ద్వారా పరిహారం మరోసారి పెంచి వరద బాధితులను ఆదుకున్నారు.

### చంద్రబాబు పిలుపుతో పోటెత్తిన విరాళాలు

చంద్రబాబు పిలుపుతో వరద బాధితులకు విరాళాలు దాతల నుంచి పోటెత్తాయి. ఇప్పటి వరకు రూ.400 కోట్లు సీఎం సహాయనిధికి వచ్చాయి. రాష్ట్ర ప్రజలంతా విరాళాల కోసం బ్రహ్మాండంగా స్పందించారు. రాష్ట్ర చరిత్రలోనే ఇది రికార్డ్. ఇంకా విరాళాలు వస్తూనే ఉన్నాయి. మేమున్నామంటూ చంద్రబాబు పిలుపునకు స్పందించి ముందుకు వస్తూనే ఉన్నారు. అది ఆయన పాలనపై ఉన్న విశ్వాసం..ఆయన మాటపై ఉన్న నమ్మకం. జగన్ రెడ్డి వరద బాధితులకు సాయం అంటూ కోటి రూపాయలు ప్రకటించాడే తప్ప నేటికీ ఇచ్చింది లేదు. ఏది పడితే అది మాట్లాడి ప్రజలను తప్పు దారి పట్టించాలనుకునే ప్రయత్నం చేసిన జగన్‌రెడ్డికి ప్రజలే శిక్ష విధించారు.

- తోట నిర్మలాజ్యోతి.
అనలిస్ట్

## సాయంలో చంద్రన్నకు, జగన్‌కు వ్యత్యాసం

| సాయం | టీడీపీ | వైసీపీ |
|---|---|---|
| హెక్టారు | రూ.25.000 | రూ. 15.000 |
| మునిగిన ఇళ్లు | రూ.25.000 | రూ.2 వేలు |
| నిత్యావసరాలు | 25 కిలోల బియ్యం, లీటర్ పామాయిల్, కిలో కందిపప్పు, ఇలా ఆరు రకాల నిత్యావసరాలు | 5 కిలోల బియ్యం, 50 గ్రాముల కందిపప్పు, 4 బంగాళాదుంపలు, 4 టమాటాలు |
| ఎంఎస్ఎంఈలకు | రూ.50 వేల నుంచి రూ.1.50 లక్షలు | పరిహారం ఇవ్వలేదు |
| చేనేత కార్మికులు | రూ.25 వేలు | రూ.10 వేలు |
| తోపుడుబండ్లు | కొత్తవి | పరిహారం లేదు |
| ద్విచక్ర వాహనాలకు | రూ.3 వేలు | పరిహారం లేదు |
| ఆటోలకు | రూ.10 వేలు | పరిహారం లేదు |
| చనిపోయిన గేదేలకు | రూ.50 వేలు | రూ.30 వేలు |
| చనిపోయిన గొర్రెలు, మేకలు | రూ.7500 | రూ.3 వేలు |
| పశువుల షెడ్లకు మరమ్మతులు | రూ.5000 | రూ.2100 |

# కొండపి ఆసుపత్రిలో మంత్రి డోలా తనిఖీలు



కొండపి(చైతన్యరథం): కొండపి ప్రభుత్వాసుపత్రిలో సాంఘిక, సంక్షేమ మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయ స్వామి, కలెక్టర్ తమీమ్ అన్సారియా బుధవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఆసుపత్రిలో అందుతున్న సౌకర్యాలు, వైద్యుల సేవలను అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలోని పలు రికార్డులు, మందులను పరిశీలించారు. పేద ప్రజలకు జబ్బు చేస్తే మొదటగా ఆశ్రయించేది ప్రభుత్వ ఆసుపత్రులనేనని, వైద్యులు నిరంతరం అందుబాటులో ఉండాలని సూచించారు. ఆసుపత్రిలో అన్ని సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. విద్య, వైద్యానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందని తెలిపారు.

### మాగుంట పార్వతమ్మ మృతి బాధాకరం

మాజీ ఎంపీ మాగుంట పార్వతమ్మ మృతి బాధాకరమన్నారు.పార్వతమ్మ ఒంగోలు ఎంపీగా నాడు జిల్లా అభివృద్ధికి ఎనలేని కృషిచేశారు. జిల్లా అభివృద్ధిలో మాగుంట కుటుంబం చెరగని ముద్రవేసింది.మాగుంట పార్వతమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.



# మౌలిక సదుపాయాల కల్పనతో ఆర్థికాభివృద్ధి

- రూ.17,605 కోట్ల పెట్టుబడితో పోర్టుల అభివృద్ధి
- గ్లోబల్ మార్కెట్‌కు గేట్ వే గా 'భోగాపురం'
- మరిన్ని కొత్త ఎయిర్ పోర్టుల నిర్మాణం
- సీఐఐ సదస్సులో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి







విశాఖపట్నం (చైతన్యరథం): భారత పరిశ్రమల సమాఖ్య (సీఐఐ) నిర్వహించిన కీలక సదస్సుతో మౌలిక వసతుల రంగంలో వృద్ధి, నూతన పెట్టుబడుల అన్వేషణకు, పెట్టుబడుల్లో భాగస్వామ్యానికి మంచి అవకాశం లభించినట్లయిందని రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక వసతుల శాఖల మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి అన్నారు. విశాఖలో భారత పరిశ్రమల సమాఖ్య (సీఐఐ) ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన మౌలిక సదుపాయాల సదస్సులో మంత్రి నారా లోకేష్‌తో పాటు మంత్రి బీ.సీ జనార్ధన్ రెడ్డి కూడా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సీఐఐ సదస్సును ఉద్దేశించి మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ జాతీయ, రాష్ట్ర స్థాయిలో మౌలిక సదుపాయాల కల్పన ఆర్థికాభివృద్ధికి వెన్నెముకగా నిలబడుతోందన్నారు. దేశంలో మౌలిక సదుపాయాల కల్పన ద్వారా 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ సాధనకు అడుగులు పడుతున్నాయి. మౌలిక సదుపాయాల రంగంలో త్వరితగతిన వృద్ధి, అంతర్జాతీయ పోటీని తట్టుకుని నిలబడి ముందుకు సాగుతూ జాతీయ లక్ష్యాలకు అనుగుణంగా రాష్ట్రంలోనూ కీలక పెట్టుబడులు సాధించేందుకు, ఒక మోడల్ స్టేట్‌గా నిలిచే దిశగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. ముఖ్యంగా ఎయిర్ పోర్టులు, రోడ్లు, విశాఖ - చెన్నై, హైదరాబాద్-బెంగళూరు, చెన్నై-బెంగళూరు పారిశ్రామిక కారిడార్లు, గ్రీన్ ఫీల్డ్ పోర్టుల అభివృద్ధితో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామన్నారు. లాజిస్టిక్స్, ఎకనామిక్ కారిడార్ వంటి రంగాల్లో ఆంధ్రప్రదేశ్‌కు గొప్ప అవకాశాలున్నాయి. రాష్ట్రంలోని 973 కి.మీ సుదీర్ఘ తీర ప్రాంతం ఇందుకు అపారమైన అవకాశాలు కల్పిస్తోంది. రూ. 17,605 కోట్ల పెట్టుబడితో రామాయపట్నం, మచిలీపట్నం, భావనపాడు, కాకినాడ గేట్ వే పోర్టులతో పాటు కొత్తగా 4గ్రీన్ ఫీల్డ్ పోర్టులను అభివృద్ధి చేస్తున్నామన్నారు. మల్టీమోడల్ లాజిస్టిక్స్‌తో కూడిన పోర్టులు, ఇంటిగ్రేటెడ్ ఎకనామిక్ కారిడార్‌లను అందుబాటులోకి తీసుకువచ్చి, లాజిస్టిక్స్ వ్యయాన్ని భారీగా తగ్గించడం ద్వారా భారతదేశం అంతర్జాతీయంగా పోటీ పడే స్థాయికి ఎదిగిందన్నారు. నేడు జీడీపీలో సుమారుగా 14శాతంగా ఉన్న మన లాజిస్టిక్స్ వ్యయాన్ని 8శాతానికి తగ్గించుకోవడం ద్వారా మనం అంతర్జాతీయ మార్కెట్‌లో పోటీ పడగలుతున్నామని మంత్రి జనార్ధన్‌రెడ్డి అన్నారు.

***గ్లోబల్ మార్కెట్‌కు గేట్ వేగా భోగాపురం***

ప్రస్తుతం దేశంలో పోర్టుల అభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ హబ్‌గా ఉందన్నారు. అదే సమయంలో ఎయిర్ పోర్టులను ప్రాంతీయ, అంతర్జాతీయంగా అనుసంధానించడంలో గణనీయమైన పురోగతి సాధించడం ద్వారా ప్రయాణికులు, కార్గో రవాణా అభివృద్ధికి కీలకం కానుందన్నారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రభుత్వానికే తలమానికమైన ప్రాజెక్టు. దీన్ని పూర్తి చేయడం ద్వారా ఉత్తరాంధ్ర ప్రాంతంలో ఎయిర్ కనెక్టివిటీతో పాటు, ప్రయాణికుల రద్దీ, కార్గో రవాణాను గణనీయంగా పెంచవచ్చని తెలియజేశారు. గ్లోబల్ మార్కెట్‌కు గేట్ వే గా భోగాపురం విమానాశ్రయం పనిచేస్తుందన్నారు.

***కొత్త విధానాల్లో పెట్టుబడులు***

ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో ఎయిర్ పోర్టులకు మౌలిక సదుపాయాలను కల్పించడం మీద దృష్టి పెట్టడంతో పాటు, అదనంగా వాటిని అప్ గ్రేడ్ చేయడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. భవిష్యత్తు ఎయిర్ ట్రాఫిక్ ను దృష్టిలో ఉంచుకుని, అంతర్జాతీయ పెట్టుబడిదారులను ఆకర్షించేందుకు కొత్త ఎయిర్ పోర్టుల నిర్మాణం చేపట్టడం ద్వారా.. రాష్ట్రంలో ప్రపంచ స్థాయి ఏవియేషన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అందుబాటులోకి తీసుకొస్తున్నామన్నారు. మౌలిక సదుపాయాల కల్పనలో నూతన పెట్టుబడులు సాధించడానికి సంబంధించి నేడు ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటున్నామని, పెట్టుబడులకు సంబంధించి సాంప్రదాయ పద్ధతులకు భిన్నంగా అనేక కొత్త విధానాల్లో పెట్టుబడులు పొందాల్సిన పరిస్థితి నేడు ఉందన్నారు. పీపీపీ వంటి వినూత్న విధానాలను ఇప్పటికే రాష్ట్రంలో పోర్టులు, ఎయిర్ పోర్టుల వంటి రంగాల్లో అమలు చేస్తున్నామని, తద్వారా కీలకమైన మౌలిక సదుపాయాల అభివృద్ధిని సులభతరం చేస్తోందన్నారు.

భవిష్యత్తులో రాష్ట్రంలో ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు కల్పించడానికి పట్టణ మౌలిక సదుపాయాలు, గృహనిర్మాణం రంగంలోనూ ప్రత్యేకంగా దృష్టిసారించాల్సిన అవసరం ఉందని మంత్రి జనార్ధన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖ ఎంపీ భరత్, ప్రముఖ పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులు, సీఐఐ ప్రతినిధులు పాల్గొన్నారు.

# పేదల అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తాం
- అర్హులందరికీ సంక్షేమ పథకాలు
- హౌసింగ్ పెండింగ్ బిల్లులు త్వరలో చెల్లిస్తాం
- మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి



ఒంగోలు(చైతన్యరథం): పేదల సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ మంత్రి డా. డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి అన్నారు. బుధవారం నాడు ప్రకాశం జిల్లా కొండపి, మర్రిపూడి మండలం అయ్యప్పరాజుపాలెంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా "ఇది మంచి ప్రభుత్వం" కరపత్రాలను, స్టిక్కర్లను మంత్రితో కలిసి స్థానిక నాయకులు, అధికారులు ప్రతి ఇంటికి అందజేశారు. కొండపి గ్రామంలో రూ.50 లక్షలతో నిర్మించనున్న సిమెంట్ రోడ్లు, కాలువల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొక్కలు నాటారు. అనంతరం నిర్వహించిన బహిరంగ సభల్లో మంత్రి మాట్లాడుతూ, 100 రోజులు పూర్తిచేసుకున్న ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తూ ఇది మంచి ప్రభుత్వం అని ప్రజల చేత అనిపించుకుంటోందన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే రాష్ట్రంలో 64 లక్షలు మంది సామాజిక పింఛన్ దారులకు లబ్ధి చేకూరేలా పెన్షన్‌ను 3 వేల రూపాయలు నుంచి 4 వేల రూపాయలకు పెంచడమే కాక, 3 నెలల బకాయిలను కలిపి 7 వేలు రూపాయలు జూలై 1వ తేదీన అందించామన్నారు. పేదల ఆకలిని తీర్చేందుకు 5 రూపాయలకే నాణ్యమైన ఆహారం అందించేలా అన్నా క్యాంటీన్లను ప్రారంభించామన్నారు. రాష్ట్రంలో 16 వేల 700 టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీని ప్రకటించారని, దీపావళి నుండి ఉచిత గ్యాస్ సిలెండర్ల పంపిణీ చేస్తామని, మహిళలకు త్వరలో ఉచిత బస్సు ప్రయాణం పథకం అమలు చేస్తామన్నారు. ప్రతి నెలా ఒకటో తారీఖునే ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నట్లు మంత్రి తెలిపారు. అలాగే స్థానిక సంస్థలకు రూ.1452 కోట్లు ఇచ్చి పంచాయతీల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఊపిరి పోసిందన్నారు. ప్రజలకు నిద్ర లేకుండా చేసిన "ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్"ను రద్దు చేసి ప్రజల ఆస్తులకు భద్రత కల్పించారని మంత్రి గుర్తుచేశారు. విజయవాడ నగరం వరదలలో విలవిలలాడుతున్నప్పుడు, 74 ఏళ్ల వయస్సులో 10 రోజుల పాటు బస్సులోనే ఉండి, నిద్రాహారాలు మాని, వరద ప్రభావం తగ్గేవరకు ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా సహాయ కార్యక్రమాలు పర్యవేక్షించి బాధితులకు అండగా నిలిచారన్నారు. గొప్ప విజన్, పరిపాలనా దక్షత, దూరదృష్టి ఉన్న నాయకుడు చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నందున అభివృద్ధి, సంక్షేమంలో రాష్ట్రం ముందుకు దూసుకెళుతోందన్నారు. ఈ వంద రోజుల పాలనలో ప్రకాశం జిల్లాలో రూ. 10 కోట్ల రూపాయల మేర 3 సాంఘిక సంక్షేమ హాస్టల్ భవనాలకు నిధులు మంజూరు చేశామన్నారు. కొండపిలోని గురుకుల పాఠశాలకు రూ. 13 లక్షల రూపాయలు, సోషల్ వెల్ఫేర్ హాస్టల్ కు రూ.14 లక్షలు మంజూరు చేశామని మంత్రి తెలిపారు. జిల్లాలో జాతీయ ఉపాధి హామీ పథకం కింద సిమెంటు రోడ్లు, సైడు కాలువల నిర్మాణానికి రూ.143 కోట్ల రుపాయలు మంజూరైనట్లు మంత్రి వివరించారు. అలాగే 15 కోట్ల రూపాయలతో 5విద్యుత్ సబ్ స్టేషన్లు మంజూరు చేశామన్నారు. 2014-19 కాలంలో 13,616 మంది ఎన్టీఆర్ హౌసింగ్ స్కీం కింద ఇళ్లు నిర్మించుకున్నారని, వారికి రావాల్సిన బిల్లులు త్వరలో చెల్లించేలా వెరిఫికేషన్ జరుగుతోందన్నారు. లబ్ధిదారులందరికీ త్వరలో బిల్లులు చెల్లించేలా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి వివరించారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి పెన్షన్ ఇచ్చేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అక్టోబర్ 1 నుండి అర్హత కలిగిన పెన్షన్ దారులకు పెన్షన్ మంజూరు చేసేలా గ్రామసభలు నిర్వహించి పెన్షన్ లబ్ధిదారుల ఎంపిక కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు వివరించారు. ప్రజలకు అభివృద్ధి, సంక్షేమం అందించాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తున్నదని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

నేటి నుంచి వచ్చే నెల 9 వరకు

# 'ప్రజా వేదిక'లో

## పాల్గొనే మంత్రులు, నేతలు వీరే

***- టీడీపీ కేంద్ర కార్యాలయంలో అందుబాటులో ఉండి, వినతుల స్వీకరణ***

అమరావతి(చైతన్యరథం): మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో నిర్వహిస్తున్న "ప్రజా వేదిక" కార్యక్రమంలో ఈ నెల 26వ తేదీ నుండి వచ్చే నెల 9వ తేదీ వరకు అందుబాటులో ఉండి ప్రజలు, పార్టీ నాయకులు, శ్రేణుల నుండి వినతులు స్వీకరించే మంత్రులు, నాయకుల జాబితాను బుధవారం ప్రకటించారు. తెలుగుదేశం పార్టీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలనుశారం ఎన్టీఆర్ భవన్‌లో రాష్ట్ర మంత్రులు, పార్టీ సీనియర్ నాయకులు గ్రీవెన్స్ కార్యక్రమంలో వినతులు స్వీకరిస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో గురువారం నుండి అక్టోబర్ 9 వ తేదీ వరకు ఎన్టీఆర్ భవన్‌లో అందుబాటులో ఉండే నాయకుల వివరాలను ఎమ్మెల్సీ, పార్టీ కేంద్ర కార్యాలయ కార్యదర్శి పర్చూరి అశోక్‌బాబు తెలియజేశారు. పార్టీ కార్యకర్తలకు, నాయకులకు ఈ నేతలు అందుబాటులో ఉండి, ప్రజల వద్ద నుంచి అర్జీలు స్వీకరిస్తారని తెలిపారు.

**ప్రజా వేదిక కార్యక్రమంలో పాల్గొనే మంత్రులు, నాయకుల వివరాలు**

**26.09.2024 :** పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు మంతెన రామరాజు, గన్ని వీరాంజనేయులు

**27.09.2024 :** రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ రావు యాదవ్, రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

**28.09.2024 :** రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ రావు యాదవ్, రాష్ట్ర మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి

**30.09.2024 :** రాష్ట్ర మంత్రి వంగలపూడి అనిత, ఎమ్మెల్సీ టీడీ నాయుడు

**03.10.2024 :** రాష్ట్ర మంత్రి నిమ్మల రామానాయుడు, ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి

**04.10.2024 :** రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ యాదవ్, రాష్ట్ర మంత్రి గుమ్మడి సంధ్యా రాణి

**05.10.2024 :** రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ యాదవ్, రాష్ట్ర మంత్రి పయ్యావుల కేశవ్

**07.10.2024 :** రాష్ట్ర మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, పొలిట్‌బ్యూరో సభ్యుడు రెడ్డి సుబ్రహ్మణ్యం

**08.10.2024 :** రాష్ట్ర మంత్రి పొంగూరు నారాయణ, పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య

**09.10.2024 :** రాష్ట్ర మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, కేంద్ర మాజీమంత్రి పనబాక లక్ష్మి

# సంక్రాంతికి మత్స్యకార భరోసా

- మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడి
- అందరికీ సంక్షేమ ఫలాలు: కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు



శ్రీకాకుళం(చైతన్యరథం): రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రావటంతో పాలనలో పూర్తిస్థాయిలో మార్పు వచ్చిందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. అర్హత ఉన్న అన్ని కుటుంబాలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు. శ్రీకాకుళం రూరల్ మండలం కుందువానిపేటలో బుధవారం 'ఇది మంచి ప్రభుత్వం'' కార్యక్రమంలో కేంద్ర, రాష్ట్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, కింజరాపు అచ్చెన్నాయుడు, శ్రీకాకుళం శాసనసభ్యుడు గోండు శంకర్ రావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ, మత్స్య శాఖల మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ వచ్చే సంక్రాంతికి మత్స్యకార భరోసా అందిస్తామని వెల్లడించారు. ప్రతి ఇంటికీ మంచి చేయాలన్న సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. వంద రోజుల్లోనే గత ప్రభుత్వ అరాచక పాలన, కూటమి సంక్షేమ పాలనలో జరిగిన మార్పును ప్రజలు తెలుసుకుంటున్నారన్నారు. వంద రోజుల్లో రాష్ట్ర ప్రజలు మెచ్చుకునే విధంగా పాలన అందించామన్నారు. ఈ సందర్భంగా తిత్లి తుఫాను సమయంలో నష్టపోయిన మత్స్యకారులకు మంత్రులు ఇళ్ల పట్టాలు అందించారు. హామీ మేరకు సుమారు 40 మంది మత్స్యకారులకు ఇళ్ల పట్టాలు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు మెండ దాసునాయుడు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్దసంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# జగన్.. చేసిన పాపాలు చాలు

- వెంకన్న భక్తుల మనోభావాలతో ఆటలు మానుకో
- దేవాలయాల్లో పూజల పేరిట మరో డ్రామాకు జగన్ యత్నం
- లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వాడటం వాస్తవం
- జగన్‌కు దేవుడి మీద నమ్మకం లేకపోవటం వల్లే ఈ తప్పులు
- స్వామివారి దర్శనానికి ముందు డిక్లరేషన్ మీద జగన్ సంతకం చేయాలి
- మంత్రి పయ్యావుల కేశవ్ ధ్వజం



అమరావతి (చైతన్యరథం): చేసిన పాపాలు చాలు.. ఇకనైనా తిరుమల శ్రీవారి భక్తుల మనోభావాలతో ఆడుకునే వికృత క్రీడకు జగన్ రెడ్డి ముగింపు పలకాలని రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ధ్వజమెత్తారు. వెలగపూడి సచివాలయంలో మంత్రి కేశవ్ బుధవారం మీడియాతో మాట్లాడుతూ తిరుమల శ్రీవారి లడ్డూలో కల్తీ నెయ్యి వినియోగం, ఈ వ్యవహారంపై జగన్ రెడ్డి చేస్తున్న మోసపూరిత ప్రచారంపై మంత్రి కేశవ్ మండిపడ్డారు. జగన్ మారలేదు.. దురాలోచనలు మానుకోలేదని విమర్శించారు. తిరుమల లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వాడారనేది నిజం.. అపచారం జరిగిందనేది నిజం. చేసిన తప్పు ఒప్పుకోకుండా, దీనిపై ఈ నెల 28 వ తేదీ ఆలయాల్లో పూజలు చేయాలని వైసీపీ నేతలకు జగన్ రెడ్డి పిలుపు ఇవ్వడం, తాను స్వయంగా తిరుమలకు వెళతానని చెప్పటం ప్రజలను మోసం చేయడమే. జగన్ అబద్ధం.. జగన్ చేసే పూజలు అబద్ధం. తిరుమల వ్యవహారం జగన్ కు ఓ పొలిటికల్ ఈవెంట్.. కానీ మాకు ఇది సెంటిమెంట్. వెంకన్న మీద జగన్‌కు నమ్మకం ఉన్నది నిజమైతే డిక్లరేషన్ మీద సంతకం చేసిన తరువాతే తిరుమల స్వామివారి దర్శనానికి వెళ్లాలి. జగన్ చేసిన తప్పులకు భక్తులు ప్రాయశ్చిత్తం చేసుకుంటున్నారు. ఇప్పుడు దేవాలయాల్లో పూజల పేరిట జగన్ చేస్తున్న గిమ్మిక్కులను ఎవరూ నమ్మే పరిస్థితి లేదు. ప్రజల మనోభావాలతో ఆడుకుంటున్నది ఇక చాలు జగన్ అని మంత్రి కేశవ్ అన్నారు.

**భక్తులే చెబుతారు**

గతంలో ఉన్న లడ్డు నాణ్యతకు.. ఇప్పుడున్న లడ్డు నాణ్యతలో పోలిక గురించి భక్తులని అడిగితే వాస్తవాలు తేలతాయి. పాలకుడు మారాడు.. అందుకే తిరుమలలో నిజాలు బయటకు వస్తున్నాయి. మహాద్వారం నుంచి సీఎం వెళ్లే అవకాశమున్నా.. చంద్రబాబు మాత్రం వైకుంఠం క్యూ కాంప్లెక్స్ ద్వారానే దర్శనం చేసుకుంటున్నారు. టీటీడీ కమిటీ వేయడం వరకే సీఎం బాధ్యత, టీటీడీ పరిపాలనతో సీఎంకు సంబంధం లేదని జగన్ చెబుతున్నారు. అలాంటప్పుడు జగన్ ప్రభుత్వంలో అమలు చేసిన రివర్స్ టెండరింగ్ విధానం టీటీడీలో ఎందుకు అమలు చేశారు? నెయ్యి సరఫరా టెండర్లో పాల్గొనేందుకు అవసరమైన అర్హతలను సడలించాలని టీటీడీపై జగన్ ఒత్తిడి తీసుకు రాలేదా? వైసీపీ హయాంలోని ఓ బోర్డు మెంబర్ నెయ్యి వ్యవహారంపై అనుమానాన్ని వ్యక్తం చేసినట్టు చెబుతున్నారు. తక్కువ ధరకు స్వచ్ఛమైన నెయ్యి ఎలా వస్తుందని నార్త్ ఇండియన్ మెంబర్ లేవనెత్తితే నాటి ఈవో ధర్మారెడ్డి, భూమన ఆయన అభ్యంతరాలను పట్టించుకోలేదని మంత్రి కేశవ్ తెలిపారు.

**దేవుడిపై నమ్మకం లేకపోవటం వల్లే..**

వెంకన్న సన్నిధిలో దోపిడీ చేస్తే శిక్ష తప్పదు. శిక్ష పడిన ఘటనలు చాలా ఉన్నాయి. దోపిడీ సొమ్ము అక్కడే ఉంటుంది.. కానీ దోపిడీదారులు దానిని అనుభవించ లేని అనారోగ్య పరిస్థితుల్లోకి వెళ్లారు. జరగని అపచారాన్ని జరిగిందని చెప్పడానికి మాకేం అవసరం. జగనుకు దేవుడి మీద నమ్మకం లేకపోవడం వల్లే ఈ తప్పులు చేశారని మంత్రి కేశవ్ స్పష్టం చేశారు.

# రోడ్ల పునరుద్ధరణకు అధిక ప్రాధాన్యత

- మంత్రి కొలుసు పార్థసారథి



నూజివీడు (చైతన్యరథం): రాష్ట్రంలో దెబ్బతిన్న రోడ్ల పునరుద్ధరణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి కొలుసు పార్థసారథి చెప్పారు. ఏలూరు జిల్లా నూజివీడు మండలం లోని సీతారాంపురం, పల్లెర్లమూడి, మీర్జాపురం గ్రామాల్లో రూ.170.15 లక్షలతో నిర్మించనున్న పలు సీసీ రోడ్ల పనులకు మంత్రి కొలుసు పార్థసారథి బుధవారం శంకుస్థాపనలు చేశారు. అనంతరం రూ.23.40 కోట్లతో బొమ్ములూరు వరకు వెడల్పు చేసి, పటిష్టపరచిన రహదారిని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ గత ప్రభుత్వం రహదారుల అభివృద్ధిని నిర్లక్ష్యం చేసిందన్నారు. రాష్ట్రంలో ఎక్కడచూసినా రోడ్ల నిండా గోతులేనన్నారు. అటువంటి రోడ్లపై ప్రయాణాలతో ప్రజలు నానా ఇబ్బందులు పడేవారన్నారు. రవాణా, రహదారులు బాగుంటేనే అభివృద్ధికి బాటలు పడతాయన్నారు. వర్షాలు పూర్తిగా తగ్గిన తరవాత నుండి రోడ్ల అభివృద్ధి పనులు చేపట్టి, త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులను ఆదేశించినట్లు మంత్రి చెప్పారు. గ్రామాలు, పట్టణ ప్రాంతాలలోని దెబ్బతిన్న రోడ్లను పునరుద్ధరిస్తామని మంత్రి తెలియజేసారు. కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ఇ జాన్ మోషే, ఆర్‌డబ్ల్యూఎస్ డిఇ భాస్కరరెడ్డి, పంచాయితీరాజ్ డిఇలు స్థానిక నాయకులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పారదర్శక పాలనే కూటమి ప్రభుత్వ లక్ష్యం



- సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళలాంటివి
- 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో మంత్రి సవిత

పెనుకొండ (చైతన్యరథం): పారదర్శక పాలన అందించటమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర బీసీ సంక్షేమ. చేనేత జౌళి శాఖల మంత్రి ఎస్ సవిత అన్నారు. 100 రోజుల పాలన పూర్తయిన సందర్భంగా శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం పరిగి మండలం విట్టాపల్లి గ్రామంలో బుధవారం నిర్వహించిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి సవిత పాల్గొన్నారు. గ్రామంలో 57 లక్షల రూపాయల నిధులతో సీసీ రోడ్, డ్రైనేజీ నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అమలు చేసిన సంక్షేమ పథకాలను, అభివృద్ధిని వివరిస్తూ కరపత్రాలను అందజేసారు. ఇళ్లకు 'ఇది మంచి ప్రభుత్వం' స్టిక్కర్లను అతికించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మంత్రి సవిత మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నిరుద్యోగులకు మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేశామని, ప్రతి నెల 1వ తేదీనే ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు అందజేస్తున్నామని, అవ్వ తాతలకు రూ.3000 ఉన్న పెన్షన్ రూ.1000 పెంచి రూ.4000 ఇస్తున్నామని, అలాగే పేద ప్రజల ఆకలి తీర్చేందుకు అన్న క్యాంటీన్లను తిరిగి ప్రారంభించి ఐదు రూపాయలకే భోజనం అందిస్తున్నామని తెలిపారు. సంక్షేమం, అభివృద్ధి కూటమి ప్రభుత్వానికి రెండు కళ్ళలాంటివని తెలిపారు. గత ప్రభుత్వంలో అమలు చేసిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుచేసి రైతులకు మేలు చేశామని మంత్రి





తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

చైతన్యరథం



# రైతులకు అండగా కూటమి ప్రభుత్వం: ఎమ్మెల్యే జీవీ

◆ఉమ్మడివరంలో పొలం పిలుస్తోంది

కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జీవీ, మక్కెన

వినుకొండ (చైతన్యరథం): రాష్ట్రంలో 100 రోజుల పాలనలోనే రైతులకు కూటమి ప్రభుత్వం కొండంత అండగా నిలిచిందని తెలుగుదేశం పార్టీ వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు వ్యాఖ్యానించారు. రైతులకు వ్యవసాయం ఒక పండగలా ఉండాలని, లాభాదాయంగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి, ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ప్రతిరైతులు సంతోషంగా ఉండాలని, ప్రతి రైతుకుటుంబం ఆర్థికంగా బలపడాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకున్నామన్నారు. అందుకోసమే రాష్ట్రవ్యాప్తంగా పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని ఉద్యమస్ఫూర్తితో చేపట్టామన్నారు. వినుకొండ మండలం ఉమ్మడివరంలో వ్యవసాయ అనుబంధ శాఖల ఆధ్వర్యంలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వినుకొండ టీడీపీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, జనసేన నాయకుల శంకర్ శ్రీనివాసరావు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.



# ఎన్డీఏ పాలనలో అన్నదాతకు మేలు

◆డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి స్పష్టీకరణ

తాళ్లూరు, (చైతన్యరథం): అన్నదాతకు మేలు చేయడమే మన ఎన్డీఏ కూటమి ప్రభుత్వ ధ్యేయమని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. రైతులకు మేలు చేయాలన్న సంకల్పంతో ప్రభుత్వం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. ఇందులో భాగంగా బుధవారం తాళ్లూరు మండలంలో డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ, ప్రకృతి వ్యవసాయం వైపు రైతులు అడుగులు వేయాలని కోరారు. పురుగుమందులు అధికంగా వాడకూడదని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు వ్యవసాయం కోసం అనేక అధునాతన యంత్ర పరికరాలను సబ్సిడీపై ఇచ్చేందుకు కసరత్తు చేస్తున్నారని తెలిపారు. పురుగు మందులు, ఎరువులు కృత్రిమ కొరత సృష్టించి అధిక ధరలకు విక్రయిస్తే సంబంధిత అధికారులు చర్యలు తీసుకుంటారని డాక్టర్ లక్ష్మి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరు మండల ఎంపిపి తాటికొండ శ్రీనివాసరావు, మండల టీడీపీ అధ్యక్షుడు బొమ్మిరెడ్డి ఓబుల్ రెడ్డి, వ్యవసాయ అధికారులు, తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎంపీ బస్తిపాటి నాగరాజు

కర్నూలు (చైతన్యరథం): ఎంపీ బస్తిపాటి నాగరాజు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు.. గత కొద్ది రోజుల క్రితం కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల ఆవరణంలో ఉన్న ఎన్టీఆర్ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్, మహిళా సాధికారత కేంద్రాన్ని ఎంపీ నాగరాజు సందర్శించారు. కేంద్రానికి వచ్చే దారిలో, కేంద్రం లోపల పిచ్చి మొక్కలు మొలవడంతో ఇబ్బందికరంగా ఉందని అధికారి అంజనీ భూషణ్ ఎంపీ నాగరాజు దృష్టికి తీసుకొచ్చారు. దీని పై స్పందించిన ఆయన తన సొంత నిధులతో పిచ్చి మొక్కలు తొలగిస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం బుధవారం ఎం.పి నాగరాజు తన సొంత డబ్బులతో జేసిబి పెట్టించి సాధికారత కేంద్రం దారిలో, కేంద్రం లోపల చెట్లను తొలగించి శుభ్రం చేయించారు. ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న ఎంపీ మహిళా సాధికారత కేంద్రం అధికారులు, సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు.



# ప్రజలను పాలనలో భాగస్వాములను చేసిన ఘనత చంద్రబాబుదే

◆గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి వెల్లడి

గుంటూరు (చైతన్యరథం): భారతదేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా చేయని విధంగా ఆంధ్రప్రదేశ్ లో రాష్ట్ర అభివృద్ధికి సలహాలు, సూచనలు పొందుతున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకే దక్కుతుందని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గల్లా మాధవి పేర్కొన్నారు. బుధవారం గుంటూరు 42 వ డివిజన్ ఆంజనేయ నగర్ 1వ లైన్ నందు కూటమి ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా 'ఇది మంచి ప్రభుత్వం' - స్వర్ణాంధ్రఏ2047 కార్యక్రమానికి గళ్ళా మాధవి ముఖ్య అతిధిగా హాజరయ్యి , ఇంటింటికి తిరిగి ప్రజలకు ప్రభుత్వం చేస్తున్న సంక్షేమం,అభివృద్ధి గురించి వివరించారు. అనంతరం స్థానిక సమస్యల గురించి ప్రజలతో మాట్లాడి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాధవి మాట్లాడుతూ... ఏపీ ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యాన్ని కోరుతూ ఓ కొత్త కార్యక్రమం చేపట్టిందని, స్వర్ణాంధ్రఏ2047 పేరుతో ఓ సర్వే చేపట్టింది. మీ విజన్ - మా మిషన్.. కలిసికట్టుగా ఆంధ్రప్రదేశ్ ని పునర్నిర్మిద్దామంటూ ప్రజల నుంచి సలహాలు సూచనలను ఆహ్వానిస్తోందన్నారు. 2047 నాటికి



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తీర్చిద్దడంతో పాటు 43 వేల డాలర్లకు పైగా తలసరి ఆదాయంతో కూడిన 2.4 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ గల రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను తీర్చిదిద్దే లక్ష్యంతో ఈ విజన్ డాక్యుమెంట్‌ను రూపొందిస్తున్నారని విజన్ ఉన్న నాయకుడు అనేందుకు విజన్ - 2020 ఏ సాక్ష్యమని ఎమ్మెల్యే గల్లా మాధవి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గాదె వెంకటేశ్వరావు, బోనబోయిన శ్రీనివాస్ యాదవ్, వేములపల్లి శ్రీరామ్ ప్రసాద్, మద్దిరాల మ్యాని, లంకా ఉదయ్‌కుమార్, పాకలపాటి శ్రీకాంత్, మానుకొండ శివప్రసాద్, ముత్తినేని రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇది మంచి మనస్సు ఉన్న ప్రభుత్వం

◆నెల్లూరు 47వ డివిజన్‌లో ధర్మవరం సుబ్బారావు ఆధ్వర్యంలో ప్రజావేదిక

◆ప్రజల నుంచి వినతులు సేకరించిన టీడీపీ నాయకులు

నెల్లూరు (చైతన్యరథం) : తెలుగుదేశం ప్రభుత్వం, ఇది మంచి మనసు ఉన్న ప్రభుత్వమని అన్ని వర్గాలకు న్యాయం చేసే ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధర్మవరం సుబ్బారావు వ్యాఖ్యానించారు. బుధవారం నెల్లూరు నగరంలోని 47వ డివిజన్ సచివాలయంలో నిర్వహించిన ప్రజావేదికలో పాల్గొన్న ఆయన ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. కూటమి ప్రభుత్వం వంద రోజుల పాలన పూర్తి చేసుకున్న నేపథ్యంలో ప్రజావేదక కార్యక్రమం నిర్వహిస్తున్నామని స్థానిక ప్రజలు తమ దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను ఆయా శాఖలకు పంపించి పరిష్కారాలు చూపించే ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. సచివాలయ సిబ్బంది సైతం ఆయా అర్జీలను పరిష్కరించి సమస్యలకు పరిష్కారాలు చూపించాలని కోరారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ వంద రోజుల్లో అవ్వాతాతలకు నెలకు రూ.4 వేలు పింఛన్, దివ్యాంగులకు నెలకు రూ.6 వేలు అందిస్తున్నామని వక్తలు తెలిపారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రద్దు చేసి ప్రజల ఆస్తుల భద్రత కల్పించామని పేర్కొన్నారు. నిరుద్యోగుల కోసం మెగా డీఎస్సీ ప్రకటన, అనేక మంది పేదల



ఆకలి తీర్చుతున్న అన్న క్యాంటీన్‌ల ఏర్పాటు జరిగిందన్నారు. రైతుల వద్ద నుంచి ధాన్యం సకాలంలో కొనుగోలు చేసి ఆదుకున్నామని, వరదల సమయంలో సహాయక చర్యలు చేపట్టేందుకు ప్రభుత్వం అన్నివిధాలా చర్యలు చేపడుతోందని వివరించారు. నెల్లూరు సిటీని మంత్రి నారాయణ స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నారని, ముఖ్యమంత్రి చంద్రబాబు పాలన రాష్ట్ర ప్రజలు సంతోషంగా ఉన్నారని అన్నారు. 30 ఏళ్ల రాజకీయ జీవితంలో అవినీతి మచ్చ లేకుండా పార్టీ అభివృద్ధికి పనిచేయడంతో పాటు నెల్లూరు నగర నియోజకవర్గంలో అభివృద్ధికి నావంతు కృషి చేశానని సుబ్బారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఇన్‌ఛార్జ్ గణేష్, అధ్యక్షుడు చెంగయ్య, కల్వకుంట భాస్కర్, యూనిట్ ఇన్‌ఛార్జ్ కోటపాటి రాజా, అద్దంకి చంద్రశేఖర్, జనసేన నాయకులు కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# మీకు టీచర్లు పాఠాలు బాగా చెబుతున్నారా?

◆ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను

◆ అడిగిన ఎమ్మెల్యే పల్లె సింధూర

పుట్టపర్తి (చైతన్యరథం): "మీకు ప్రభుత్వ పాఠశాలలో మీ ఉపాధ్యాయులు సక్రమంగా పాఠాలు బోధిస్తున్నారా అని అక్కడ విద్యనభ్యసించే ఒకటో తరగతి చిన్నారులను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అడిగి తెలుసుకున్నారు. చదువు బాగా చెబుతున్నారని చిన్నారులు సమాధానం ఇచ్చారు. ఎలాంటి ఆహారం తిన్నారు? అని ఎమ్మెల్యే విద్యార్థులను ప్రత్యేకంగా అడిగారు. మంచి పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలని పిల్లలకు ఎమ్మెల్యే వారికి తెలిపారు. ఆంగ్లం లో చిన్న చిన్న పదాలను అడిగారు. బాగా చదువుకుని కలెక్టర్ ఎస్పీ లేదా మంచి ఉపాధ్యాయుడిగా ఉద్యోగం తెచ్చుకోవాలి." అని సింధూర పిలుపునిచ్చారు. ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా బుధవారం పుట్టపర్తిలో ఆమె పర్యటించారు.

మంచి పౌష్టిక ఆహారాన్ని తీసుకోండి

పుట్టపర్తి మండలం జగరాజుపల్లిలో ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో పౌష్టికాహార వారోత్సవాల సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... గర్భిణీలు మంచి పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే పౌష్టికాహారంతో పాటు ఇంటి వద్ద అత్యంత బలమైన ఆహారాన్ని తీసుకొని ఆరోగ్యకరంగా ఉండాలని సూచించారు పుట్టే పిల్లలు కూడా ఆరోగ్యంగా ఉంటారని గర్భిణీ మహిళలకు ప్రత్యేకంగా వివరించారు. అక్కడే ఇద్దరు గర్భిణీ మహిళలకు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో శ్రీమంతం కార్యక్రమం నిర్వహించారు.



# పేదల నుంచి వైసీపీ నేతలు లాక్కున్న భూములు తిరిగి బాధితులకు ఇస్తాం

◆ చెన్నేకొత్తపల్లి మండలాన్ని భూ ఆక్రమణలకు కేంద్రంగా మార్చేశారు

◆ ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత ఆగ్రహం

◆ మండలంలో 3.60కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం

◆ ఈ ప్రభుత్వంలో అర్హత ఉన్న ప్రతిఒక్కరికి పథకాలు అందుతాయన్న సునీత



రాప్తాడు (చైతన్యరథం): గత ఐదేళ్లలో వైసిపి నాయకులు పేదల నుంచి బలవంతంగా లాక్కున్న భూములను తిరిగి బాధితులకు అందజేస్తామని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. చెన్నేకొత్తపల్లి మండలంలో ఆమె ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. మండలంలోని ప్యాదిండి, చందమూరు, ఎన్.ఎస్.గేటు, చెన్నేకొత్తపల్లి, హరియాన్ చెరువు గ్రామాల్లో ఆమె ఇంటింటికి వెళ్లారు.. ప్రభుత్వం వంద రోజుల్లో చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. మండలంలో 3కోట్ల 60 లక్షలు రూపాయలతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. సీసీ రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా పరిటాల సునీత మాట్లాడుతూ ఐదేళ్లలో వైసిపి ప్రభుత్వం చేయలేని అనేక అంశాలను వంద రోజుల్లోనే చేసి చూపించామన్నారు. ముఖ్యంగా పింఛన్ల పెంపు, మెగా డీఎస్సీ, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, అన్న క్యాంటీన్లు వంటివి తీసుకొచ్చామన్నారు. అలాగే రైతులకు ఉన్న బకాయిలను 1400 కోట్ల రూపాయలకు పైగా చెల్లించమన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి 1600 కోట్ల రూపాయల నిధులు విడుదల చేసినట్లు వివరించారు. వంద రోజుల్లోనే ఇన్ని మంచి కార్యక్రమాలు చేస్తే వైసిపి నాయకులు విమర్శలు చేస్తున్నారని.. వారు గతంలో ఏం చేశారో ఒక్కసారి చూసుకోవాలన్నారు. చెన్నేకొత్తపల్లి మండలాన్ని మొత్తం భూ అక్రమాలకు కేంద్రంగా మార్చేశారన్నారు. ఎంతో మంది పేదల భూములను దౌర్జన్యంగా లాగేసుకున్నారన్నారు. ఆ రోజుల్లో రెవెన్యూ అధికారులకు పోలీసులకు ఫిర్యాదు చేసినా.. అధికారులు పట్టించుకోలేదన్నారు. అందుకే త్వరలోనే ప్రత్యేకంగా ఆర్డిఓతో ఒక సమావేశం నిర్వహించి.. భూ బాధితులతో ఫిర్యాదులు తీసుకుంటామన్నారు. ఎవరైతే బాధిత రైతులు ఉంటారో వారందరికీ భూములు తిరిగి వచ్చేలా చూస్తామన్నారు. ఆ బాధ్యత రెవెన్యూ అధికారులు తీసుకోవాలని సూచించారు. పోలీసులు కూడా ప్రజలు స్టేషన్ కు ఏదైనా సమస్య మీద వస్తే సరిగా స్పందించాలన్నారు. వైసిపి హయంలో అర్హత ఉన్న చాలామందికి ప్రభుత్వ పథకాలు ఇవ్వలేదని.. అలాంటి వారందరికీ త్వరలోనే పథకాలు అందేలా చూస్తామని స్పష్టం చేశారు. ఇకు లేని వారికి పట్టాలివ్వడంతో పాటు.. ఇళ్లు నిర్మించి ఇస్తామని పరిటాల సునీత స్పష్టం చేశారు. ఈ సందర్భంగా చిన్నపల్లి గ్రామ టీడీపీ సీనియర్ నాయకుడు మాల ముత్యాలప్ప గారు కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మరణించగా గ్రామంలోని వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. హరియాన్ చెరువు గ్రామ సమీపంలోని శివాలయం దగ్గర బ్లాక్ ప్లాంటేషన్ కార్యక్రమం కింద మొక్కలు నాటారు.

# పారదర్శక పాలన కూటమి ప్రభుత్వ లక్ష్యం

◆ మంత్రి నారా లోకేష్ చొరవతో నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులు

◆ పేదలకు ఇళ్ల పట్టాలు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు ప్రణాళికలు

◆ వైసీపీ ప్రభుత్వంలో రాక్షస పాలన తప్ప ఒక అభివృద్ధి కార్యక్రమం చేపట్టలేదు

◆ ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ



తాడేపల్లి టౌన్ (చైతన్యరథం): పారదర్శక పాలన అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్సీ పంచుమర్తి అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా బుధవారం తాడేపల్లి నులకపేటలో నిర్వహించిన 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో పంచుమర్తి అనురాధ పాల్గొన్నారు. 100 రోజుల్లో కూటమి ప్రభుత్వం సాధించిన ప్రగతి, భవిష్యత్తులో కూటమి ప్రభుత్వం ప్రజలకు అందించబోయే పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఎన్డీఏ ప్రభుత్వం సంక్షోభంలోనూ ప్రజా సంక్షేమానికే పెద్దపీట వేసిందన్నారు. జగన్ తన పాలన కాలమంతా ప్రజలను వేధించడమే లక్ష్యంగా పెట్టుకున్న జగన్ రాష్ట్రంలో ఒక్క అభివృద్ధి కార్యక్రమం కూడా చేపట్టలేదన్నారు. రాక్షస పాలనను అంతమొందించి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం 100 రోజుల్లోనే ప్రజలకు మేలు చేసే కార్యక్రమాలను చేపట్టిందన్నారు. ఫించన్లు రూ.3 వేల నుంచి రూ.4వేలకు పెంచడం జరిగిందన్నారు. ఉద్యోగులకు ప్రతి నెల ఒకటో తేదీన జీతాలు వేస్తున్నట్లు తెలిపారు. ఉచిత ఇసుక పాలసీ, ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రద్దు, మెగా డీఎస్సీ విడుదల, అన్న క్యాంటీన్ల ప్రారంభం తదితర వాటిని చేపట్టి ఇది చేతల ప్రభుత్వంగా నిరూపణ చేశారని తెలిపారు. మంత్రి నారా లోకేష్ మంగళగిరి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నారని అన్నారు. మంత్రి నారా లోకేష్ చొరవతో నియోజకవర్గంలోని కాల్వల్లో పూడికతీత పనులు, గుర్రపుడెక్క తొలగించడం జరిగిందని చెప్పారు. వరల వల్ల ప్రజలకు ఇబ్బంది కలగకుండా పారిశుధ్య పనులు చేపట్టడంతో పాటు తాగునీరు అందించినట్లు తెలిపారు. నులకపేటలో పేదలకు ఇళ్ల పట్టాలు అందించడం కోసం సర్వే నిర్వహించడం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలోని నిరుద్యోగులకు ఉద్యోగాలు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు ప్రణాళికలు రూపొందించడం జరుగుతుందని ఆమె తెలిపారు.



# దొంగ యాత్రలు కాదు.. క్షమాపణ చెప్పాలి

◆ కలియుగ వైకుంఠ స్వామికి ద్రోహం చేసిన జగన్ రెడ్డి

◆ జగన్ రెడ్డి ఒక నాస్తికుడు : ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు

వినుకొండ (చైతన్యరథం): దొంగ యాత్రలు, ఆలయ సందర్శనలు చేస్తే చేసిన పాపాలు పోవాలి సాక్షాత్తు కలియుగ వైకుంఠ స్వామికి ద్రోహం చేసిన జగన్‌రెడ్డి ప్రజలకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు డిమాండ్ చేశారు. బుధవారం టీడీపీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జగన్‌రెడ్డి పాలనలో తిరుమల ఆలయంలో చేయకూడని అపచారాలన్నీ చేశారని, సంప్రదాయాలను మంటగలిపి కోట్లాది భక్తులు ఎంత పవిత్రంగా భావించే తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీ చేసే పెద్ద నేరానికి పాల్పడ్డారన్నారు. దేవుడంటే నమ్మకం లేని నాస్తికుడు జగన్మోహన్‌రెడ్డి అని ఇలాంటి వ్యక్తులను ప్రజలు క్షమించరన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో పవిత్రమైన తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలిలో అన్యమతస్తులను, దొంగలను పెట్టారని విమర్శించారు. ఐదేళ్లు వైసీపీ ప్రభుత్వాన్ని అడ్డం పెట్టుకొని తిరుమలలో దోపిడీ చేశారని ఎద్దేవా చేశారు. కేవలం జగన్‌రెడ్డి అవినీతి స్వార్థం కోసం భక్తుల మనోభావాలను దెబ్బతీశారన్నారు. జగన్, అతని దొంగల ముఠా చేసిన పాపాలకు ఎప్పటికే తిరుమలలో ఒకసారి సంప్రోక్షణ జరిగిందని, మరల జగన్ అక్కడికి వెళితే మరోసారి సంప్రోక్షణ చేయాల్సి వస్తుందని అన్నారు.

**6 కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన బొల్లా**

వినుకొండ కొండ చుట్టూ గిరి ప్రదర్శన రోడ్ అంటూ నాడు బొల్లా బ్రహ్మనాయుడు 6 కోట్లు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశాడని మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు ఆరోపించారు. బుధవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొండ చుట్టూ భూములు కొని వాటికి విలువ పెంచి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకునేందుకు బ్రహ్మనాయుడు మునిసిపల్ సాధారణ నిధుల నుండి ఆరు కోట్లు ఖర్చు చేసి పుర ప్రజలకు అన్యాయం చేశారన్నారు.

# పేద ప్రజల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం పనిచేస్తుంది

◆ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు

గన్నవరం (చైతన్యరథం): పేద ప్రజల అభ్యున్నతి కోసం కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని... అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే అనేక మంచి కార్యక్రమాలు చేసిందని గన్నవరం నియోజకవర్గం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు . కూటమి ప్రభుత్వ పాలన 100 రోజుల పూర్తయిన సందర్భంగా బుధవారం ఉంగుటూరు మండలం అముదాలపల్లి, కొయ్యగురపాడు గ్రామాల్లో ఏర్పాటు చేసిన "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. నేరుగా ప్రజల వద్దకు వెళ్లి 100 రోజుల్లో ప్రభుత్వం చేసిన సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. సమస్యలను పరిష్కారం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ... ఇది మంచి ప్రభుత్వమని ప్రజలు విశ్వసిస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వం పనితీరు బాగోలేదు కాబట్టే వారికి ఇంటికి పంపించారని విమర్శించారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో చేయని పనులను కూటమి ప్రభుత్వం కేవలం 3 నెలరోజుల్లోనే చేసి చూపించిందన్నారు. సంక్షోభంలోనూ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు సంక్షేమాన్ని అందిస్తుందని చెప్పారు. మహానుభావులు ప్రాతినిధ్యం వహించిన నియోజకవర్గం నుండి తాను శాసనసభకు వెళ్లడం ఆనందంగా ఉందన్నారు. గ్రామంలో ఉన్న రోడ్లు, పంచాయితీ భవనాల సమస్యను త్వరలోనే పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు దాసరి బలవర్ధన్ రావు, మండల పార్టీ అధ్యక్షులు ఆరుమాళ్ళ కృష్ణా రెడ్డి, నీటి పారుదల సంఘం అధ్యక్షులు ఆళ్ల గోపాల కృష్ణ, సర్పంచ్ కొరివి మాధవి, టీడీపీ మహిళా నేతలు మూల్పూరి సాయి కల్యాణి, మెదేపల్లి రమ, చిరుమామిళ్ల సూర్యం, వద్రణం హరిబాబు, కొరివి గోపీచంద్, జైపాల్, జన సేన నేత బర్మా భాస్కర్, ఎమ్మార్వో విమల కుమారి, కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.



# సుపరిపాలన దిశగా రాష్ట్రం పరుగులు

◆ ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య

జగ్గయ్యపేట (చైతన్యరథం): ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు పూర్తి అయిన సందర్భంగా పెనుగంచిప్రోలు మండలం, శనగపాడు గ్రామంలో బుధవారం నిర్వహించిన 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో నాయకులు, అధికారులతో కలిసి ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య మాట్లాడుతూ... ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ వంద రోజుల్లో అవ్వా,తాతలకు నెలకు రూ.4వేలుపింఛన్, దివ్యాంగులకు నెలకు రూ.6 వేలు అందిస్తున్నామని తెలిపారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రద్దు చేసి ప్రజల ఆస్తుల భద్రత కల్పించామని పేర్కొన్నారు. నిరుద్యోగుల కోసం మెగా డీఎస్సీ ప్రకటన, అనేక మంది పేదల ఆకలి తీర్చుతున్న అన్న క్యాంటీన్ల ఏర్పాటు జరిగిందన్నారు. నేడు కూటమి ప్రభుత్వం ప్రజలకు సుపరిపాలన అందించాలని దిశగా పనిచేస్తుందన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో ప్రజల ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడేది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# చెత్త పన్ను రద్దు చేసిన మంచి ప్రభుత్వం ఇది

### ◆అనకాపల్లి బుద్ధ నాగ జగదీష్

### ఇంటింటి ప్రచారం

అనకాపల్లి (చైతన్యరథం) : వైసీపీ ప్రభుత్వంలో ప్రజలను పట్టి పీడించి బలవంతంగా వసూలు చేసిన చెత్త పన్నును ప్రజలకు ఇచ్చిన వాగ్దానం ప్రకారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రద్దు చేశారని టీడీపీ సీనియర్ నేత, మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగజగదీష్ వ్యాఖ్యానించారు. "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమంలో భాగంగా 84వ వార్డులో పాత 13వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం వంద రోజుల పాలనలో సాధించిన విజయాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... దసరా కానుకగా మహిళలకు ప్రభుత్వం శుభవార్త చెప్పిందన్నారు. సూపర్ సిక్స్ పథకంలో భాగంగా



ఇప్పటికే పెన్షన్ పథకాన్ని రూ.3,000 నుండి రూ.4 వేలకు పెంచడం జరిగిందని, నిరుద్యోగ యువతీ యువకులకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే 20 లక్షల ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని, అందులో భాగంగా మెగా డీఎస్సీ 16,816 ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసిందన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ భూములను జగన్‌రెడ్డి ప్రభుత్వం దోచుకోవడానికి ప్రయత్నాలు చేసిందని, కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే రద్దు చేస్తామని చెప్పిన ప్రకారం రద్దు చేసి రైతులకు న్యాయవాదులకు బాసటగా నిలిచిందన్నారు. సూపర్ సిక్స్ పథకంలో వంద రోజుల్లో నాలుగు పథకాలు అమలు చేసినప్పటికీ, పులివెందుల శాసనసభ్యుడు వైసీపీ అధ్యక్షులు జగన్‌రెడ్డి సూపర్ సిక్స్ పథకాలు అమలు కావటం లేదని ఆరోపించడం సరికాదన్నారు. తిరుమలలో లడ్డూ విషయంలో వైసీపీ ప్రభుత్వం సరిదిద్దుకోలేని తప్పు చేసిందని, రాబోయే రోజుల్లో వారు ఇందుకు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో కోట్ని రామకృష్ణ బోడి వెంకటరావు, కొప్పిలి జగన్, కాండ్రేగుల సత్యనారాయణ, బొడ్డేడ మురళి, వానపల్లి త్రినాధరావు, అయిత అప్పలనారాయణ, పందూరి సత్యనారాయణ, సచివాలయ సిబ్బంది బి.శిరీష, బి.కృష్ణారావు, టి. సంతోష్, వి.నాగేశ్వరరావు, ఎస్ మోహన్ రావు, సిహెచ్. సురేష్, ఏ.గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## చేతినిండా తాళ్లు కట్టుకుని, జుట్టు పెంచుకుంటే భక్తులైపోరు

### ◆మూర్ఖపు మాటలు అపకుంటే చరిత్రహీనులుగా మిగిలిపోతారు

### ◆కొడాలి నాని వ్యాఖ్యలపై మండిపడ్డ టీడీపీ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము



గుడివాడ (చైతన్యరథం) : మూర?పు మాటలు ఆపకుంటే వైసీపీ నాయకులు చరిత్రహీనులుగా మిగిలిపోవడం ఖాయమని టీడీపీ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము వ్యాఖ్యానించారు. తిరుమల లడ్డూ అపవిత్రతపై మాజీమంత్రి కొడాలినాని, వైసీపీ నేతలు చేసిన వ్యాఖ్యలపై వెనిగండ్ల రాము ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుమల ప్రసాదం అపవిత్ర కావడంతో ప్రజలు బాధపడుతుంటే వైసీపీ నాయకులు వితండ వాదన చేయడం దుర్మార్గమన్నారు. "భక్తుల బాధ దేశంలో ప్రతి ఒక్కరికీ అర్థమైంది. దీనిపై అంతర్జాతీయ మీడియా సైతం స్పందించింది. తప్పు జరిగినప్పుడు సరిదిద్దాలి. కానీ తిరిగి మూర?ంగా మాట్లాడకూడదు. నియోజకవర్గ ప్రజలంటే భయపడి గుడివాడ రాకుండా కొడాలి నాని తిరుగుతున్నారు. చేతినిండా తాళ్లు కట్టుకుని, జుట్టు పెంచుకుంటే భక్తులైపోరు. వారి మనోభావాలకు విలువ ఇవ్వాలి. కష్టాలు, బాధలు అర్థం చేసుకోవాలి. వైకాపా ప్రభుత్వంలో ఆంజనేయస్వామి విగ్రహం చెయ్యి విరిగితే.. బొమ్మ చెయ్యి విరిగితే ఏం అవుతుందని అన్నారు. రథం దగ్ధమైతే మరొకటి చేయిస్తామన్నారు. దేవుడిపై భక్తి లేని వారికి హిందూ మతం చరిత్రకు ఉండే గొప్పతనం ఏం తెలుస్తుంది. తిరుమల లడ్డూ విషయంలో అపచారం చేసిన మాజీ సీఎం జగన్‌ను కాపాడేందుకు నియోజకవర్గానికి రాని కొడాలి నాని సైతం మీడియా ముందు పిచ్చికూతలు కూస్తున్నారు. మీ హయాంలో తిరుమల అపవిత్రమైంది. మీరు చేతగాని వాళ్లనే ప్రజలు భావించి గత ఎన్నికల్లో ఇంటికి పంపారు. అలాంటిది ఇప్పుడొచ్చి సిగ్గు లేకుండా మాట్లాడుతున్నావు. 11 సీట్లు తెచ్చుకుని అసెంబ్లీకి కూడా రాకుండా తిరుగుతున్న జగన్, వైసీపీ నాయకులను ప్రజలు మర్చిపోయారు. విజయవాడ వరద ప్రాంతాలకు వెళ్లి మంచి తారు రోడ్డు మీద జగన్ తిరిగారు. అలా చేస్తే ప్రజల బాధలు తెలుస్తాయా?. 24గంటలపాటు బాధితులకు అండగా సీఎం చంద్రబాబు వరదనీటిలోనే ఉన్నారు. వరదల సమయంలో ఆయన తీసుకున్న చర్యలకు రాష్ట్ర, దేశవ్యాప్తంగా అభినందనలు వెల్లువెత్తాయని" రాము వ్యాఖ్యానించారు.

## సంక్షేమ పథకాలు చిత్తశుద్ధితో అమలు చేస్తాం

### ◆ ప్రజలకు సేవ చేయడమే మా కూటమి ప్రభుత్వ ధ్యేయం

### ◆ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి



రాజమహేంద్రవరం (చైతన్యరథం): ప్రజలకు సేవ చేయడమే తమ కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. బుధవారం 38, 40, 41 డివిజన్లకు సంబంధించి మూలగొయ్యి సెంటర్‌లోని స్వర్గీయ ఎన్టీ రామారావు విగ్రహం వద్ద "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు అయిన సందర్భముగా ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రాధాన్యత క్రమంలో నెరవేర్చుతూ వాటి ప్రయోజనాలను ప్రజలకు అందించి ఇంటింటికి వెళ్లి ప్రజలను కలుసుకోవడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెడుతూ చివర లబ్ధిదారుని వరకు చేరుకునే విధంగా చిత్తశుద్ధితో అమలు చేస్తుందన్నారు. అందుకు నిదర్శనం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడంలో ఈ వంద రోజుల పాలన దానికి ఉదాహరణ అన్నారు. ఒకవైపు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, మరోవైపు అన్న క్యాంటీన్లు, గత ప్రభుత్వం రైతు వద్ద కొన్న ధాన్యానికి బకాయిలను చెల్లించకపోతే, నేడు ఆ బకాయిలు కూటమి ప్రభుత్వం చెల్లించిందని స్పష్టం చేశారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రధాన మంత్రిగా చూసేందుకు ఆంధ్రప్రదేశ్ పౌరులు కీలక పాత్ర పోషించడం జరిగిందన్నారు. ఏ ఒక్కరూ ఇబ్బంది పడవద్దు అని గత ప్రభుత్వం చేసిన బకాయిలన్నింటిని కూటమి ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు.

## రథం దహనంపై లోతైన విచారణ జరగాలి

### ◆టీడీపీ ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు డిమాండ్




రాయదుర్గం (చైతన్యరథం): కనేకల్లు మండలం హనకనహాల్ శ్రీ రాముడి రథం దహనం కేసులో 24 గంటల్లో పోలీసులు ఒక నిందితుడిని అరెస్టు చేయడం హర్షణీయమని రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. రాయదుర్గంలో బుధవారం సాయంత్రం విలేకర్లతో మాట్లాడిన ఆయన రాముని రథాన్ని ఆ గ్రామ వైసిపి నాయకుడు బొడిమల్ల ఈశ్వరరెడ్డి మరికొందరు తగులబెట్టినట్లు స్పష్టమవుతోందని తెలిపారు. పోలీసులు ప్రధాన నిందితుడిని ఒకడిని మాత్రమే పట్టుకోగలిగారని రథాన్ని దహనం చేయడం ఒక్కరితో సాధ్యమయ్యే పనికాదని ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు. ఇందులో మిగిలిన వారి పాత్రను కూడా పోలీసులు నిర్ధరించాల్సి ఉందన్నారు. కేసు దర్యాప్తులో భాగంగా గతంలో కనేకల్లులో పనిచేసిన వివాదాస్పద హెడ్ కానిస్టేబుల్ రఘునాథరెడ్డి మంగళవారం హనకనహాల్ గ్రామానికి రావడం ప్రజల్లో పలు అనుమానాలను రేకెత్తిస్తోందన్నారు. వైసిపికి అనుకూలంగా పని చేసిన సదరు హెడ్ కానిస్టేబుల్ రథం దహనం కేసులో ముద్దాయిగా భావిస్తున్న వారికి బంధువు అవుతారని అతన్ని హనకనహల్ గ్రామానికి ఎలా తీసుకొస్తారని ప్రశ్నించారు. మంగళవారం ఉదయం నుంచి హెడ్ కానిస్టేబుల్ రఘునాథరెడ్డి ఎవరెవరితో మాట్లాడారో కాల్ డేటాను విశ్లేషించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వంపై బురద జల్లడానికి కొందరు వైసిపి నాయకులు కుట్ర పూరితంగా రాముడి రథానికి నిప్పు పెట్టినట్లు అనుమానాలున్నారు. దీని వెనుక ఎవరున్నా నిష్పక్షపాతంగా దర్యాప్తు జరిపించి బాధ్యులైన వారందరినీ కఠినంగా శిక్షించాలని కాలవ శ్రీనివాసులు కోరారు.

## పారిశుధ్యం పాటిస్తే గ్రామాల్లో ఆరోగ్యం

### ◆ప్రజా సంక్షేమమే, అభివృద్ధే ధ్యేయంగా

### వంద రోజుల పాలన : ఎమ్మెల్యే సత్యానందరావు

కొత్తపేట (చైతన్యరథం): పారిశుధ్యం పాటిస్తే గ్రామాల్లో ఆరోగ్యం వెల్లివిరిస్తుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. ఆత్రేయపురం మండలం ర్యాలీ గ్రామంలో జరిగిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో సత్యానందరావు, జనసేన ఇన్‌ఛార్జ్ బండారు శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ, గ్రామాల పారిశుధ్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. తద్వారా ప్రజలను ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఈ వంద రోజులు ప్రజా సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా పని చేశామని చెప్పారు. హామీ మేరకు ఒకేసారి వెయ్యి రూపాయలు పెంచి నాలుగు వేల రూపాయలు పింఛను ఇచ్చామని తెలిపారు. డీఎస్సీ అభ్యర్థుల కోసం పదహారు వేలకు పైగా ఖాళీలను భర్తీ చేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మొదటి సంతకం చేశారని గుర్తుచేశారు. ఇటీవల విజయవాడలో వచ్చిన వరదలో నష్టపోయిన బాధితులకు గత చరిత్రలో లేని విధంగా పరిహారం ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. పంచాయితీ రాజ్ శాఖ మంత్రిగా పవన్ కళ్యాణ్ అధికారం చేపట్టిన వందరోజుల పాలనలో గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిన పంచాయతీలకు పూర్వపు వైభవం వచ్చేలా కృషి చేస్తున్నారని సత్యానందరావు అన్నారు.

## విద్యార్థులకు నులిపురుగుల మందును పంపిణీ చేసిన ఎమ్మెల్యే గద్దె రామమోహన్



విజయవాడ (చైతన్యరథం): శరీరంలో నిస్సత్తువ కలిగించే నులి పురుగులను నిర్మూలించే నులిపురుగుల మందులను ప్రతి విద్యార్థి తీసుకుని చక్కటి ఆరోగ్యాన్ని సొంతం చేసుకోవాలని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ చెప్పారు. తూర్పు నియోజకవర్గ పరిధిలోని 12వ డివిజన్ సంజయ్ గాంధీ కాలనీలోని సంజీవయ్య ప్రభుత్వ పాఠశాల ఆవరణలో జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు నులిపురుగుల మందులను పంపిణీ కార్యక్రమం బుధవారం ఉదయం జరిగింది. ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ... చిన్నతనంలో శరీరంలో నులిపురుగులు చేరడం వల్ల శరీరంలో నిస్సత్తువ, రక్తహీనత వల్ల శరీరంలో అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని దీనివల్ల చదువుపై దృష్టి పెట్టలేరని అన్నారు. అందువల్ల ప్రతి ఒక్క చిన్నారి ఈ మందులను ఆరు నెలలకు ఒక సారి తప్పకుండా తీసుకోవాలని చెప్పారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారని చెప్పారు. డాక్టర్ ఎం.డి. ఉస్మాన్ మాట్లాడుతూ... ఉచితంగా అందచేస్తున్న ఈ నులిపురుగుల మందులను ప్రతి విద్యార్థి తీసుకోవాలని చెప్పారు. దీనివల్ల శరీరంలోని ఉన్న నులిపురుగులు బయటకు రావడంతో శరీరం ఆరోగ్యంగా తయారవుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దత్తాచారి, డాక్టర్ మోతిబాబు, స్కూల్ హెచ్. ఎం. ఏకాంబరం, శాయన సత్యనారాయణ, మేదరమెట్ల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# చిత్తశుద్ధి లేని పూజలేల? జగన్ రెడ్డి

◆లడ్డూ విషయంలో జరిగిన తప్పును కప్పిపుచ్చుకునేందుకు కొత్త ఎత్తుగడ

◆పాప ప్రక్షాళన పేరుతో ఈనెల 28న ఆలయాల్లో పూజలంటూ హడావిడి

◆మండిపడ్డ టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మన్నవ మోహనకృష్ణ



అమరావతి (చైతన్యరథం): కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామి వారి సన్నిధిలో గత ఐదేళ్ల పాటు ఘోరాతి ఘోరమైన పాపాలు చేసిన వైసీపీ... చేసిన తప్పులను కప్పిపుచ్చుకునేందుకు మరో డ్రామాకు తెర తీసిందని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి మన్నవ మోహనకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల్ని మభ్య పెట్టేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ఆలయాల్లో పూజలంటూ జగన్‌రెడ్డి నయా డ్రామాకు తెర తీశారని వ్యాఖ్యనించారు. పాపప్రక్షాళన పేరుతో ఈ నెల 28న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని దేవాలయాల్లో పూజలు చేయాలని జగన్ పిలుపు ఇవ్వడం చూస్తుంటే 'ఆత్మశుద్ధిలేని యాచార మదిమేల' అనే వేమన శతకం గుర్తుకు వస్తుందన్నారు. 'మనసు నిర్మలంగా లేకుండా దుర్బుద్ధితో చేసే అచారం ఎందుకు? అపనమ్మకంతో దూరాలోచనలతో చేసే పూజలు ఎందుకు?' అని మోహనకృష్ణ ప్రశ్నించారు. ఈ మేరకు బుధవారం గుంటూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో మోహనకృష్ణ మాట్లాడుతూ... గడిచిన ఐదేళ్లుగా తిరుమల పవిత్రతను, స్వామివారి ప్రసాదం విశిష్టతను, వేంకటేశ్వరస్వామి వైభవాన్ని, టీటీడీ పేరు ప్రఖ్యాతులను, స్వామివారి ప్రసాదమైన లడ్డూ పవిత్రత గురించి వైసీపీ ప్రభుత్వం ఏనాడైనా ఆలోచించిందా? ఆలోచించి ఉంటే ఇన్ని ఘోరమైన తప్పిదాలు ఎందుకు జరిగాయి అని నిలదీశారు. దేవుడి పేరు చెప్పి దోచుకోవడమే లక్ష్యంగా తిరుమల కొండను సర్వం భ్రష్టుపట్టించారని మండిపడ్డారు. "ఏ మతాన్ని ఆచరించినా... ఏ దేవుడ్ని పూజించినా హిందూ సంప్రదాయాన్ని కూడా గౌరవించాల్సిన బాధ్యత జగన్మోహన్‌రెడ్డిపై ఉంది. కానీ అందుకు భిన్నంగా మొదటి నుంచి కూడా టీటీడీ పవిత్రతను ఉద్దేశపూర్వకంగా దెబ్బతీశారు. టీటీడీ బోర్డును రాజకీయ ఉపాధి కేంద్రంగా మార్చేశారు. చట్టప్రకారం టీటీడీ ఛైర్మన్‌తో సహా 18 మంది సభ్యులు మాత్రమే ఉండాలి. కానీ 81 మంది సభ్యులతో బోర్డును నింపారు. దీనిపై భక్తులు హైకోర్టును ఆశ్రయించడంతో 23 మందికి కుదించారు. స్వామివారికి పట్టువస్త్రాలను సమర్పించేటప్పుడు సతీసమేతంగా వెళ్లడం ఆచారం. అది జరగకపోగా ఏకంగా కోట్ల రూపాయలతో టీటీడీ సెట్టింగ్‌నే తాడేపల్లి ప్యాలెస్‌లో వేసుకున్నారు. అన్యమతస్థులు శ్రీవారి దర్శనానికి వెళ్లేటప్పుడు డిక్లరేషన్ ఇవ్వాలనే నిబంధనను ఉల్లంఘించారు. పాదరక్షలతో జగన్ తిరుమల మాఢవీధుల్లో తిరిగారు. బాబాయి వైవీ సుబ్బారెడ్డి సతీమణి చేతిలో ఎప్పుడూ బైబిల్ ఉంటుంది. శ్రీవారి మండపంలో కూర్చొని జగన్మోహన్ రెడ్డి పేరుతో గోవింద నామాలు వల్లెవేశారు. పింక్ డైమండ్ అంటూ దుష్ప్రచారం చేశారు. తిరుమలలో అన్యమతస్థులను నియమించారు. బస్సు టిక్కెట్లపై అన్యమత ప్రచారం చేశారు. టీటీడీ వెబ్ సైట్‌లో అశ్లీల లింక్‌లు, కొండపై అన్యమత గుర్తులతో తిరుమల పవిత్రతను దెబ్బతీశారు. నిబంధనలకు విరుద్ధంగా వైసీపీ నాయకులు, మంత్రులు వందలాది మందిని వెంటబెట్టుకుని వెళ్లి వీఐపీ దర్శనాలు చేయించారు. సామాన్య భక్తులు గంటల తరబడి క్యూలైన్లలో ఉంచి తీవ్ర అసౌకర్యానికి గురిచేశారు. శ్రీవారి అన్న ప్రసాదాలను కల్తీ చేశారు. ఇలా ఒక్కటేమిటి అనేక పాపాలు చేసి వైసీపీ నాయకులు... ఇప్పుడు దొంగ పూజలు చేస్తే పాపాలు పోతాయా? వంద ఎలుకలు తిన్న పిల్లి తీర్థయాత్రలు చేసినట్లు ఇప్పుడు పాపప్రక్షాళన పేరుతో హడావిడి చేయడం విడ్డూరంగా ఉంది. ఏమాత్రం వైసీపీ నేతలకు చిత్తశుద్ధి ఉన్నా ఇలాంటి డ్రామాలు కట్టిపెట్టి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిట్ విచారణకు సహకరించాలి. చేసిన తప్పులకు శిక్ష అనుభించాలి. లేదంటే ప్రజలు క్షమించినా ఆ దేవుడు మిమ్మల్ని క్షమించడు." అని మోహనకృష్ణ హితవు పలికారు.

# ప్రతి ఇంటి పెద్దకొడుకు చంద్రబాబు

◆ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్



గుంటూరు (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రతి ఇంటికి పెద్ద కొడుకు నిర్వహించే బాధ్యతను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తీసుకొని అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తున్నారని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ అన్నారు. బుధవారం గుంటూరు పట్టణంలోని 12వ వార్డులో శ్రీలాల్ జాన్ భాష కళ్యాణ మండపంలో "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే నసీర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తొలిరోజే పెన్షన్లు పెంచటానికి, అన్నా క్యాంటీన్లు తిరిగి ఏర్పాటు చేయటానికి, యువతకు నైపుణ్య శిక్షణ కల్పించి స్వయం ఉపాధి అందించటానికి డీఎస్సీ నోటిఫికేషన్ ద్వారా 16,437 ఉపాధ్యాయ ఖాళీలు పూర్తి చేయటానికి సంతకాలు చేశారని ఎమ్మెల్యే నసీర్ అన్నారు. ప్రజలకు నిద్ర లేకుండా చేసిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దుచేసి ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించారు. 1674.47 కోట్ల ధాన్యం కొనుగోలు బకాయిలను చెల్లించి అన్నదాతను ఆదుకున్నారు, అలాగే కొన ఊపిరితో ఉన్న స్థానిక సంస్థలకు 1452 కోట్లు ఇచ్చి పంచాయతీలకు ప్రాణం పోశారని ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ అన్నారు. విజయవాడ నగరం వరదలలో విలవిలలాడుతుంటే పది రోజులపాటు బస్సులోనే ఉండి ప్రజలను తండ్రి లాగా కాపాడుకున్నారని ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ అన్నారు. ఐదు రూపాయలకే పేదవాడికి పట్టెడన్నం పెట్టే 175 అన్నా క్యాంటీన్‌లను పున ప్రారంభించారని, ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతినెలా ఒకటో తేదీన జీతాలు అందిస్తున్నామని సంక్షోభములోనూ సంక్షేమం అందించి, అభివృద్ధి కూడా ఆరంభించి మొదటి వంద రోజుల పాలనలోనే "ఇది మంచి ప్రభుత్వం" అనిపించుకున్నదని ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ సజీలా, డిప్యూటీ కమిషనర్ వెంకటకృష్ణ, కార్పొరేటర్ చిష్టి, క్లస్టర్ ఇన్‌ఛార్జ్ హఫీజ్, జనసేన నాయకులు దుర్గాప్రసాద్, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# రవాణా కమిషనర్ సిన్హాను కలిసిన ఎంపి కేశినేని శివనాథ్

◆సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి

విజయవాడ (చైతన్యరథం): రాష్ట్రంలోని రవాణా రంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) రాష్ట్ర రవాణాశాఖ కమిషనర్ మనీష్ కుమార్ సిన్హాను కమిషనర్ కార్యాలయంలో బుధవారం కలిశారు. ఎంపి కేశినేని శివనాథ్ ఆధ్వర్యంలో కృష్ణ జిల్లా లారీ ఓనర్స్ అసోసియేషన్ నాయకులు ట్రాన్స్ పోర్ట్ కమీషనర్ మనీష్ కుమార్ సిన్హాకు రవాణా రంగంలోని సమస్యలు పరిష్కరించి లారీ ఓనర్స్ ను ఆదుకోవాల్సిందిగా కోరారు. అలాగే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి కూడా రవాణా సమస్యలపై వినతిపత్రం ఇచ్చినట్లు తెలిపారు. ఎం.పి కేశినేని శివనాథ్ అభ్యర్థనపై ట్రాన్స్‌పోర్ట్ కమీషనర్ మనీష్ కుమార్ సిన్హా సానుకూలంగా స్పందించారు. తమ పరిధిలోని వాటిని తాము పరిష్కరిస్తామని, ఆర్థికపరమైన అంశాలను ఆర్థికశాఖకు పంపిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వై.వి. ఈశ్వరరావు, ది కృష్ణా డిస్ట్రిక్ట్ లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నాగుమోతు రాజా, ప్రధానకార్యదర్శి అల్లాడ వీరవెంకట సత్యనారాయణ, కృష్ణా డిస్ట్రిక్ట్ ట్రైలర్స్ ఓనర్స్ అసోసియేషన్ కార్యదర్శి సూరపనేని సురేష్, కృష్ణా డిస్ట్రిక్ట్ లారీ ఓనర్స్ ఫౌండేషన్ కోశాధికారి అనుమకొండ హరివెంకట సురేష్ , సహాయకార్యదర్శి వత్సవాయి కృష్ణంరాజు పాల్గొన్నారు.

# ప్రజల చేత శభాష్ అనిపించుకున్న ప్రభుత్వమిది

◆ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న వై.వి.బి

ఉయ్యూరు (చైతన్యరథం): వందరోజుల పాలనలో అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వై.వి.బి.రాజేంద్ర ప్రసాద్ వెల్లడించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు పూర్తయిన సందర్భంగా బుధవారం ఉయ్యూరు నగరపంచాయితీ పదమూడవ వార్డులో నిర్వహించిన "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమంలో పాల్గొని వందరోజుల కూటమి ప్రభుత్వ పాలనలో అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఇంటింటికీ వెళ్లి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ... గత వైసీపీ పాలనలో ఏర్పడిన దారుణ పరిస్థితులను అధిగమించి ప్రజలకు ఇచ్చిన హామీలైన సామాజిక భద్రత పెన్షన్ల పెంపు, ఉచిత ఇసుక, అన్న క్యాంటీన్ల, పునఃప్రారంభం, మెగా డీఎస్సీ నోటిఫికేషన్, ల్యాండ్ టైటలింగ్ యాక్ట్ రద్దు వంటి హామీలను అమలు చేసి కూటమి ప్రభుత్వం ప్రజల చేత శభాష్ అనిపించుకుందన్నారు. రాబోయే రోజుల్లో సూపర్ సిక్స్ పథకాలు అమలు దిశగా ముందడుగు వేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మైనారిటీ సెల్ రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ అజ్మతుల్లా, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి రాజులపాటి ఫణి, వార్డు కౌన్సిలర్ పైలా శ్రీను, టీడీపి నాయకులు బూరెల నరేష్, మీసాల అప్పల నాయుడు, జగరోతు లక్ష్మణ, పామర్తి శివ, జనసేన నాయకులు గిరిడి వెంకటేష్, మహాలక్ష్మి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పేద కుటుంబానికి బాసటగా నిలిచిన ఎంఎస్ రాజు

మడకశిర (చైతన్యరథం): మండలం హెచ్‌ఆర్ పాళ్యం గ్రామంలో 24 గంటలు గడవకముందే ఇచ్చిన మాట ప్రకారం ఇంటి పట్టా, ఇల్లు నిర్మాణం కోసం భూమి పూజ చేశారు మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మడకశిర తెలుగుదేశంపార్టీ ఇన్‌ఛార్జ్ మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి. మడకశిర మండలం హెచ్‌ఆర్ పాళ్యం గ్రామంలో నిరుపేద కుటుంబ బాత్రూంలో ఏడు సంవత్సరాల నుండి



నివాసం ఉంటున్నారని పత్రిక మీడియా ద్వారా వెలుగులోకి రావడంతో మనసున్న ఎమ్మెల్యే ఎంఎస్ రాజు వెంటనే స్పందించి జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి ఆ పేద కుటుంబానికి కొత్త ఇంటి నిర్మాణానికి కావాల్సిన భూమిని, నిర్మాణానికి కావాల్సిన నిధులు మంజూరు చేయించారు. దీంతో ఆ కుటుంబ సభ్యుల ఆనందానికి అవధులు లేకుండా పోయింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, హౌసింగ్ డిఈ, సిబ్బంది, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భారత్-బంగ్లాదేశ్ రెండో టెస్ట్ రద్దు?



బంగ్లాదేశ్‌తో రెండు టెస్టుల సిరీస్‌లో శుభారంభం చేసిన టీమిండియా.. మరో ఆసక్తికర పోరుకు సిద్ధమైంది. శుక్రవారం నుంచి కాన్పూర్ వేదికగా ప్రారంభం కానున్న రెండో టెస్ట్‌లో పర్యాటక బంగ్లాదేశ్‌తో అమీతుమీ తేల్చుకోనుంది. చెన్నై వేదికగా జరిగిన తొలి టెస్ట్‌లో 280 పరుగుల భారీ తేడాతో విజయం సాధించిన టీమిండియా.. రెండో టెస్ట్‌లోనూ బంగ్లాదేశ్‌ను ఓడించాలనుకుంటుంది.

తద్వారా సిరీస్‌ను 2-0తో క్లీన్ స్వీప్ చేయడంతో పాటు డబ్ల్యూటీసీ పాయింట్స్ టేబుల్‌లో అగ్రస్థానాన్ని మరింత పదిలం చేసుకోవాలనుకుంటోంది. ఇప్పటికే కాన్పూర్ చేరిన టీమిండియా నెట్స్‌లో గంటల కొద్దీ శ్రమిస్తోంది. అయితే ఈ మ్యాచ్‌కు వర్షం ముప్పు పొంచి ఉంది. ఈ మ్యాచ్ తొలి మూడు రోజులు వర్షం అంతరాయం కలిగిస్తోందని వాతావరణ శాఖ పేర్కొంది.

గత మూడు రోజులుగా కాన్పూర్ నగరం ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరవుతోంది. వర్షమే ఆ నగర ప్రజలకు కాస్త రిలీఫ్ ఇవ్వనుంది. వర్షం కురిస్తే రెండో టెస్ట్‌కు అంతరాయం కలగనుంది. వాతావరణ శాఖ అంచనాల ప్రకారం.. మ్యాచ్ ప్రారంభమయ్యే శుక్రవారం రోజు అయితే 93 శాతం వర్షం వచ్చే ఛాన్స్ ఉంది. గరిష్ట ఉష్ణోగ్రత 31 డిగ్రీల సెల్సియస్‌గా ఉండనుంది.

శనివారం అయిన రెండో రోజు 83 శాతం వర్షం వచ్చే అవకాశం ఉంది. సాయంత్ర వేళలో భారీ ఉరుములతో వర్షం వచ్చే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. మూడో రోజు అయిన ఆదివారం మాత్రం 59 శాతం వర్షం పడే ఛాన్స్ ఉంది. ఆకాశాన్ని మబ్బులు కమ్మేయనున్నాయి. నాలుగు, ఐదో రోజు మాత్రం వర్ష సూచన లేదు.

తొలి మూడు రోజులు వర్షం కురిసినా.. కాస్త ఆట సాధ్యమైతే చివరి రెండు రోజుల ఆటతో ఫలితం తేలనుంది. అయితే భారీ వర్షం కురిస్తే మైదానం చిత్తడిగా మారి ఆటకు ఆటంకం కలిగే ప్రమాదం ఉంది. ఈ వర్ష సూచన భారత అభిమానులను కలవరపెడుతోంది. వర్షం కారణంగా ఈ మ్యాచ్ రద్దయినా.. డ్రాగా ముగిసినా సిరీస్ భారత్ కైవసం అవుతుంది. కానీ డబ్ల్యూటీసీ ఛాంపియన్‌షిప్ 2025 పాయింట్స్ టేబుల్‌లో భారత అగ్రస్థానం మరింత పదిలం కాదు. డబ్ల్యూటీసీ ఫైనల్ చేరాలంటే తర్వాత ఆడే 8 మ్యాచ్‌ల్లో తప్పక 6 మ్యాచ్‌లు గెలవాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.

**నిరసన సెగ..**

హిందూ మహా సభ నిరసన సెగతో కాన్పూర్ మైదానం వద్ద భారీ భద్రత ఏర్పాటు చేస్తున్నారు. బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులు జరుగుతున్నాయనే కారణంతో ఈ సిరీస్‌ను అడ్డుకోవాలని హిందూ మహాసభ నిరసనలు చేపట్టాలని నిర్ణయించుకున్న విషయం తెలిసిందే. హిందూమహా సభ ఉపాధ్యక్షుడు జయవీర్ భరద్వాజ్ నిరసనలు గురించి మాట్లాడుతూ.. బంగ్లాదేశ్‌లో హిందువులపై, దేవాలయాలపై దాడులు జరుగుతున్నాయని, దీనికి వ్యతిరేకంగా గ్వాలియర్‌లో నిరసనలు చేపడతామని చెప్పారు.

గ్వాలియర్ వేదికగా తొలి టీ20 జరగనుంది. అయితే కాన్పూర్‌లోనూ కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశారు. హోటల్ నుంచి మైదానం వరకు, ఇరు జట్ల ఆటగాళ్లకు మూడంచెల భద్రత ఏర్పాటు చేస్తున్నామని కాన్పూర్ పోలీస్ కమీషనర్ హరీష్ చందర్ చెప్పారు. యాంటీ టెర్రరిజం స్క్వాడ్‌క భద్రత బాధ్యతలు చూస్తాయని తెలిపారు. నిరసనలు తెలిపేందుకు ప్రయత్నిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

స్టేడియంలో రిపేర్లు కూడా ఉన్నట్లు తెలుస్తోంది. స్టేడియంలోని సీ బాల్కానీ సీట్లను పూర్తిగా అమ్మలేదని తెలుస్తోంది. కొన్ని టికెట్స్ మాత్రమే అమ్మినట్లు స్టేడియం వర్గాలు పేర్కొన్నాయి.



## ఐసీసీ టెస్ట్ ర్యాంకింగ్స్‌లో దుమ్మురేపిన యశస్వి జైస్వాల్

ఐసీసీ టెస్ట్ ర్యాంకింగ్స్‌లో టీమిండియా యువ ఓపెనర్ యశ్వసి జైస్వాల్ దుమ్మురేపాడు. ఒక స్థానాన్ని మెరుగు పరుచుకొని ఐదో స్థానంలో నిలిచాడు. భారత్ తరఫున టాప్ ర్యాంక్ కలిగిన బ్యాటర్‌గా నిలిదాడు. బంగ్లాదేశ్‌తో చెన్నై వేదికగా జరిగిన తొలి టెస్ట్‌లో యశస్వి జైస్వాల్ హాఫ్ సెంచరీతో సత్తా చాటాడు.

ఈ ప్రదర్శనతోనే ఒక స్థానాన్ని మెరుగుపరుచుకొని టాప్ 5 ర్యాంక్ అందుకున్నాడు. మరోవైపు బంగ్లాదేశ్‌తో తొలి టెస్ట్‌లో దారుణంగా విఫలమైన టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ, కెప్టెన్ రోహిత్ శర్మ ఐదేసి స్థానాలు దిగజారారు. రోహిత్ 10వ స్థానంలో నిలవగా.. కోహ్లీ 12వ స్థానంలో నిలిచాడు.

ఈ మ్యాచ్‌లో శతకంతో రాణించిన రిషభ్ పంత్ తన ఆరో ర్యాంక్‌ను నిలబెట్టుకోగా.. శుభ్‌మన్ గిల్ 5 స్థానాలు మెరుగు పరుచుకొని 14వ స్థానంలో నిలిచాడు. న్యూజిలాండ్ మాజీ కెప్టెన్ కేన్ విలియమ్సన్ అగ్రస్థానంలో కొనసాగుతుండగా.. డారిల్ మిచెల్ రెండో స్థానంలో నిలిచాడు. ఆస్ట్రేలియా స్టార్ బ్యాటర్ స్టీవ్ స్మిత్ ఐదో స్థానంలో నిలవగా.. ఉస్మాన్ ఖవాజా ఏడో స్థానంలో నిలిచాడు.

పాకిస్థాన్ స్టార్ బ్యాటర్ మహమ్మద్ రిజ్వాన్, ఆసీస్ స్టార్ మార్నస్ లబుషేన్ 8,9వ స్థానాల్లో కొనసాగుతున్నారు. పాకిస్థాన్ మాజీ కెప్టెన్ బాబర్ ఆజామ్ 11వ స్థానంలో నిలిచాడు. బౌలింగ్ విభాగంలో అశ్విన్, జస్‌ప్రీత్ బుమ్రా తమ టాప్ ర్యాంకులను నిలబెట్టుకోగా.. జడేజా ఒక స్థానాన్ని మెరుగుపరుచుకొని 6వ స్థానానికి చేరాడు.

బంగ్లాతో తొలి టెస్ట్‌లో అశ్విన్ 6వికెట్లతో పాటు బ్యాటింగ్‌లో శతకం సాధించాడు. బుమ్రా.. తొలి ఇన్నింగ్స్‌లో 4, రెండో ఇన్నింగ్స్‌లో ఓ వికెట్‌తో మొత్తం ఐదు వికెట్లు పడగొట్టాడు. ఈ ప్రదర్శన వారి ర్యాంకులు చెదరకుండా చేసింది. తొలి టెస్ట్ ఆడని కుల్దీప్ యాదవ్ ఒక స్థానం కోల్పోయి 16వ స్థానంలో నిలిచాడు.

ఆల్‌రౌండర్ల ర్యాంకింగ్స్‌లో రవీంద్ర జడేజా, రవిచంద్రన్ అశ్విన్ తమ టాప్2 ర్యాంకులను నిలబెట్టుకున్నారు. అక్షర్ పటేల్ 6వ స్థానంలో కొనసాగుతుండగా.. బంగ్లాదేశ్ ప్లేయర్ షకీబ్ అల్ హసన్ తన రెండో ర్యాంక్‌ను నిలబెట్టుకున్నాడు.

## కోహ్లీ మా జట్టులో ఉంటే చాలు: అఫ్గాన్ కెప్టెన్



గతేడాది జరిగిన వన్డే వరల్డ్ కప్ నుంచి అఫ్గానిస్థాన్ జట్టు అద్భుత ప్రదర్శన చేస్తుంది. వన్డే ప్రపంచకప్-2023లో ఇంగ్లండ్, పాకిస్థాన్ జట్లను మట్టికరిపించింది. ఇక ఈ ఏడాది జరిగిన టీ20 వరల్డ్ కప్‌లో సంచలనాలు నమోదు చేసింది. బలమైన ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌ను ఓడించి సెమీఫైనల్స్‌కు అర్హత సాధించింది. తాజాగా దక్షిణాఫ్రికాపై వన్డే సిరీస్‌ను నెగ్గింది.

ఇటీవల దక్షిణాఫ్రికాతో జరిగిన మూడు వన్డేల సిరీస్‌ను అఫ్గాన్ 2-1తో కైవసం చేసుంది. సౌతాఫ్రికాపై తొలిసారి ద్వైపాక్షిక సిరీస్ గెలిచింది. ఈ విజయంలో అఫ్గానిస్థాన్ కెప్టెన్ హష్మతుల్లా షాహిది కీలక పాత్ర పోషించాడు. జట్టులో ఆత్మ విశ్వాసాన్ని నింపుతూ ముందుకు నడిపించి విజ యాలు అందుకున్నాడు. అయితే తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న హష్మతుల్లా కీలక వ్యాఖ్యలు చేశాడు.

'అఫ్గానిస్థాన్ జట్టులో తీసుకువచ్చే అవకాశం ఉంటే ఏ భారత క్రికెటర్‌ను ఎంపిక చేసు కుంటారు?' అని యాంకర్ అడిగిన ప్రశ్నకు హష్మ తుల్లా షాహిది ఆసక్తికర సమాధానం ఇచ్చాడు. టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ, ప్రపంచ అత్యు త్తమ బౌలర్ జస్‌ప్రీత్ బుమ్రాలలో ఎవరిని ఎంచు కోకుండా స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీని సెలక్ట్ చేసుకున్నాడు. దానికి వివరణ కూడా ఇచ్చాడు.

"మా జట్టులో విరాట్ కోహ్లీ ఉండాలని అనుకుంటున్నాను. అతని ప్రదర్శన, సాధించిన గణాంకాలను చూడండి.. అద్భుతంగా ఉంటాయి. కోహ్లీ 50 వన్డే సెంచరీలు సాధించాడు. 50 సెంచరీలు అని చెప్పడం సులభమే, కానీ ఆ ఘనతను సాధించడం ఎంతో కష్టతరం. అతనే ఏంటో తాను సాధించిన గణాంకాలు, రికార్డులే చెబుతాయి. కోహ్లీ మా జట్టులో ఉంటే ఎంతో ఆనందిస్తా" అని హష్మతుల్లా షాహిది పేర్కొన్నాడు.



35 ఏళ్ల విరాట్ కోహ్లీ భారత్ తరఫున 114 టెస్టులు, 295 వన్డేలు, 125 టీ20లు ఆడాడు. టెస్టుల్లో 48.74 సగటుతో 8871 పరుగులు చేశాడు. 29 శతకాలు బాదాడు. ఇక వన్డే ఫార్మాట్‌లో 58.18 సగటుతో 13906 పరుగులు సాధించాడు. 50 వన్డే సెంచరీలు నమోదుచేశాడు. ఇటీవల రిటైర్మెంట్ ప్రకటించిన టీ20 ఫార్మాట్‌లో కోహ్లీ 48.7 సగటుతో 4188 పరుగులు చేశాడు. ఓ సెంచరీ బాదాడు.

## ఐపీఎల్ 2025: నో ఆర్‌టీఎమ్ కార్డ్.. ఐదుగురికి ఛాన్స్..!

*బీసీసీఐ రిటెన్షన్ రూల్స్ ఇవే..!*



ఐపీఎల్ 2025 మెగా వేలానికి సంబంధించిన రిటెన్షన్ పాలసీని భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) ఖరారు చేసినట్లు తెలుస్తోంది. బుధవారం బెంగళూరు వేదికగా జరిగిన బీసీసీఐ 93వ సాధారణ సర్వసభ్య సమావేశం(ఏజీఎం)లో రిటెన్షన్ రూల్స్‌ను ఫైనలైజ్ చేసినట్లు సమాచారం. ఫ్రాంచైజీలు కోరిన ఆర్‌టీమ్ కార్డ్‌ను బీసీసీఐ తిరస్కరించినట్లు తెలుస్తోంది.

అతి త్వరలోనే బీసీసీఐ ఐపీఎల్ 2025 రిటెన్షన్ పాలసీని అధికారికంగా ప్రకటించనుంది. ఓ జాతీయ వెబ్‌సైట్ కథనం ప్రకారం.. కొత్త రిటెన్షన్ పాలసీలో ఐదుగురి ఆటగాళ్లను రిటెన్ చేసుకోవచ్చు. గత మెగా వేలంలో లాగానే ఆర్‌టీమ్ కార్డ్స్‌కు అవకాశం లేదు. రిటెన్షన్ పాలసీని రూపొందించే ముందు బీసీసీఐ 10 ఫ్రాంచైజీల ఓనర్లతో సమావేశమై వారి సూచనలు, సలహాలు తీసుకున్నది.

ఈ సమావేశంలో ఆయా ఫ్రాంచైజీలు భిన్నమైన వాదనలు వినిపించినట్లు వార్తలు వచ్చాయి. కొందరు మెగా వేలం అవసరం లేదంటే.. మరికొందరు కావాలని, 8 మంది ఆటగాళ్లను రిటైన్ చేసుకునే అవకాశం ఇవ్వాలని, ఆర్‌టీమ్ కార్డ్స్ ఇవ్వాలని డిమాండ్ చేసినట్లు ప్రచారం జరిగింది. బీసీసీఐ మాత్రం ఇవేవి పట్టించుకోకుండా ఐదుగురు ఆటగాళ్లను రిటైన్ చేసుకునే విధంగా రూల్స్ రూపొందించినట్లు తెలుస్తోంది. రైట్ టు మ్యాచ్ కార్డ్(ఆర్‌టీమ్)తో ఏదైనా జట్టు తమ ఆటగాడిని వేలంలో కొనుగోలు చేస్తే ఆ ధరను చెల్లించి తిరిగి తీసుకోవచ్చు. 2018 ఐపీఎల్ మెగా వేలంలో ఆర్‌టీఎమ్ కార్డ్‌ను చివరిసారిగా ఉపయోగించారు.

ఆ తర్వాత బీసీసీఐ ఆర్‌టీమ్ కార్డ్స్‌ను తొలగించింది. అయితే అప్‌కమింగ్ మెగా వేలంలో ఆర్‌టీఎమ్ కార్డ్స్ రూల్ ప్రవేశ పెట్టాలని మెజార్టీ ఫ్రాంచైజీలు డిమాండ్ చేసాయి. కానీ బీసీసీఐ మాత్రం వారి డిమాండ్ పట్టించుకోలేదు.

## ఢిల్లీ తరఫున బరిలోకి దిగుతున్న విరాట్ కోహ్లీ!

రంజీ ట్రోఫీ 2024-25 సీజన్‌కు ఢిల్లీ సంభావ్య జట్టులో స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ ఉన్నాడు. ఢిల్లీ అండ్ డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోషియేషన్ (డీడీసీఏ) వెల్లడించిన రంజీ ట్రోఫీ ప్రాబబుల్స్‌లో కోహ్లీతో పాటు టీమిండియా వికెట్ కీపర్ రిషభ్ పంత్ కూడా ఉన్నాడు. 2018 తర్వాత ఢిల్లీ సంభావ్య జట్టులో కోహ్లీ పేరు ఉండటం ఇదే తొలిసారి.

విరాట్ కోహ్లీ, పంత్‌తో పాటు నవదీప్ సైని కూడా జాబితాలో ఉన్నాడు. అయితే గత సీజన్‌లో ఢిల్లీ తరఫున ఆడిన ఇషాంత్ శర్మ పేరు జాబితాలో లేదు. డీడీసీఏ 84 మంది ఆటగాళ్లతో జాబితాను విడుదల చేసింది. అక్టోబర్ 11 నుంచి రంజీ ట్రోఫీ ప్రారంభం కానుంది. ఢిల్లీ తమ తొలి మ్యాచ్‌లో ఛండీఘర్‌తో తలపడనుంది. అయితే అక్టోబర్ 16 నుంచి న్యూజిలాండ్‌తో మూడు టెస్టుల సిరీస్ ప్రారంభం కానుంది.

ఈ నేపథ్యంలో ప్రాబబుల్స్‌లో కోహ్లీ, పంత్ పేరు ఉన్నప్పటికీ..వాళు ఛండీఘర్ మ్యాచ్‌కు అందుబాటులో ఉండటంపై స్పష్టత లేదు. "జాబితాలో ఉన్న ఆటగాళ్లకు సెప్టెంబర్ 26న ఫిట్‌నెస్ టెస్టు ఉంటుంది. అంతర్జాతీయ డ్యూటీలో ఉన్న ఆటగాళ్లకు ఫిట్‌నెస్ టెస్టు నుంచి మినహాయింపు ఉంటుంది" అని డీడీసీఏ ఓ ప్రకటనలో పేర్కొంది.

కాగా, కోహ్లీ చివరిగా 2012-13 సీజన్‌లో రంజీ ట్రోఫీ ఆడాడు. అప్పుడు న్యూజిలాండ్‌తో సిరీస్ విజయవంతంగా ముగించిన అనంతరం కోహ్లీ ఉత్తరప్రదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో బరిలోకి దిగాడు. మరోవైపు ఢిల్లీ తరఫున 2015లో అరంగేట్రం చేసిన పంత్ 17 రంజీ మ్యాచ్‌లు ఆడాడు. 2016-17 సీజన్‌లో పంత్ హాట్ టాపిక్‌గా నిలిచాడు. జార్ఖండ్‌తో జరిగిన మ్యాచ్‌లో 48 బంతుల్లో సెంచరీ సాధించాడు.

# భారత్-అమెరికా బంధం మరింత బలపడుతుంది: శ్వేతసౌధం

భారత్‌తో తమ బంధం నానాటికి బలపడుతోందని అమెరికా వెల్లడించింది. శ్వేతసౌధం రెగ్యులర్ ప్రెస్ బ్రీఫింగ్స్‌లో భాగంగా ప్రధాని మోదీ, అధ్యక్షుడు బైడెన్ హయాంలో భారత్-అమెరికా సంబంధాలు ఏ దిశలో ప్రయాణించాయని పీటీఐ ప్రశ్నించింది. దీనికి నేషనల్ సెక్యూరిటీ కమ్యూనికేషన్ అడ్వైజర్ జాన్ కిర్బీ స్పందిస్తూ.. "సంక్షిప్తంగా మా బంధం గురించి చెప్పాలంటే 'బలంగా ఉంది.. మరింత బలపడుతోంది" అని వ్యాఖ్యానించారు.



భారత్‌తో మా ద్వైపాక్షిక బంధం పటిష్టం కావడానికి బైడెన్ ఎంతో కృషి చేశారన్నారు. మా వ్యూహాత్మక బంధాన్ని గత క్వాడ్ సమావేశం సందర్భంగా అత్యున్నత స్థాయికి తీసుకెళ్లామని గుర్తుచేశారు. భారత్‌తో మేం రక్షణ రంగంలోని వివిధ అంశాల్లో సంబంధాలను ఏర్పర్చుకోవాలనుకుంటున్నట్లు తెలిపారు. ఇవి కేవలం భారత ప్రజలనే కాదు.. ఇండో-పసిఫిక్ మొత్తాన్ని సురక్షితంగా మార్చేస్తాయన్నారు. ఈ చర్చల్లో మోదీ చేర్చిన అంశాలను బైడెన్ అభినందించారన్నారు.

"మోదీ ఆ ప్రాంతం (ఇండో పసిఫిక్) వద్దే ఉంటారు? అయనకు అక్కడి పరిస్థితులపై అవగాహన ఉంది. ఓ అద్భుతమైన ప్రజాస్వామ్య దేశానికి అధినేత. అందుకే.. బైడెన్ హయాంలో గర్వపడే అంశాల్లో భారత్‌తో బంధం బలోపేతం కూడా ఒకటి. ఇది కేవలం ఇరుదేశాల బంధం కాదు.. బలమైన ద్వైపాక్షిక అనుబంధం" అని వ్యాఖ్యానించారు.

క్వాడ్ బృందంలో భారత్ వాస్తవిక సహకార భాగస్వామి అని కిర్బీ పేర్కొన్నారు. అది కేవలం భద్రతకే పరిమితం కాదని.. ఆర్థిక, టెక్నాలజీ, క్లీన్ ఎనర్జీ, అంతర్జాతీయ పెట్టుబడులు, ఇంకా చాలా అంశాలకు విస్తృతమైందన్నారు.

క్వాడ్ సదస్సు సందర్భంగా 'విల్మింగ్టన్ డిక్లరేషన్' పేరుతో సభ్యదేశాల నేతలు సంయుక్త ప్రకటన విడుదల చేశారు. నాలుగు దేశాల కూటమి బలం మునుపటి కంటే పెరిగిందని క్వాడ్ పేర్కొంది. మంచికి ఇదొక శక్తిగా నిలుస్తోందని, ఇండో-పసిఫిక్ ప్రాంతానికి సానుకూల ఫలితాలను అందిస్తుందని తెలిపింది. దాపరికం లేని అంతర్జాతీయ వ్యవస్థ, మానవ హక్కుల పరిరక్షణ, చట్టబద్ధ పాలన, ప్రజాస్వామ్య విలువలు, సార్వభౌమత్వం, ప్రాదేశిక సమగ్రతలకు కట్టుబడి ఉంటామని, ఐరాస సహా ఎలాంటి ప్రపంచ వేదికల ద్వారా బలప్రయోగానికి పాల్పడబోమని పేర్కొంది. క్యాన్సర్‌పై మూకుమ్మడి పోరుకు సహకరించుకుంటామని తెలిపింది.

## పుతిన్ తనంతటతాను ఆగరు

**- ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ కీలక వ్యాఖ్యలు**



రెండేళ్లకు పైగా సాగుతోన్న రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ఎప్పుడు ముగుస్తుందా అని ప్రపంచమంతా ఎదురుచూస్తోంది. ఈ యుద్ధాన్ని పూర్తిగా ముగించేందుకు రెండోదఫా శాంతిసదస్సును నిర్వహించేందుకు సిద్ధం అవుతున్నామని, దానికి ఇప్పటికే భారత్‌ను ఆహ్వానించామని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ అన్నారు. ఐరాస భద్రతా మండలి సమావేశంలో భాగంగా ఆయన ప్రసంగించారు. ఎన్నో అంతర్జాతీయ నేరాలకు పాల్పడుతోన్న రష్యా అధ్యక్షుడు పుతిన్.. తనంతట తాను ఆగరని విమర్శించారు.

"రష్యా యుద్ధాన్ని ఆపాలని నిజంగా కోరుకుంటే ఏం చేయాలో అందరికీ తెలుసు. అందుకోసం ఎలాంటి అనవసర విభజనలు సృష్టించకుండా ఐక్యతతో పనిచేయడం అవశ్యకం. యుద్ధాన్ని పూర్తిగా ముగించడానికి రెండోదఫా శాంతి సదస్సు నిర్వహించాల్సిన అవసరం ఉంది. ఆ సదస్సుకు యూఎన్ ఛార్టర్ను గౌరవించే అన్ని ప్రధాన దేశాలకు మేం ఆహ్వానం పంపాం. చైనా, బ్రెజిల్‌ను ఆహ్వానించాం. భారత్‌కు ఇప్పటికే ఆహ్వానం పంపాం. ఈ విషయమై ఆఫ్రికా, లాటిన్, మధ్యప్రాశ్చ, ఐరోపా, సెంట్రల్ ఆసియా, ఉత్తరఅమెరికా, పసిఫిక్ దేశాలతో పనిచేస్తున్నాం. శాంతి ప్రక్రియలో అన్ని దేశాలకు సమాన ప్రాముఖ్యం ఉంది. మొత్తంగా కావాల్సింది శాంతి మాత్రమే. శాంతి సాధనకు అవసరమైన శక్తి ఉంది. కానీ కావాల్పింది సంకల్పమే" అని జెలెన్ స్కీ మాట్లాడారు.

**పుతిన్ తనంతటతాను ఆగరు**

రష్యాతో చర్చలు అనే ఆలోచనను తిరస్కరించిన జెలెన్ స్కీ ఆ దేశాన్ని బలవంతంగా శాంతి ఒప్పందంలోకి తీసుకురావాలని వ్యాఖ్యానించారు. "రష్యా అధ్యక్షుడు పుతిన్ అంతర్జాతీయ నేరాలకు పాల్పడుతున్నారు. ఎన్నో నిబంధనలను ఉల్లంఘించారు. అయన తనంతట తాను ఆగరు. అందుకే ఈ యుద్ధం ఆగదు. ఇది చర్చల ద్వారా సద్దుమణగదు" అని ఉక్రెయిన్ అధ్యక్షుడు. అన్నారు. ఏదోఒకరోజు యుద్ధం ముగిసిందని ఇదే హాల్‌లో మాట్లాడుకుంటామని ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ సైనిక చర్య ముగింపు దిశగా ఐరాస పనిచేస్తుందనే విశ్వాసం వ్యక్తం చేశారు.. ఉక్రెయిన్‌లో శాంతిస్థాపనకు ఎలాంటి తోడ్పాటు అవసరమైనా అందించేందుకు సిద్ధమని భారత ప్రధాని నరేంద్రమోదీ పునరుద్ఘాటించిన సంగతి తెలిసిందే. ఐరాస సమావేశాలకు వచ్చిన వీరిద్దరు సోమవారం న్యూయార్క్‌ 45 నిమిషాల సేపు ద్వైపాక్షికంగా భేటీ అయ్యారు. ఉక్రెయిన్‌లో శాంతి, స్థిరత్వాలు నెలకొనడానికి అన్నివిధాలా మద్దతునిస్తామని తాను భరోసా ఇచ్చినట్లు మోదీ 'ఎక్స్'లో వెల్లడించారు. గత నెలలో ఉక్రెయిన్‌కు తాను వెళ్లినప్పుడు తీసుకున్న నిర్ణయాల అమలుపైనా

సమీక్షించినట్లు చెప్పారు. దీర్ఘకాలం నిలిచేలా శాంతియుత పరిష్కారం కుదిరేందుకు సంపూర్ణంగా అండగా నిలుస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. యుద్ధం ముగిసేది ఎప్పుడనేది కాలమే చెబుతుందని, ఘర్షణకు ముగింపు పలకడంపైనే ప్రపంచ నేతలందరి దృష్టి ఉందని చెప్పారు. భారత్తో వివిధ రంగాల్లో సంబంధాలు బలోపేతం చేసుకోవడానికి తాము చురుగ్గా ప్రయత్నిస్తున్నామని జెలెన్ స్కీ చెప్పారు. తమ సార్వభౌమత్వం, ప్రాదేశిక సమగ్రతకు స్పష్టమైన భరోసా ఇచ్చినందుకు భారత్కు రుణపడి ఉంటానని అన్నారు. ఇరువురు నేతలు భేటీ కావడం గత మూడు నెలల్లో ఇది మూడోసారి.

## కమలాహారిస్ ప్రచార కార్యాలయంపై కాల్పులు

అమెరికాలో నవంబరులో అధ్యక్ష ఎన్నికలు జరగనున్నాయి. అభ్యర్థులుగా ఉపాధ్యక్షురాలు కమలా హారిస్, మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ల బరిలో ఉన్నారు. ఈ క్రమంలో అభ్యర్థులపై దాడులు సంచలనం సృష్టిస్తున్నాయి. తాజాగా కమలాహారిస్ పార్టీ సమన్వయ ప్రచార కార్యాలయంపై గుర్తుతెలియని వ్యక్తులు అర్ధరాత్రి తుపాకులతో దాడులకు తెగబడ్డారు.



పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అరిజోనాలోని డెమోక్రటిక్ పార్టీ సమన్వయ ప్రచార కార్యాలయంపై అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు కాల్పులు జరిపారు. దీంతో కార్యాలయంలోని సిబ్బంది వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు. కార్యాలయం కిటికీల వద్ద నుంచి కాల్పులు జరిపినట్లు అధికారులు తెలిపారు. అర్ధరాత్రి సమయంలో కార్యాలయంలో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పిందన్నారు.

ఇక, ఇటీవల మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై సైతం వరుస కాల్పులు చోటుచేసుకున్న విషయం తెలిసిందే. ఫ్లోరిడాలోని వెస్ట్ పామ్ బీచ్ లో ట్రంప్ గోల్ఫ్ ఆడుతుండగా నిందితుడు హత్యాయత్నం. చేశాడు.. ఫెన్సింగ్ వద్ద నుంచి నిందితుడు తుపాకీతో రావడాన్ని గమనించి భద్రతా బలగాలు -కాల్పులు జరిపి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. రెండు నెలల క్రితం పెన్సిల్వేనియాలో ఎన్నికల సభలో ట్రంప్ ప్రసంగిస్తుండగా కాల్పులు జరిగిన సంగతి తెలిసిందే. ఈ కాల్పుల్లో ట్రంప్ కుడి చెవి పైభాగం నుంచి తూటా దూసుకువెళ్లింది. తాజాగా కమలా హారిస్ ప్రచార -కార్యాలయంపై కాల్పులు జరగడం సంచలనం సృష్టిస్తుంది.

**ఎన్నికల బరిలో కమలాహారిస్ ముందంజ**

మరోవైపు, అధ్యక్ష ఎన్నికల్లో డెమోక్రటిక్ అభ్యర్థి కమలాహారిస్, రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్‌పై ఆసియన్ అమెరికన్ ఓటర్లలో 38 పాయింట్లతో ముందంజలో ఉన్నట్లు తాజా సర్వేలు వెల్లడిస్తున్నాయి. చికాగో విశ్వవిద్యాలయంలో ఎన్ఐఆర్సీ నిర్వహించిన సర్వేకు సంబంధించిన ఫలితాలు విడుదలయ్యాయి. పోల్ ప్రకారం.. ఆసియా అమెరికన్ ఓటర్లలో 66 శాతం మంది హారిస్‌కు మద్దతుగా ఉండగా.. కేవలం 28 శాతం మంది ట్రంప్ నకు మద్దతుగా నిలిచారు. బైడెన్ అభ్యర్థిగా ఉన్నప్పుడు నిర్వహించిన సర్వేలో 40 శాతం బైడెన్‌కు మద్దతు పలకగా.. 31 శాతం మంది ట్రంప్ నకు అనుకూలంగా ఉన్నారు.

## మొస్సాద్ హెడ్‌క్వార్టర్ లక్ష్యంగా హెజ్‌బొల్లా క్షిపణి దాడి

ఇజ్రాయెల్ రాజధాని టెల్‌అవీవ్‌లోని మొస్సాద్ ప్రధాన కార్యాలయం లక్ష్యంగా హెజ్‌బొల్లా ఖాదర్-1 క్షిపణిని ప్రయోగించింది. ఈవిషయాన్ని ఆ సంస్థే స్వయంగా ప్రకటించింది. తమ సంస్థ కమాండర్లపై దాడికి, ఇటీవల పేజర్లు, వాకీటాకీల పేల్చివేతలకు ప్రతీకారంగా ఈ దాడి చేసినట్లు వెల్లడించింది. మరోవైపు ఈ క్షిపణి లెబనాన్ గగనతలం దాటగానే మార్గమధ్యలోనే తమ ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ అడ్డుకొన్నట్లు ఇజ్రాయెల్ దళాలు ప్రకటించాయి. అదే సమయంలో సీ ఆఫ్ గలీల్ దిశగా తమ భూభాగంలోకి ప్రవేశించిన డ్రోన్లను కూడా కూల్చివేశామని వెల్లడించింది. వీటిని ఇరాక్, సిరియా గగనతలం నుంచి ప్రయోగించినట్లు వెల్లడించారు.

బుధవారం ఉదయం కూడా హెజ్‌బొల్లా స్థావరాలపై ఇజ్రాయెల్ దాడులు కొనసాగాయి. ఈనేపథ్యంలో ప్రధాని బెంజమన్ నెతన్యాహు న్యూయార్క్ పర్యటనలో మరోసారి జాప్యం చోటుచేసుకొంది. "లెబనాన్‌పై దాడుల నేపథ్యంలో ప్రధాని నేడు భద్రతా వర్గాలతో చర్చలు జరుపుతారు" అని నెతన్యాహూ కార్యాలయం పేర్కొంది.

**మా మిసైల్ గ్రూప్ కమాండర్ మరణించాడు: హెజొబొల్లా**

మరోవైపు హెజ్ బొల్లా మిసైల్ యూనిట్ కమాండర్ ఇబ్రహీం ఖుబైసీ మరణించినట్లు ధ్రువీకరించింది.



బీరుట్‌పై జరిగిన క్షిపణి దాడిలో చనిపోయి నట్లు తెలిపింది. ఆ సంస్థ దాలా అరుదుగా మాత్రమే హెజ్‌బొల్లా మృతి చెందినవారిని కమాండర్ అని పేర్కొంటుంది. వాస్తవానికి ఈ దాడి జరిగే సమయంలో ఆ సంస్థ రాకెట్ యూనిట్‌కు చెందిన మరి కొందరు కీలక నాయకులు కూడా అక్కడే ఉన్నారు. 2000 సంవత్సరంలో జరిగిన మౌంట్ దోవ్ కిడ్నాప్ హత్యకులకు ఇబ్రహీం బాధ్యుడు. ఈ ఘటనలో ఇజ్రాయెల్ ముగ్గురు స్టాఫ్ సార్జెంట్లను కోల్పోయింది. వీరి మృతదేహాలు 2004లో దొరికాయి. హెజాబొల్లాకు చెందిన పలు రాకెట్ యూనిట్లకు ఇబ్రహీం చీఫ్. వీటిల్లో లక్ష్యాలను గురిచూసి దాడిచేసే ప్రిసైజ్ మిసైల్స్ కూడా అతడి అధీనంలోనే ఉంటాయి.

## భారత్, చైనాది కష్టమైన చరిత్ర: విదేశాంగమంత్రి జైశంకర్

చైనా, భారత్‌కు మధ్య ఉన్న సంబంధాల గురించి విదేశాంగమంత్రి జైశంకర్ ఆసియా సొసైటీ పాలసీ ఇన్‌స్టిట్యూట్‌లో ప్రసంగించారు. చైనా, భారత్ మధ్య స్పష్టమైన ఒప్పందాలు ఉన్నప్పటికీ కొవిడ్ సమయంలో డ్రాగన్ బలగాలు సరిహద్దు రేఖ వద్ద ఉల్లంఘనలకు పాల్పడ్డాయని ఆయ న పేర్కొన్నారు. ఇరుదేశాల మధ్య 75శాతం సమస్యలు పరిష్కృతమయ్యా యని.. కానీ అది నిష్క్రమణ విషయంలో మాత్రమేనని వెల్లడించారు.



1962లో వివాదం సహా భారత్, చైనాది కష్టమైన చరిత్ర చైనాతో సరిహద్దు సమస్యలు 75శాతం పరి ష్కారమయ్యాయని నేను చెప్పినప్పుడు.. అది సమస్యలో ఒక భాగం మాత్రమే. ఈ తీవ్రతను తగ్గించాలంటే పెట్రోలింగ్‌లో ఇంకా కొన్ని సమస్యలు పరిష్క రించాల్సి ఉంది. ప్రస్తుతం పెట్రోలింగ్ ప్రధాన సమస్య. ఇరుదేశాల మధ్య స్పష్టమైన ఒప్పందాలు ఉన్నప్పటికీ చైనా దళాలు వాటిని ఉల్లంఘిస్తూ వాస్తవ నియంత్రణ రేఖ వద్ద పెద్ద సంఖ్యలో బలగాలను మోహరిస్తున్నాయి" అని అన్నారు.

**ఆసియా భవిష్యత్తుకు కీలకమైనది..**

ఆసియాతో పాటు ప్రపంచ దేశాల భవిష్యత్తుకు భారత్-చైనా బంధం చాలా కీలకమైన విషయమని విదేశాంగ మంత్రి పేర్కొన్నారు. ఆసియాలో మార్పుకు భారతదేశం కూడా కీలక పాత్ర పోషిస్తుందని.. ప్రపంచం మల్టీపోలార్‌గా ఉండా లంటే, ఆసియా బహుళ ధ్రువంగా ఉండాలని ఆయన అభి ప్రాయం వ్యక్తంచేశారు. అందువల్ల ఇరుదే శాల మధ్య బంధం ప్రపంచదేశాల భవిష్యత్తును ప్రభావితం చేస్తుందని అన్నారు. కానీ ప్రస్తుతం రెండు దేశాల మధ్య సంబంధాలు గణనీయంగా పడిపోతున్నాయని ఆందోళన వ్యక్తంచేశారు. ఇరుదేశాల మధ్య మొత్తం 3,500 కిలోమీటర్ల సరిహద్దు వివాదాస్పదంగా ఉందని పేర్కొన్నారు.

2020 గాల్వాన్ ఘర్షణను ప్రస్తావిస్తూ "గతంలో చేసుకున్న అనేక ఒప్పందాల్లో ఉల్లంఘన జరగడం వల్లే 2020లో ఘర్షణలు నెలకొ న్నాయి. ఇరువైపులా అనేకమంది సైనికులు ప్రాణాలు కోల్పోయారు. ఇది భారత్, చైనా సంబంధాలపై తీవ్ర ప్రభావాన్ని చూపింది. కాబట్టి ఇప్పుడు సరిహద్దుల్లో శాంతి, సామరస్యం పునరుద్ధరించే వరకు, దేశాల మధ్య జరిగిన ఒప్పందాలకు కట్టుబడి ఉన్నట్లుగా నిర్ధరించుకునే వరకు వేరే విషయాల గురించి చర్చలు కొనసాగవు" అని జైశంకర్ స్పష్టంచేశారు. చైనాతో సరిహద్దు సమస్యల పరిష్కారానికి చర్చలు కొనసాగుతూనే ఉన్నాయన్నారు. వాస్తవాధీన రేఖ వెంట చైనా భారీస్థాయిలో సైన్యాన్ని మోహరించడం వల్లే సైనికులను అక్కడికి తరలించాల్సి వచ్చిందని విదేశాంగ మంత్రి స్పష్టీకరించారు.